ఆంధ్రసాహిత్య

పరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౧౯. { ప్రమోదూతనామసంవత్సరము. ఆశ్వయుజ కార్తిక మాసములు. } సంచిక ౪.

ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభ.

ఈసంవత్సరము (1930) సెప్టెంబరు నెల ది 20-21 తేదులలో ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభ పిఠాపురము ఆర్యవైశ్యభవనములో మహావైభవముగా జరిగినది. మహారాజశ్రీ చెన్నాప్రెగడ భానుమూర్తిపంతులు బి. ఏ., గారగ్రాసనాధిపత్యము వహించిరి. వారియాధిపత్య మనేకమహాశయుల నాకర్షించినది. వారియనర్గళోపన్యాసధోరణి సభ్యుల కమితానందము నందించినది. ఆసభకు వచ్చిన కొందఱినామము లీక్రింద నీయఁబడుచున్నవి:—

మ॥ రా॥ శ్రీ॥ జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.
„ పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారు పిఠాపురము.
„ శతావధాని ఓలేటి వేంకటరామశాస్త్రిగారు „
„ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు ... „
„ నడకుదుటి వీరరాజుపంతులుగారు „
„ అమలాపురపు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు „
„ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు „
„ దర్భా సర్వేశ్వరశాస్త్రిగారు ... „
„ దివాన్ బహద్దరు సర్. రఘుపతి వేంకటరత్నము నాయుడుగారు ఎం. ఏ. „

మ॥ రా॥ శ్రీ॥ కోకా వేంకటసుబ్బారావునాయుడుగారు దివాన్ పిఠాపురము.
,, అల్లమరాజు రంగశాయికవిగారు ,,
,, కవిరాజ శ్రీవత్సవాయ నీలాద్రిరాజుగారు-తుని.
,, బుఱ్ఱా శేషగిరిరావుగారు ఎం. ఏ. విజయనగరము.
,, మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు ,,
,, మల్లాది వేంకటవిశ్వనాథశర్మగారు ,,
,, అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సంస్కృతకళాశాల-కొవ్వూరు
,, రావుసాహెబ్ డాక్టరు. వేమూరి రామకృష్ణారావుపంతులుగారు ఎం.ఏ., పి. హెచ్. డి. ప్రిన్సిపాలుగారు. } కాకినాడ.
,, గొడవర్తి జగన్నాథస్వామిగారు ఎం. ఏ., హెడ్ మాష్టరు ,,
,, దివాన్ బహద్దరు దురిసేటి శేషగిరిరావుపంతులుగారు, బి. ఏ., బి. ఎల్. ,,
,, తాడిమేటి నారాయణమూర్తిగారు, ఎం. ఏ. ,,
,, విద్వాన్. చతుర్వేదుల సత్యనారాయణశాస్త్రిగారు ,,
,, ఉభయభాషాప్రవీణ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు
,, మాంధాత వేంకటరావుగారు, బి. ఏ., బి. ఎల్. ,,
,, సవితాల సుబ్రహ్మణ్యముగారు, ఎం. ఏ., ఎం. ఎల్. ,,
,, కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్. ,,
,, దర్భా వేంకటశివరామరాసుగారు బి. ఏ., బి. ఎల్. ,,
,, గోవిందరాజుల హరిశ్చంద్రరావుగారు. ... ,,
,, పెన్నేటి రామచంద్రరావుగారు బి.ఏ., బి. ఎల్. రాజమహేంద్రవరము,
,, రుద్రరాజు నరసింహరాజుగారు, పోడూరు.
,, ఇవటూరి సూరయ్యగారు, అమలాపురము.
,, ముదిగొండ నాగలింగశాస్త్రిగారు, తెనాలి.
,, విద్వాన్ గరిమెళ్ళ సోమన్నగారు, ఎం. ఏ., డి. ఇ. ఒ. స్కూల్సు, పెద్దాపురము.

మ॥ రా॥ శ్రీ॥ సెలపాక సూర్యప్రకాశముగారు పిఠాపురము.

„ చెళ్లపిళ్ల సీతయ్యగారు ... „

„ సెలపాక సత్యనారాయణగారు ప్లీడరు. „

„ చేవలి లక్ష్మీనారాయణగారు బి. ఎ. „ „

„ చావలి లక్ష్మీనారాయణశాస్త్రిగారు బి. ఎ., „ „

„ బి. నారాయణమూర్తిగారు „ „

„ ముడుంబి శ్రీనివాసాచార్యులుగారు, బి. ఏ. „ „

„ చిలకమఱ్ఱి నరసింహాచార్యులుగారు, బి. ఏ. „ „

„ కుంటముక్కల సుబ్బారావుగారు, బి. ఏ. „ „

„ తోపల్లి కృష్ణబ్రహ్మశాస్త్రిగారు, బి. ఏ. „ „

„ భూపాల వేంకటరమణయ్యగారు, „ „

„ బొబ్బిళ్లపాటి సూర్యప్రకాశరావుగారు, బి. ఏ.
సబుమేజస్ట్రీటు „

„ యం. శామ్యుయల్‌గారు, బి. ఏ., ఎల్. టి., హెడ్‌మాష్టరు,
హైస్కూలు, పిఠాపురము

„ కంభముపాటి చలపతిరావుగారు, ఉపాధ్యాయులు „

„ కంభముపాటి సుబ్బారావుగారు „ „

„ తాళ్లూరి బుల్లిసత్యంగారు ... ... „

„ దుగ్గా వేంకటరమణగారు ... ... „

„ తాళ్లూరి వేంకటరమణగారు ... ... „

„ దొడ్డి బాపన్నగారు ... ... „

„ బత్తుల భగవన్నారాయణగారు ... „

„ ఓలేటి భద్రయ్యగారు, గోరస.

„ ముసర్ల శేషయ్యశాస్త్రిగారు, జగ్గంపేట.

„ ఇంద్రకంటి సూర్యనారాయణగారు, ఉపాధ్యాయులు,
వీరవరము.

„ అయ్యలసోమయాజుల నైనలుగారు „ కిర్లంపూడి.

ఇంక సభికులు విచ్చేసిరి.

ది 20 వ తేది శనివారము ఉదయము 8 గంటలకు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కాలనాథభట్ల కృష్ణావధానులుగారు, పొదురుపర్తి సూరావధానులుగారు, వద్దమాని లక్ష్మీనారాయణావధానులుగారును, స్వస్తివాచనమును, కాశీభట్ల అప్పయ్యశాస్త్రిగారు దైవప్రార్థనమును గావించినపిమ్మట, నాహ్వానసంఘాధ్యక్షులస్వాగతోపన్యాసము గావింపఁబడినది. తర్వాత సభాధ్యక్షులు మహోపన్యాసము నొసంగిరి. అటుపిమ్మట శ్రీమాన్ శ్రీవిక్రమదేవవర్మబహద్దరుగారును, ధారకోట రాజాగారును, డాక్టరు. ఎస్. కృష్ణస్వామి అయ్యంగారు ఎం. ఏ., దోమా వేంకటస్వామిగుప్తగారును, మొదలైనవారు సభకు రాఁజాలమైతి మనియు సభనిర్విఘ్నముగ జరుగవలయు ననియు వ్రాసిన యుత్తరముల నాహ్వానసంఘాధ్యక్షులు సభవారికిం జదివి వినిపించిరి.

విద్వాన్ దుప్పూరి వేంకటరమణశాస్త్రిగారు రాఁజాలక పంపిన పాఠపరిశీలన మనువ్యాసము చదువఁబడినది. అప్పటికిం బగనొకండు గంట లగుటచే సభచాలించి మధ్యాహ్నము మరల రెండుగంటలకుఁ బ్రారంభించిరి. ఉభయభాషాప్రవీణ వడలి లింగన్నశాస్త్రిగారు ఆంధ్ర వ్యాకరణవిమర్శనము; టేకుమళ్ల అచ్యుతరావుగారు ఎం. ఏ., ఎల్. టి., మనుమంచి భట్టారకుఁడు; యం. వేంకటరమణగారు ఆంధ్ర వ్యాకరణములధోరణి; ముదిగొండ నాగలింగశాస్త్రిగారు కవికర్తవ్యము; ఉభయభాషాప్రవీణ గాధాపర్థుల రామావధానిగారు కవిస్వతత్త్వమును; ఉమర్ అలీషాకవిగారు భాషాపరిణామము; అనువ్యాసములం జదివిరి. జనమంచి శేషాద్రిశర్మగారు పంపించిన భాగవతరచన, పోతనమహాకవి భక్తి యనువ్యాసమును, సర్. రఘుపతి వేంకటరత్నమునాయుఁడు, ఎం. ఏ. గారు తాము వచ్చువఱకు నిలిపియుంచు మనివార్తయంపుటచే సాయంకాలమున వారిసమక్షమున నది చదువఁబడినది.

ది 21 వ తేది ఆదివారమున నుదయము 9 గంటలకు మరల సభ ప్రారంభింపఁబడినది. మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, దిఙ్నాగాచార్యుని కుందమాల, జయంతి రామయ్యపంతులుగారు, ఉత్తరరామచరిత్ర నాటకములోని రసవిచారము, కుందూరి ఈశ్వరదత్తు బి. ఏ. గారు ఆంధ్ర వాఙ్మయ వికాసతత్త్వము, మల్లాది వేంకటవిశ్వనాథశర్మగారు ఆంధ్ర నాటకరంగమును దీనంస్కృతనాటకబహిష్కారము, విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావుగారు, కవిశాస్త్రపంచము ప్రస్తుతాంధ్రము, బండారు తమ్మయ్యగారు క్రీడాభిరామ

కర్తృత్వము, పిండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు పద్యచూడామణి బుద్ధఘోషాచార్యులు, కవిరాజవత్సవాయ వేంకటనీలాద్రి రాజుగారు, సూక్తి, అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్యాకరణబాహుళ్యము, ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు ద్వ్యర్థిత్ర్యర్థికావ్యములు, మున్నంగి లక్ష్మీనరసింహ శర్మగారు, తాము పరిశోధించి ప్రకటింపంబోవుచున్న యాంధ్రమహాభారత పాఠభేదాదికముఁ గూర్చి, వింజమూరి లక్ష్మీనరసింహారావుగారు నాట్యకళ, పంస్రంగి సుబ్బారావుగారు శ్రీకృష్ణనిర్యాణము, అనువ్యాసములం జదివిరి.

విద్వాన్ కల్లి సాంబమూర్తిశాస్త్రిగారును, ప్రయాగ వేంకటరామశాస్త్రిగారును, కాశర్ల కోండలరావుగారును, కేశవరపు వేంకటశాస్త్రిగారును సభకు రాలేదు. వారివ్యాసములనైనను బంపలేదు. మాలేమంద రామారావుగారు (బి. ఏ. ఆనర్సు) సనాతన దేవాలయనిర్వహణ మను వ్యాసమును బంపినారు. వత్సవోలు రాధామాధవరావుగారు వసుచరిత్రములోని పద్యములను సంగీతముతో మేళవించి రాగతాళయుతముగఁ బాడియు, మద్దెళధ్వనిసీస, సప్తస్వరాత్మకయుక్త విష్ణుస్తవసీసములను జదివియును సభాసదుల నానందపరవశులం జేసిరి.

అధ్యక్షు లుపసంహారోపన్యాసముఁ గావించిరి. జయంతి రామయ్యపంతులుగారు పరిషత్పక్షమునను, కేశవరపు కామరాజుగారు ఆహ్వానపక్షమునను, అధ్యక్షులకు సభ్యులకు నార్యవైశ్యభవనసంఘాధ్యక్షులకును కృతజ్ఞతాభివందనము లర్పించిరి. మహానందముతో సభ ముగిసినది. ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు కార్యనిర్వాహకసభ జరిగినది. సభలోఁ జదువఁబడిన యధ్యక్షోపన్యాసాదులు క్రమక్రమముగాఁ బరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడును.

రాఁబోవు ప్రమోదూతసంవత్సర వార్షికోత్సవము విశాఖపట్టణములో జరుపవలయు నని శ్రీమాన్ శ్రీవిక్రమదేవ వర్మబహద్దరుగారు వ్రాసిన జాబు ననుసరించి యుపవదియవ పరిషద్వార్షికసభ విశాఖపట్టణములో జరుపుటకు నిశ్చయింపఁబడినది.

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము.

ఆలొక్కి వేంకటరామయ్యగారు, పిఠాపురము.

సోదర ప్రతినిధు లగు నో మహాజనులారా! పండిత ప్రకాండులారా, స్వాగతము.

ఆంధ్ర సాహిత్యపరిషద్వార్షికోత్సవసభకు మాయాహ్వానము నంగీకరించి, దూరాధ్వగమన వ్యయప్రయాసముల కోర్చి, భాషాసేవైకపరత్వమున విచ్చేసిన మహామహు లందఱకు మాపిఠాపుర వాస్తవ్యుల పక్షమునఁ గృతజ్ఞతానందసూచకంబుల నర్పించుచు సుస్వాగత మొసంగుచున్నాను.

నాకంటె మిన్నలగు భాషాప్రవీణు లెందఱో యుండ మాయాహ్వాన సంఘమువారు నన్నొకపెద్దం జేసి యధ్యక్షపదవికి నియోగించుట సాహితీకవితాసామ్రాజ్యపట్టభద్రుల రగు మీ కందఱకు స్వాగత మొసంగు భాగ్య మొనఁగూర్చు నిర్వ్యాజకృపావిశేషమే గాని వేఱొండుగాదు.

రథనేమినిస్వనముల గజఘంటానినాదముల తురగధారల వీరసైన్యపద ఘట్టనల మంగళతూర్యారావములఁ బండితకవిగోష్ఠీవినోదంబులఁ బూర్వ మొకప్పుడు విరాజిల్లిన, పదునైదు పరగణాల కధీశ్వరులగు శ్రీవత్సవాయి సంస్థానమువారి రాజధాని, స్థలదుర్గ మగు నీపిఠాపురము నేఁడు స్వస్థానప్రభుహస్తచ్యుతమై పాడఁబడి నిశ్చతురంగమై కాకఘూక సృగాలారావములతోఁ జెలరేఁగి తరుగుల్మకంటకలతావృతదుర్గాంతరమై నిర్మనుష్యమై స్థలభోగతత్త్వమును వ్యక్తీకరించుచున్నది.

దుర్గభూమి యంతయు 38 యకరముల విస్తీర్ణము గలిగి హనుమదాకారముగా 13 బురుజులు గలిగి శిరమున హనుమంతబురుజు పాదమున తోఁకబురుజు ననునామముల నొప్పారి శత్రువుల కభేద్యమై విరాజిల్లెడిది.

సంస్థానాధిపతు లందఱును బహుదేశలిపుల భాషల నేర్చియు స్వభాషయం దాదరము గలిగి తేజస్వి తోదార ప్రతాప సంపన్నత్వములతోడి పాటు గొప్పవిద్వాంసులుఁ గవులునై విద్యలయం దాదరముఁ గలిగి విద్వాంసుల కనేకాగ్రహారముల నిచ్చి ప్రజాహితైకాభిలాషతోఁ జెఱువులు త్రవ్వించి తోఁటలు వేయించి దేవాలయమంటపాదులను గట్టించి సత్రములఁ బెట్టించి కవుల బలువుర నాదరించి చాల సత్కృతుల వంది జగద్విఖ్యాతకీర్తిం గాంచిరి.

వ్రాఁకదీపరిణయము, కిరాతార్జునీయము, ధ్రువచరిత్రము, తులామాహాత్మ్యము సనుకృతులనిర్మించిన తాత యేనుఁగులక్ష్మణకవియు, రామవిలాసమును రచించిన మనుమఁడు ఏనుఁగు లక్ష్మణకవియు, శివధర్మములు హరిభక్తసుధోదయముల విరచించిన వేంకటుపల్లి విశ్వనాథకవియు, చిత్రచమత్కారమంజరి కర్త యగు యాణమళ్ళ వేంకటశాస్త్రిగారును, కువలయానంద మను నలంకార గ్రంథమును సంస్కృతమున రచించిన శ్రీ చావలి రామశాస్త్రిగారును జగత్పతిసుభాషిత ప్రభావతీప్రద్యుమ్న నాటకకర్త లగు శ్రీ హానోతా వేంకట కృష్ణకవిగారును, శ్రీ రత్నవాయి సంస్థానాధీశ్వరులయాస్థానకవీశ్వరులు. చెళ్లా కామకవి వక్కలంక వీరకవియు నాయాస్థానములోనివారే. వీరలు, అష్టదిగ్గజములలోనివారని ప్రతీతిగలకుఁగాని వీరలు రచించిన గ్రంథములు గానరావు.

మకరందమును వెంచెకి బలిమిపై గ్రహించినను దేనెపెలను వదలక జుస్టుని మూఁగుపరభులవలె కోటి పెద్దాపురము నాశ్రయించు కొనిన మా జోంట్ల కమృతత్వ మొసంగని యాంధ్రసాహిత్యపరిషత్స్థాయిసంఘమువారు దయతో మాయాహ్వానము నంగీకరించి మాపురమున నీవార్షికోత్సవసభను జరుపుట కంగీకరించి మీయందఱి దర్శనభాగ్యము లభింపఁజేసి పూర్వపుఁ బండితకవి గోష్ఠివినోదముల చవి యొక్కింత చూపించుచున్నందున మే మెంతయుఁ గృతకృత్యులరము.

దేశౌన్నత్యసమస్యలలో భాషావిషయకము ప్రాముఖ్యము. రసజ్ఞులు స్వభాష నేమఱియుండరు. "స్వస్థాన వేష భాషాభిమతా స్సన్తో రసప్రలుబ్ధధియః" అని సకలభాషావాగనుశాసనుఁ డగు నన్నయభట్టాంధ్రశబ్దచింతామణియందు నుడివియున్నాఁడు. స్వభాష గన్నతల్లి. స్వభాషను విడనాడి పొందు తక్కుంగల వికాసములు మాతృస్తన్యముఁగని బాలుని యంగముల వలె యసహజపుష్టికరములు.

మహాత్ములు దేశభక్తులు భాషాసేవకులు పాశ్చాత్యవిద్యావ్యామోహమును విడనాడి వర్తమానదశకమునుండి దేశభాషలకుఁ బ్రాముఖ్య మిచ్చి పాటుపడుచుండుట భావికాలదేశౌన్నత్యసూచక మనక తీరదు. జనసామాన్యమునందుఁ గూడ నీభావములు ప్రవర్తిల్లుచున్నవి.

కాని భాషాకల్పవృక్షమును గూఁకటివేళ్ళతోఁ గూల్చు వేరుపురుగు బయలు దేఱినది. అది ప్రాచీనత నుదయించిన గ్రామ్యవాదపుఁ దోఁకచుక్క. అట్టి

వేరుపురువుబారినుండి సంరక్షించి కల్పవృక్షము శాఖోపశాఖలతో విజృంభించి తన్నాశ్రయించువారికి నిలువనీడయుఁ జలువయు నిచ్చుచు నఖండఫలప్రదమగుటకే సమకట్టి యీసభ పనిచేయుచున్నది.

సర్వవిషయములకు బలె భాషకును నియమము సర్వశ్రేయము. నియమరహితమైన బ్రతు కనర్థదాయకము. తన్నియమమే భాషకులక్షణరూపమునఁ బరిణమించును. లక్షణవిరుద్ధ మగు భాష గ్రామ్య మగ్రాహ్యమని పెద్దలు చెప్పుదురు. అట్టి గ్రామ్యభాషను నాకల్పాంతస్థాయిగ నుండు సత్సంతానములలో నొకటి యగు కృతి గ్రంథరాజములలోఁ జొన్పుట కడుంగడు శోచనీయము. ప్రకృతమున భాషాకల్పకమునకు బదనికగూడ బయలుదేఱుచున్నది. అది భావకవిత్వమను నొకనూతన పరిణామము. అది కల్పకమునొక్క వికాసమునకే యనికొంద ఱాడుదురు.

దీన సందర్భముననాస్యప్రణయాంబునిధి తరంగడోలికామాలికలును నిర్మలవిపులనీరదాకాశాంతరస్థహాటకమయశ్రీజ్యోత్స్నాంకితోడుగణపరివృతప్రియామినీవల్లభుండును, హృదయపాత్రాంతరాళసుస్నిగ్ధప్రణయస్నేహపూరంబును, భాషాంతరీకరణదావాగ్నిప్రజ్వలితనీరసపదార్థశుష్కపత్రతరుసంతానారణ్యంబును నిరంకుశమదగజకరపదరదాఘాతచ్ఛందోవ్యాకరణాదికదళికారామంబును దఱచు గనుపట్టు.

భావకవిత్వ మనునది మనకవులకుఁ గ్రొత్తది కాదు. భావము లేనిదే కవిత్వమే లేదు. జగన్నాథ పండితరాయలువా రీభావకవిత్వమును బెంపొందించిరి.

"మా గర్వ ముద్వహ బిడాలమహీపతీనా! మంతఃపురం మణిమయం బిలయం మమేతి! పట్టాభిషేకసమయే వృషభీపతీనాం! బాహ్యస్థితస్యకలభస్య చ మండనశ్రీః॥"

భావకవిత్వ మన నిప్పటివారి యభిప్రాయము ఘృతకోశాతకీన్యాయమే మో యని సందేహము నొదవుచున్నది.

భాష వెఱ్ఱితలలు వేయక సత్క్రమాభివృద్ధి గాంచుటకుఁ దగుసూచనలఁ జేయుటయే యీసభవారి యాశయము. అట్టి సత్క్రమాభివృద్ధి భాషకు వలయు ముఖ్యసాధన మగు నిఘంటువును విద్వత్ప్రభువు లగు శ్రీపీఠికాపురము మహారాజావారు పండితవరుల రప్పించి వ్రాయించుచున్నందుల కెంతయుఁ గృతజ్ఞ

తను జూపుచు నట్టి నిఘంటు వసతికాలములో వెలువడి యాంధ్రలోకమునకు మహోపకార మొనర్పఁగాత యని పరమేశ్వరుని బ్రార్థించుచున్నాను.

మ. మహి మున్ వాగనుశాసనుండు సృజియింపం గుండలీంద్రుండు త
న్మహనీయస్థితిమూలమై నిలువ శ్రీనాథుండు ప్రోవన్ మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటించు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్".

అని రామరాజభూషణుఁ డాంధ్రభాషాప్రపంచమును గొనియాడెను.

సీ. శబ్దసంస్కార మెచ్చటను జాఱఁగనీక పదమైత్రి యర్థసంపదలఁ బొదలఁ
దల పెల్ల సంక్షిప్తతను బ్రదీపితముగాఁ బునరుక్తిదోషంబు పొందఁ జొరక
యాకాంక్షితస్ఫూర్తి యాచరించుచును శాఖాచంక్రమక్రియఁ గడవఁ జనక
ప్రకృతార్థభావంబు పాడుకో నడుకుచు నుపపత్తి యొందు నత్యూర్జితముగ
నొకటఁ బూర్వోత్తరవిరోధ మొదవకుండఁ
దత్తదవయవవాక్యతాత్పర్యభేద
ములు మహాకావ్యతాత్పర్యమునకు నొసరఁ
బలుకనేర్చుట బహుతపఃఫలము గాదె.

అని పింగళి సూరనార్యుఁడు సహస్రాక్షుని నోట శుచిముఖివచనరచనా విచక్షణత్వంబుం గూర్చి పలికించి "వాగ్దేవతవో లోకైకదిగ్గజకవివో" యని కవిత్వలక్షణ మువలక్షింపఁ జేసె.

భాషావధూటి కలంకారప్రాయమై వికాస మొనగూర్చు కవనమే యమృతము. అట్టియమృతరసాస్వాదనచే నమరత్వము లభించు మీరమృతాంధసులు. అట్టి మీకు మే మొసంగంబోవు-

"నాస్తి శాకబహుతా నాస్త్యుష్ణతా నాస్త్యపూపో నాస్త్యోదనసౌష్ఠవం చకృపయాభోక్తవ్య"

మను నాతిథ్య మకాంక్షితమే యైనను మాహృదయగత భావమునె ప్రధానముగ నారసి మన్నింపఁ బ్రార్థించుచున్నాము.

ప్రతినిధుల బసలకు భోజనాదికములకు బహిరంగసభకు ననువగు నీయార్యవైశ్యసత్రపుభవనముల నొసంగిన యేతద్ధర్మకర్తలకు మనకృతజ్ఞతను దెలుపుచు మనయగ్రాసనాధిపతిగారి యమూల్యోపన్యాసమును వినఁ గుతూహలులై యున్న మీకందఱికి నెక్కువ యంతరాయమును గల్పింపక నే నింతటితో విరమించుచు మరలఁ దమయందఱికి నొకపరి స్వాగత మొసంగుచున్నాను.

(గతమాసశేషము)

దప్పటి కితని వడుగున కని వచ్చిన మేనమామ బలదేవుఁ డితని యపారశివభక్తికి మెచ్చి తానుగూడ నీతని మతము నవలంబించి తన కూఁతు నిచ్చి పెండ్లిచేసినట్లు బసవపురాణమున నున్నది. ఆ పెండ్లిసందర్భమున సోమనాథుఁడు వ్రాసిన యీ క్రింది పంక్తులు చూడుఁడు.

"రంజు భక్తులఁ బిలువుండుమీ రెవురు, హొంకు వేగమతోడ తెండు తెండనుచు
నిట వచ్చు నయ్యల కెదురు వచ్చుచును, నటవచ్చునయ్యల కర్థి మ్రొక్కుచును
సింహాసనస్థులఁ జేసి యా కర్త, సంహారమూర్తుల చరణము ల్గడిగి
యవిరళనవ్యపుష్పాంజలు లిచ్చి, ప్రవిమలధూపదీపంబు లొనర్చి
యున్మహాత్ములకు సాష్టాంగుఁడై యూఁకు, గన్న విభూతి వీడ్యమ్ము లర్పించి
నిఖిలమాహేశ్వరనికరంబు నిట్లు, సుఖలీలఁ గొలువున్నచో బసవయ్య"

ఈ సమయమున బసవేశ్వరునిచేఁ బూజింపఁబడిన కర్త సంహారమూర్తులగు నా యయ్యలు, మాహేశ్వరులు, భక్తులు నెవరు? అదిమలకే దేశమున నున్న జంగమయ్యలు, లింగాయతులు కారా? కా దను బుద్ధిమంతులు వా రెవరో, వారి మత మెట్టిదో, బసవనికి వారితోఁ బొత్తెట్లు కుదిరెనో సయుక్తికముగ నిరూపింపవలెను. కావున బసవనికిఁ బూర్వము జంగములు లేరను శాస్త్రిగారి వాదము మిథ్యావాద మని చెప్పక తీఱదు. బసవేశ్వరుని పెండ్లి జరిగినది కళ్యాణప్రాంతమందలి కర్ణాటదేశమునఁ గాన నిట్టి వీరశైవులు పూర్వ మాదేశమున నుండిరేమో గాని యాంధ్రదేశమున మాత్రము లేరను వింతవాదమునకు శాస్త్రిగారు మరల పోరకొనెదరేమో! అదికూడఁ గేవల మసంగతమే. సోమనాథుఁడు తెలిపిన నిజాము రాష్ట్రాంధ్రదేశము పయిని జెప్పిన కర్ణాటదేశము నంటియే యున్నది, కాని, విశేషదూరమున లేదు. వీరశైవమతస్థాపకు లగు పంచాచార్యులలో మొదటివాఁ డగు రేణుకుఁ డవతరించిన కొలనుపాక (కదంబపురి) కూడ నీ దేశమందలిదే. అతఁడు స్థాపించిన మఠము లిప్పటికి నాంధ్రదేశమున నున్నవి. తెలుఁగుదేశములోని యుత్తరసర్కారులనెడి గోదావరి, కృష్ణ మున్నగు జిల్లాలలో నీ మతము తరువాతఁ దరువాత వ్యాపించినట్లు తెలంపవచ్చునేమో గాని నిజాము రాష్ట్రాంధ్రదేశమున మాత్ర మనాదినుండియు వెలసియున్న దనుట కనేకాధారము లున్నవి. తెలుఁగుశబ్దము త్రిలింగ, త్రినగ, త్రికళింగ శబ్దములనుండి పుట్టిన దని పలువురు పలువిధముల నిర్వచించుచున్నారు. శ్రీ బ్రౌనుదొరగారు 'Karnatic Chronology

అను గ్రంథములోఁ ద్రిలింగశబ్దమునుండియే తెలుఁగుపుట్టిన దని వ్రాయుచు, వీరశైవులలోఁ ద్రిలింగ (ఇష్ట, ప్రాణ, భావలింగములు) విచార ముఖ్యముగ నున్నది గనుక వీరశైవుల జన్మస్థల మాంధ్రదేశమే యనియు, బసవేశ్వరుఁడు వీరశైవ మతమును స్థాపించె ననుట శుద్ధమూర్ఖత్వ మనియు, అతనికి మున్ను చాలఁ బూర్వమునుండియే యీమత మీదేశమున నుండియున్న దనియు లిఖించినట్లు నా మిత్రులు (శ్రీ) చిదిరెమఠము వీరభద్రశాస్త్రిగారు నాకుఁ దెలిపియుండిరి. కావున వీరశైవమతప్రాచీనత కిది కూడ నొక నిదర్శనము.

నా వాదమునకుఁ బ్రమాణముగ నేఁ జెప్పిన మూఁడవవిషయమునకు శాస్త్రిగారి సమాధానముల నిఁక విలోకింపుఁడు.

"ఇఁక బసవపురాణమున బ్రాహ్మణులను బ్రాటిమాల లని, కచ్చిమాల లని గర్హించుటచే సోమనాథుఁడు బ్రాహ్మణుఁడుగాఁ డనుటయు నసంగతమే యగును. ఆయుక్తులు సోమనాథునివి గావు. వీరశైవవివాదములందు బసవేశ్వరాదుల వాక్యములను సోమనాథుఁ డనుకరించి చెప్పెను. కాని యవి సోమనాథుఁడు స్వయముగా నోరారఁ దిట్టినవి కావు. గ్రంథమునఁ బ్రసక్తు లగు కథాపురుషుల పనులను బలుకులను ననువదించిన మాత్రమున వానిని గ్రంథకర్త కతకరింపరాదు గదా! బసవపురాణమునఁ బ్రాహ్మణగర్హ యుండఁగా పండితారాధ్యచరిత్రమున బ్రాహ్మణప్రశంస గలదు. పండితారాధ్యుఁడు బ్రాహ్మణధర్మముల నాదరించినవాఁడు గావున నందు సోమనాథు డట్లు వ్రాయవలసెను. బసవేశ్వరుఁడు బ్రాహ్మణధర్మములు గర్హించినవాఁడు గావున బసవపురాణమున నిట్లు వ్రాయవలసెను."

ఈ సమాధాన మెంత సమంజసముగ నున్నదో నిష్పక్షపాతబుద్ధి గలవారు గ్రహింపక పోరు. బసవేశ్వరాదులు బ్రాహ్మణులను దామే యే మాటలతో నిందించిరో సోమనాథుఁడు తాను స్వయముగఁ జూచియుండెనా? లేదు. లేనప్పుడు తాను బ్రాహ్మణుఁడే యయి బ్రాహ్మణులందు గౌరవప్రపత్తులు కలవాఁడే యైనచో నిట్టి నీచవాక్యములనే తన గ్రంథమున నేల చొనుపవలెను? నిందావాక్యముల నసలే విడిచి గాని లేదా యే సామాన్యపుగర్హతోఁ గాని కథను సాగింప నయితి గాదా? మఱియుఁ దన బ్రాహ్మణుల నంత నీచముగ నిందించిన యా బసవనియందుఁ దన కంత భక్తిపారవశ్య మేల? అతని యిలుపుట్టు బానిసకొమరు ననియు, తొత్తు ననియు, లెంక ననియుఁ బలు తెఱఁగులఁ

దన్ను వర్ణించుకొన నేల? కావున సోమనాథుఁడు తాను గూడ బసవేశ్వర మతానుసరుఁడే కావున నీ నిందలు తన యుద్దేశానుగుణముగఁ గూడ నుపయోగించి వనుటయే యుక్తము. పండితారాధ్యచరిత్రమున బ్రాహ్మణప్రశంస యున్నదనియు నిట్టి గర్హ యందు లేదనియు వ్రాయుట పట్టి బూటకంపు. మచ్చున క్రింది వాక్యములు చిత్తగింపుఁడు.

"వారు వైదికులో యవైదికులో వి, చారింప లింగప్రసాదవిదూరు
లగు వేదభారధరాక్రాంతు లని వ, గఁగ వనై బ్రాహ్మణగార్దభం బన ని
గడి శ్రుతుల్ మోపరిగాండ్ర మోవంగఁ, బడిన బ్రాహ్మణగార్దభంబులకంటెఁ
గర్తచండాలురకంటె నామ్నాయ, నిర్వాణ మొంటుగంగ నేరరో యుల్ల-

దీక్షా ప్రకరణము పుట 29.

పంటింపకుండ నాబ్రాహ్మణు లెఱిఁగి...........
కుక్క చెంగిస్తి గైకొను భక్తిగలదె, విప్రకవి వివ మని యేచి నిందింపఁ
కుక్క యే యిది దీని కుక్కకుక్కా త్రాటి, కుక్కలు భువిఁ జెడు కుక్కలు గాక—

(మహిమ ప్రకరణము పుట 288.)

ఇత్యాదు లనేకములు. ఇందు మొదటిది పండితారాధ్యుఁడు తన్ను బ్రాహ్మణులు వైదికుల కట్టి లింగధారణ లింగప్రసాదస్వీకారాదివీరశైవధర్మములు తగునా యని తర్కించినప్పుడు న్యాయముగాఁ జెప్పినట్లు సోమనాథుఁడు వ్రాసినది. ఇట్టి గర్హ యనునది సోమనాథుని యేకృతులం దున్నను భవ లగు బ్రాహ్మణులఁ గూర్చియే గాని వీరశైవదీక్షితు లగు నారాధ్యబ్రాహ్మణులఁ గూర్చి కాదు. వీరశైవదీక్షితు లయి యుండియు బ్రాహ్మణ్యంబుకయి పొత్తును విడనాడి తమలోఁ బొత్తుగఁ జేరకున్నను మల్లికార్జునపండితారాధ్యాద్యారాధ్యబ్రాహ్మణులను బసవేశ్వరాదులు గర్హింపలేదు. వారికి ముఖ్యమయినవి వీరశైవమత ప్రధానాంగములగు భస్మరుద్రాక్షలింగధారణాద్యష్టావరణములు అవి యున్న వారి నెల్ల వీరశైవులుగనే వారు సంభావించి యుండిరి. కావున నేఁ జెప్పిన బ్రాహ్మణగర్హ బసవేశ్వర పండితారాధ్య సోమనాథాదులందఱు సమానముగ నొనర్చినదే. సోమనాథుఁడు బ్రాహ్మణుఁడయినచో ధూర్తవిప్రు లతనిఁ బతితుఁ డని నిందించినట్లు పిడుపర్తి సోమన తన గ్రంథములలో వ్రాయుటలో సారస్య మేమి? ఈ విషయము నెందుచేతనో శాస్త్రి గారు జాఱవిడిచిరి. కాని శ్రీ నాగేశ్వరరావుపంతులుగారీవిషయమును దమ వాదమున కనుకూలముగా

గ్రహించి "పాలకురికి సోమపతితుఁడు" అను ధూర్తవిప్రుని నిందయే బ్రాహ్మణకులజననము తెలుపుచున్నది." అని వ్రాసిరి. పతితశబ్దము శబ్దార్థానుగుణముగ Fallen person (కులభ్రష్టుఁడు) అను నర్థమునఁ బ్రయోగింపఁబడె నని యెంచవీలులే దని నా తలంపు. సోమనాథుఁడు జన్మమున బ్రాహ్మణుఁడయి యుండి జంగములలోఁ గలిసి పోవుటచేతనే బ్రాహ్మణు లిట్లు తిట్టి రన్నచో బసవేశ్వరాదులాదట బ్రాహ్మణ్యముకంటె నన్నివిధముల సర్వోన్నతం బని ఘంటాపథముగాఁ జాటి చెప్పిన యీ యుక్తమువీరశైవమతమును స్వీకరించినప్పు డిట్లు నిందించుట యెట్లు పొసంగును? ఇంతకు నీపదమును పిడుపర్తి సోమనాథుఁడు సంస్కృతీకరించి "సోమపతితుఁడు" అని సంస్కృతసమాసములో దా నుపయోగించినది. అవ లాకాలపు బ్రాహ్మణు లొనర్చిన నింద సోమనాథుఁడు తమ్ముఁ ద్రాటిమాల లని పద్మి మాల లని నిందించినందుకుఁ గాను నీసు గొని వాదమున నాతని నోర్వ లేక "నీ వంతకంటెఁ బద్విమాలవు" అని చేసిన మారుతిట్టే యయి యుండును. నిమ్నజాతులు (Depressed classes) ఇప్పుడుగూడఁ బతితు లనియే వ్యవహరింపఁబడుచున్నారు. చతుర్వేదపారముగ నొనర్చిన నిందలలో వీరశైవమతవిద్వేషు లగు బ్రాహ్మణులకుఁ గులభ్రష్టు లను నర్థమునఁ గాక పట్టి నీచార్థముననే సోమనాథుఁడు పతితశబ్దము నుపయోగించినాఁడు.

సీ. గిరిజేశునకు జలధర ముఖ్యుడే నాస్తి లింగాత్పరం బని లీల మ్రొక్కు

... ...

గీ. శ్రుతిశిరస్సముదాహృత"పతి లేక యూస్తి"నుచు వచింపమున్గను బమరించి
యితరసురలఁ బట్టి పతితులు సన్ముక్తి, బాహ్యులగు టదేమి బసవలింగ.

కావున ధూర్తవిప్రనిందాప్రయుక్త మయిన పతితశబ్దము పంతులుగారి వాదమునకు సాధకము కానేర దని మనవిచేయుచున్నాను.

సోమనాథుఁడు జంగమకులజుఁ డనుటకు నేఁ జూపిన ప్రధానకారణములనయి ప్రతివిమర్శకు లొనర్చిన వాద మందలి సారమును పాఠకులు చిత్తగించితిరి కదా! ఇఁక నాతఁడు బ్రాహ్మణకులజుఁడే యనుటకు వారు తమ పక్షమునఁ జెప్పు ముఖ్యవిషయముల నరయుఁడు. అవి (1) ఇతరుల వ్రాతలు- (2) సోమనాథుని చతుర్వేదపారగత్వము, అద్వితీయపాండిత్యము- (3)

పండితారాధ్యచరిత్ర కర్త యగు పాల్కురికి సూరనార్యునితోడ సోమనాథుఁడు చెప్పికొన్న బాంధవ్యము- దీనిని గ్రమముగఁ బరామర్శింతము.

"సోమనాథుఁడు లింగధారిబ్రాహ్మణుఁ డని వీరేశలింగము పంతులు గారు కవులచరిత్రమునందు వ్రాసియుండిరి" అని నాగేశ్వరరావుపంతులుగారు లిఖించిరి. కాని యిది నిజముకా దని చెప్పుటకు చింతించుచున్నాను. ఏ వాదమునకు నవకాశము లేకుండ శ్రీ వీరేశలింగము గారు సోమనాథుఁడు వీరశైవుఁ డని మాత్రమే వ్రాసియుండిరి గాని లింగధారి బ్రాహ్మణుఁ డని గాని జంగముఁ డని గాని యేమియు నిర్దేశింపలేదు. కవులచరిత్ర మూఁడవ ముద్రణము పుట 221 చూడుఁడు. కర్ణాటకభాషలో విరక్త తోంటదార్యుఁ డను కవి రచించిన "పాల్కురికి సోమనాథపురాణ" మను గ్రంథములో సోమనాథుఁడు బ్రాహ్మణుఁ డని వేమనారాధ్యుని వంశమువాఁ డని గురులింగార్య మంగళాంబలకుఁ బుత్త్రుఁ డని వ్రాయఁబడియున్నట్లు శ్రీ శాస్త్రి గారు వ్రాసినారు. ఈ గ్రంథము నాకు లభింపలేదు, కావున, నందలి సంగతులను నేను బరిశీలింప నవకాశము లేకపోయినది. ఈ తోంటదార్యుఁడు క్రీ॥ శ॥ 1560 ప్రాంతము వాఁ డని శాస్త్రిగారే వ్రాసినారు. అనఁగా నితనికి సోమనాథునకు నడుమ రమారమి 400 సంవత్సరములయంతర మున్నది. ఇతఁడు సోమనాథుని యాంధ్ర గ్రంథములను జూచియుండక గురురాజకవికృత మయిన సంస్కృత పండితారాధ్యచరిత్రమును జదివి యందలి ప్రమాదములవలన నిట్లు వ్రాసి యుండు నని తోఁచుచున్నది. వెలిదేవి వేమనారాధ్యునకు సోమనాథునకు నెట్టి సంబంధమో మనము సోమనాథుని స్వంతవాక్యములవలననే తెలిసికొని యున్నాము. అతని మనుమఁ డితనికి విద్యాగురుఁ డగుట దక్క మఱే యితరసంబంధ మేమియు సోమనాథుఁడు చెప్పికొనలేదు. గురులింగశబ్దవిచార మొనర్చి యది వేమనారాధ్యుని మనుమని పేరు కా దని నిరూపించి, గురురాజకవి ప్రమాదముల నిదివఱకే వ్యక్త మొనర్చియున్నాఁడను. కావున సోమనాథుని వేమనారాధ్యుని వంశమువాఁ డనుటయు నతని మనుమఁ డని గురురాజకవి తలఁచిన గురులింగార్యుని తనయుఁ డనుటయుఁ దోంటదార్యునకు సంస్కృతపండితారాధ్యచరిత్రపఠనమునఁ గలిగిన ప్రమాదములే యని స్పష్ట మగుచున్నది. ఇంత యేల? సోమనాథుని కులగోత్రములను దల్లిదండ్రులను దెలియుట కాతఁడు రచించిన గ్రంథములే యుండ నాతని తరువాతఁ

గొన్నివందలయేండ్లకితరదేశీయులు భ్రమప్రమాదములఁ బొరలి వ్రాసిన గ్రంథములా మనకుఁ బ్రమాణములు! ఇంతకు వేమనారాధ్యుని వంశజుఁ డనుటయే గాని సోమనాథుని బ్రాహ్మణుఁ డని తోంటదార్యుఁడు తన కృతిలో స్పష్టి వక్కాణించెనో లేదో? వేమనారాధ్యుని వంశ్యుఁ డనుటనుబట్టియే బ్రాహ్మణుఁ డని వ్రాసె నని శాస్త్రి గారే తలంచిరో? పండితారాధ్యచరిత్రమందలి వేమనారాధ్యచరిత్రమును బట్టి యీవేమనారాధ్యుఁడు బ్రాహ్మణుఁడో జంగముఁడో నిరూపింప వీలు లే దని ముందే తెలిపి యుంటిని గదా! కావునఁ గర్ణాటకృతి యగు సోమనాథపురాణమందలి వ్రాఁతలు మనకు సత్యనిర్ణయమున కెంతవఱకుఁ దోడ్పడునో చదువరులు గ్రహింతురు గాక!

ఇఁకఁ బ్రతిపక్షులు సోమనాథుని జంగమునిగా నంగీకరింపకుండుటకు వారికిఁ బెద్దకంటక మయినది పాండిత్యవిషయము. ఈ సందర్భమున శాస్త్రి గారి వాక్యములఁ బరికింపుఁడు.

“పండితారాధ్యచరిత్రము, చతుర్వేదసారము, బసవరాజీయము (సోమనాథభాష్యము) మొదలగు సోమనాథుని గ్రంథములను బరిశీలించినచో సోమనాథుని బ్రాహ్మణత్వము సందేహింపరానిదిగా గోచరించును. మంచి శిష్టాచారసంపత్తి గల బ్రాహ్మణునకే తెలుసుకొనఁ దగిన విషయము లెన్నియో పయి గ్రంథములందుఁ గలవు. వానిలో వేదమంత్రము లుదాహృతము లయినవి. వేదభాష్యము లుద్ధృతము లయినవి. వైశ్వదేవాదిశ్రౌతకర్మలరహస్యము లెన్నో విమర్శింపఁబడినవి. అనాఁ డిట్టి విషయము లబ్రాహ్మణుల కందరానివిగా నుండెడివి. పండితారాధ్యచరిత్రమున “నలిఁ బాల్కురికి సోమనాథుఁ డనంగ వెలయువాఁడను జతుర్వేదపారగుఁడ” అనుట యాతని బ్రాహ్మణత్వము నుద్ఘోషించుచున్నది. బ్రాహ్మణేతరుఁడు వేదమును జదువ రా దనుటకుఁ బ్రమాణములను సోమనాథభాష్యమున సోమనాథుఁడే యుదాహరించియున్నాఁడు. (అశుద్ధాత్మా ఽశుచి ర్లోభా స్త్యక్తం పావనం పరమ్ ధత్తయ న్నాశ మాప్నోతి శూద్రో హ్యధ్యయనా దివ; శూద్రస్య వేదాధ్యయన మగ్రజాగ్రహణం తథా”) నేటి బ్రాహ్మణాబ్రాహ్మణసమస్యకు మూలకంద మయి దేశదౌర్భాగ్యకారణమైన యిట్టి యభాగ్యవిషయమును వీరు తమ వాదమున కాధారముగాఁ గొనుట కడుంగడు శోచనీయము. బ్రాహ్మణులే గాని బ్రాహ్మణేతరులు పాండిత్యము నొందరా దని వా రజ్ఞానాంధకారమున మ్రగ్గవలసినదే యని భగవ

వ్యాపన మేమయిన నున్నదా? సోమనాథుఁడు వేదాధ్యయనము కూడ దని వ్రాసినది శూద్రులకుఁ గాని శాస్త్రిగా రుదాహరించినట్లు బ్రాహ్మణేతరు లందఱకుఁ గాదు. ఇంతకు నీ గొడవ వీరశైవులవిషయమున శాస్త్రిగారి కెట్లు సహాయక మగును? బసవపురాణ పరిష్కర్తలగు శాస్త్రిగా రిట్లు వ్రాయుట మఱియు నాశ్చర్యము. బ్రాహ్మణులకు గర్వభంగ మగునట్లు తమ యింటి కుక్కలచేతఁగూడ వేదమును జదివించిన కల్లి దేవయ్య మున్నగు వీరశైవుల చరిత్రలను శాస్త్రిగారు బసవపురాణమునఁ జదివి యుండియు నిట్లు వ్రాయుట విపరీతముగాదా? ఉపనయనమును నిరాకరించినంత నే వీరశైవుల బ్రాహ్మణులు గాని శూద్రులు గాని కాఁజాలరు. సంపూర్ణషడధ్వశుద్ధితోఁ గూడిన శివలింగదీక్షావిధాన మందలి క్రియాదీక్షచే ద్విజత్వము లభించి, లింగార్చనారూప మగు కర్మాధికారమును, మనుదీక్షచే విప్రత్వము సిద్ధించి పంచాక్షరీ పంచబ్రహ్మమంత్రపారాయణ రుద్రాధ్యయనాది రూపక మగు వేదాధికారమును వేధాదీక్షచే బ్రహ్మత్వము ప్రాప్తించి లింగాంగసమరసజ్ఞానరూప మగు బ్రహ్మజ్ఞానోపదేశాధికారమును గలిగి లింగధారణమున నే సమస్తాధికారములు తమకుఁ బ్రాపించుననియు, బ్రహ్మసూత్రము, పరబ్రహ్మచిహ్నము నగు శివలింగమును ధరించునపుడు వేఱొక యజ్ఞోపవీతముచే నవసరము లేదనియు, లింగమే యజ్ఞోపవీతమనియు వీరశైవుల మతము. విస్తరభయమున నీవిషయ మిటఁ బ్రపంచింపఁజాలను. మఱియు వీరిలోఁ స్త్రీపురుషు లిరువురకుఁ గూడ దీక్ష విహితము. బాలురకుఁ గూడఁ బుట్టినవెంటనే దీక్ష నొసంగెదరు. బ్రాహ్మణులందన్ననో స్త్రీలకట్టిసంస్కారమును లేదు. బాలురకు గర్భాష్టకమునఁ గాని యుపనయనము జరగదు. అది జరిగినఁగాని కర్మాధికారము గలుగదు. అప్పటివఱకు శూద్రత్వమే. కావుననే వీరశైవాగమములలోఁ నిట్లు చెప్పఁబడినది.

శ్లో. జన్మనా జాయతే శూద్రః, అదౌ మాసౌచశూద్రికే
సతీచ శూద్రిణ్యైవ, సర్వశూద్రో భవే ద్ద్విజః॥

ఇందుచే శూద్రత్వము కొంతవఱకయిన బ్రాహ్మణులందే గానవచ్చును గాని యాగర్భపరిశుద్ధు లగు వీరశైవులయెడ నొకింతయుఁ గానరాదు. బ్రాహ్మణులను వ్రాటిమాలలని నిరసించి బసవేశ్వరుఁ డన్నఁ దన్మయుఁ డగు సోమనాథుఁడు వీరశైవులగు జంగములను గులలోకయిన శూద్రులుగఁ దలంపఁ

కాళిందీకన్యాపరిణయము.

ద్వితీయభాగపీఠిక.

ఈమహాప్రబంధమునకుఁ గర్త యగునహోబలపతి జన్మదేశాదు లగు సామాన్యవిషయములం గూర్చి ప్రథమభాగపీఠికలో ముచ్చటించితిని. ఇంక నిపు డిందుఁ గలవిశేషములను వివరించెదను. ఈభాగమున ౪-౫-౬. ఆశ్వాసములు గలవు. అందు నాల్గవయాశ్వాసమున నాముక్తమాల్యదాది కాంధ్రప్రబంధరత్నములందు వలెను కిరాతార్జునీయాది సంస్కృతకావ్యములందు వలెను ఋతువర్ణనము మంచిమంచి కల్పనలతోను గొప్పగొప్ప భావములతోను జేయంబడినది. చూడుఁడు :—

— । వసంతవర్ణనము ।—

సీ. నిఖిలాగమాంతనిర్ణిద్రశోభ నొసంగు నిరుపమమహిమచే నెసఁగువాఁడు
శుకముఖద్విజరాజిమాపుల కింపైనఫలములు చేకూర్పఁగలుగువాఁడు
బలుజడిచే నైనయులజడి సహియించుమానుల మధురోక్తి మనుచువాఁడు
తెలివుప్పుసీటిచే దేవ యాత్ర ఘటించు మాధుకరశ్రేణి మంచువాఁడు
సాధుసుమనోనిరంతరసౌఖ్యపైక, మూలకారణ మైనట్టిమేలువాఁడు
మాధవుఁడువచ్చునవ్వేళమధురలీల, వనరమాంగనయామోదమున మెలంగ.

సీ. పంజరగుహాలలోపల నున్ని గ్రక్కొని శర్కర మెక్కెడు జంతువితతి
సతివృష్టి కోరిచి యుశనంబుగానక గాసిల్లు దానిసంఘాతములను
సరసులలో నుండి జలవాసవృత్తిచే వర్గిల్లు వరహంసవారములను
సలరుసి రక్కడ నక్కడఁ ద్రావుచు వసియించుచేతనవ్రాతములను
సత్వరిగ్రహాలాభంబు సంభవిల్ల, సురుచిరామోద మందెడు రోగితతుల
మన్ననమెయిన ర్చెఁ దావచ్చిమాధవుండు, కామితార్థంబులవ్యారిగాఁగనిచ్చి.

ఇంచలిశ్రమవిశేష మెంతచక్కనిదో!

— । గ్రీష్మఋతువర్ణనము ।—

గీ. కూటికేడదలకింటు గ్రక్కొనిరి మిగుల, నాతరము చేత బ్రతికెడునట్టివారు
ఘనసమాసరించిలెనుయాత్రగడపువారు, కాలిగలుగుటనవ్వేళ గూటఁబడిరి.

క. కూటిరుచి పాచ మొుండెను, జాటిల్లెను నీళ్ల సుళ్లు పవనంబునకున్
మేటి సురతములకోరిమి, గాటపుటుపగూహనములఁ గదలక నిలిచెన్. ౩౭

ఈ రీతియందును స్వభావోక్తి చక్కఁగ వర్ణింపఁబడినది.

క. పడమటిసిక నుదుకఁగఁబడి, పిడికిటివస్త్రంబు లెల్ల బెట్టాలంగాఁ
గుడికిరముసందు నిలిపిరి, కడుఁబూతం బనుచు వానిఁ గర్మారంభుల్. ౪౪

ఇం దాచారసంప్రదాయము కలదు.

—। వర్షర్తువర్ణనము ।—

సీ. ఆహితాగ్నుల కెల్ల నాగ్నిత్రశాశ్వతర రక్షయే కార్యసర్వస్వ మయ్యె
భోగికైనను రాత్రిభోజనం బెచ్చట నన్నమాత్రము కాని యబ్బదయ్యె
పారమంత్రోపాస్తిచతురుల కశనంబు వార్తగల్గుట గానివావి యయ్యెఁ
ప్రతిగృహంబున కేగిప్రార్థింపఁ (బ్రార్థింప) భిక్షయొకింతొసఁగినఁ జిత్రమయ్యె
జంబుగూడలకలుములు దంబుమిగిలెఁ, గలికసంపాదనంబులు ఘనతగాంచె
నన్నదాతకు నేనియు నతిథి కోకని, కైన నన్నంబు గల దను టేదియయ్యె.

ఇది యాముక్తమాల్యదఛాయ—

"ఇల్లిల్లుఁ దిరుగ నొక్కింతబ్బు భిక్ష; యబ్బె నే నింటిలోఁ బూరి యిడివిసరక
రాఁజదు; రాఁజిన రవులుకో ల్పావహాలఁ గాని కల్గను; మఱి దానఁ గలిగె
నేని కూ దగుట మంత్రైనఁ బెన్బాగ సుఖభుక్తి సేకూర; దాభుక్తి కిడినఁ
బ్రాగ్భుక్తల కతీలు బహుజనాన్నము; దీఅ నారులకోపవుఁ బునఃప్రయత్న
మాజ్యపటముఖ్యలయు మొన్న; రాలయాంగ
దారులయు కొన్న రంతిక; కారజనిక
పచన నాంథోగృహిణి రామిఁ బడుక మరుఁడు
పెకపెదనె యూర్చు నోగిలి రజ్జడిని గృహాలు."

ఉ. కాలువ లెల్ల బల్లదులకైవడిఁ గాంచె నదీలలామముల్
గేలికొనఁబర్వఁగాఁ గడఁగెఁ గేవల మబ్ధి నతండు నీరమా
త్రాలముఁ దైనఁ దావికృతిసందకి యుండు వికారహేతువుల్
చాల మెలంగినన్ వికృతిసంగతిఁ గాంచున ధీరచిత్తముల్. ౬౭

ఇందలి యర్థాంతరన్యాసము మహాకవికాళిదాసుని కుమారసంభవములోని
"వికారహేతౌ సతి విక్రియన్తే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః" అను
శ్లోకమునుండి గ్రహింపఁబడినది.

కవు లిట్టి మనోహరము లగుకల్పనలను భావములను బద్యభాగాదులను వక్తృద్భావకత్వరులై యనుకరించుచుందురు. దానిని సమర్థతచేఁ జేసిన గ్రంథకార్య మనరాదు.

— శరదృతువర్ణనము —

క. జీవన మారయ లోకో, జ్జీవనమున కిపుడు గార్యసిద్ధి సమేతం బై
కేవలఫలితంబుగఁ దాఁ, బోవదె ఘనపాళి యకృపుంగవు దికకున్. ౯౧

ఇందుఁ భారతీయులకుఁ బరమపురుషార్థసాధన మగు మహాప్రస్థానము సూచితము.

— హేమంతఋతువర్ణనము —

ఉ. తమ్ములదాయ మేల్గనఁగఁ దాళక తమ్ములనేఁచ మంచు ది
క్కు మ్మరియాద నీలి వడిఁ బొమ్మనఁగ దమ్ములతోడ నాత్మస
ఖ్యమ్ము భరించు కల్వలును గాటముఁ జెందెను మిత్రవర్గమూ
తమ్ము నెఱుఁగఁ దన్యోన్యుచితస్థితిఁ గాంచ జనుండు నేర్చునే. ౧౦౯

ఇందలి యర్థాంతరన్యాసము సర్వకాలములందును సర్వజనులకు ననుభవసిద్ధమైనది.

— శిశిరఋతువర్ణనము —

ఉ. శీతముచేత బాధపడు చిత్రజగంబు భరింపఁగా జగ
న్నేత్ర దినేశుఁ డీశ్వరతఁ దాల్చుచు నంబరమధ్యసీమఁ దాఁ
జాతురి నేగుచు న్నిటలచంచదచంచలదృష్టి కిందికు
న్నీతము చేసెఁ గావలయు నెమ్మిఘటిల్ల హరించు శీతమున్. ౧౧౯

ఇందలి స్వభావ మెంతబాగుగనున్నదో! మఱియు నీభావము, "బ్రహ్మస్వరూప ముదయే, మధ్యాహ్నేతు మహేశ్వరమ్, సాయంకాలే సదా విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరః" అను శ్లోకభావమూలకము.

క. అప్పుడప్పు డేరికైనను, జెప్పంగాశక్యమాని శీతమహిమన్
నిప్పుల కప్పులకుం దాఁ, దప్పక యన్యోన్యసదృశతను ఘటియించున్. ౧౨౦

చూచితిరా యతిశయోక్తి మహిమ!

(2) పంచమాశ్వాసమున- శ్రీకృష్ణుఁడు ధర్మరాజును జూడఁబోయి యర్జునునితోఁ గలిసి యమునానదీతీరమునకు వేట కేగి యటఁ దపస్సొనరించుచున్న కాళింది జూచి యామెను వనపురమునకుఁ దీసికొనిపోయి వివా

హము చేసికొనియె ననుకథ సహృదయ హృదయాహ్లాదకములైన రసగంభీరకల్పనావిశేషములగల మాటలయందలి గద్యపద్యములతోఁ జక్కఁగ వర్ణింపఁబడినది. చిత్తగింపుఁడు.

ఇందు ప్రస్తావనా సందర్భమున నీవిద్వత్కవి తనకుఁ బరిపూర్ణ ప్రజ్ఞగల యష్టభాషావిశేషము నెల్లఁజూపెనో:

సీ. సర్వభాషావచస్సంపన్నిధానంబు సాధ్యసిద్ధవచోవిచారితంబు
శౌరసేనాధారతారుదిమంతంబు వ్యత్యయకారోక్యపరత్యయగత
మనుస్మృతభవికలాపాదయోగసిద్ధంబు లోకోపహారదృష్టోల్లేఖితంబు
అన్యథాభావప్రమాణనిరూఢంబు సప్తాంగహాసప్రశస్తమహిమ
వైవిరాజిల్లు నష్టభాషావిశేష, సముదయమ్మాప్తి హాసియింపఁ జాలునట్టి
పురవరంబు హరిప్రస్థపుణ్యనామ, మచ్యుతానందముగఁగాంచె నచ్యుతుండు.

ధర్మజునిభక్తిగౌరవము నెల్ల చిత్రించెనో చూడుఁడు-

గీ. జలజనయన యిహాముత్రఫలవితాన, మూలకారణమని మదిఁ జాల నమ్మి
నీమపదభక్తి చేకొని నిలిచినాఁడ, నితరము నెఱుఁగఁగద యిట నీవె సాక్షి.

గీ. తమము దూరియించి వస్తుతత్త్వంబుఁ దెలుప, నీవకా కన్యదేవత నేర్పుగనదు
దురితసంహారజగతి ఖద్యోతమహిమ, మొనరు నేరీతిఁదలఁపఖద్యోతమునకు.

ఈవిద్వత్కవి తన శాస్త్రీయజ్ఞానమును 17 వ పద్యమునఁ గాళిందీతీర కాంతారమును మీమాంసా తర్క వ్యాకరణ ఛందోలంకార భరతశాస్త్రములతోను ప్రాకృత త్రిలింగ భాషలతోను నుత్తమకావ్యంబులతోను శ్లేషించి పోల్చి చూపెను. శ్రీకృష్ణుని వివాహసందర్భమును 73వ పద్యములో నాదబ్రహ్మమును నిరూపించెను.

“మంచిభోజనము” అను 140 పద్యమున హాస్యరసలవము.

“పగలు గాదించు”నను 155 పద్యములో నప్పగింతలలోఁ బిల్లలు పెద్దలందున్నగుణము గ్రహింపవలయును గాని పెద్దలందు దోష మున్నను గ్రహింపరా దనునీతి చక్కఁగా బోధింపఁబడినది.

(3) ఇఁక నష్టాశ్వాసము.

ఇందుఁ గాళిందీకృష్ణుల సరససల్లాపములు వర్ణింపఁబడినవి. కాని నాగరకులకు వెగటుగల్గించు మోటువర్ణనము లెందును లేవు. ఇంతియే కాదు, కేవలశృంగారప్రధానము లగునట్టులందుఁ గూడ నీవిద్వత్కవి యావిషయమును

దన శ్లేషమహిమచేఁ గావ్యములతోను శాస్త్రములతోను నాగమములతోను సంస్కృతప్రాకృతాంధ్రభాషలతోను మూలప్రకృతి (అవిద్య)తోను బరబ్రహ్మముతోను బోల్చి చదువరుల డెందములం దనాదిపరమసిద్ధాంతముల నాటును. దీనికిఁ బూర్వభాగమునందుఁగూడఁ జాల నుదాహరణములు గలవు.

41 వ "కామితమేమియ్యగ" అనుపద్యములో "సర్వత్ర జయ మన్విచ్ఛేత్ పుత్రా దిచ్ఛేత్పరాజయమ్" మ్మనుదానిభావము గలదు.

"హృదయగ్రంథి" యను 42 వ పద్యములో "భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యన్తేసర్వసంశయాః, తస్మిన్ దృష్టే పరావరే" అను నుపనిషత్సారము నిరూపించెను.

"నేరుపుమీఱ" అను 49వ పద్యములో శృంగారరసము బలు దను సంప్రదాయము తెలియఁజేయఁబడినది.

56 క్రొమ్ముడి యను త్తమనిబంధము (కావ్యము)

60 కబరి యుత్తమకావ్యముం బోలును.

సీ. ద్వైతద్వైతహీనంపుటాకృతిఁ దేజరిల్లి, ప్రాకృతాఖ్యాతభాషావాతాశతద్వ
శేషవైఖరిగలిగిత్రిలింగదేశ, సూక్తియుతకావ్యఁగస్తూరిచుక్కబొట్టు. 67

ఇందుఁ గస్తూరి చుక్కబొట్టు ప్రాకృతత్రిలింగభాషలవలె నున్నది.

70 దవ్రుతిచందనంబుఁ జూచిన లీలాపనిందవచ్చును.

80 కార్యసాధనవిధానము మంచి దను నీతి బోధింపఁబడినది.

90 "వనిత యురగన్య" అనుదానిలోఁ దమము (నిరంతరదీక్ష) బలిమిని గార్యసిద్ధిని గలిగించు ననునుత్తమసిద్ధాంతము.

97 "వాగ్భూషణంభూషణం" అనుదాని యభిప్రాయము.

113 లజ్జ నవిద్యతోఁ బోల్చి గుహాప్రదేశమున నవిద్య నశించు నను మహాభావము స్ఫురింపఁజేసెను.

124 "సాంజనాతి"—ఇందుశబ్దచిత్ర మయిన యమకము.

138 "బ్రహ్మా మనసోఽప్య"—అద్వైతసిద్ధాంతము. చూచితిరా శ్లేషమహిమ! అతిశృంగారములోనుండి మహావేదాంతమునకుఁ గొనిపోయినది.

145 "గరితవింబోల్చి"—ఇందుఁ గల్పనావిశేషము.

151 "మృదుపదన్తు"—282 "సుప్రపాదత"- ఇందు రసావహమైనచో దోషము గూడ గుణమగు ననుకవిభావము తోఁచుచున్నది.

168, 236 గగనకుసుమము-అప్రసిద్ధ మని తార్కికుల సంప్రదాయము.

174 "పయోధరమండలము" అను శ్లేషరూపక మహిమచే వర్షాకాలము ప్రత్యక్ష మగుచున్నది.

176 త్రివేణీస్నానమున ననంతసౌఖ్యముకలుగు నను పౌరాణిక భావము.

188 తపముచే నణిమాదిసిద్ధులు గలుగును.

191 ఆత్మస్వరూపమును శైలుకఋభువిధాన మతినిపుణముగా నిరూపింపఁబడెను.

197 గురుశుశ్రూష పరమసుఖంబు.

202 రూపకమహిమ యిందుఁ గలదు.

228 ఈపద్యమునందు (అహింధయము) స్వపక్షభయము గలరాజురాజ్యము క్షీణించు నని చూపఁబడినది.

229 బ్రహ్మైకత్వము.

230 భగవంతుఁడు సర్వద్రష్ట.

241 భగవంతునిదర్శనమైనపుడు సర్వహృదయగ్రంథులు వీడిపోవును.

270 ఈగద్యము ప్రథమాశ్వాసములోని "వెండియుజగజ్జన్మాది" అను పెద్దగద్యమువంటిది. ఒకవిశేషము—అందర్థాలంకారములే గలవు. ఇందుఁ గొన్ని శబ్దాలంకారములును గలవు, కుండలిబంధము, నాగపద్మబంధము, మాలికాబంధము నిట్లు "నానాలంకారలీలామూలాస్పదంబై తనరు."

మొత్తముమీఁద నీమహాప్రబంధమున శృంగారరసము ప్రధానము. మిగిలినవి యంగములుగా నౌచిత్యానుసారముగా నిరూపింపఁబడినవి. కదళీపాకము ప్రాయికము. అక్కడక్కడ నారికేళపాకము గూడఁ గలదు. శైలి లక్షణలక్షితము. గుణాలంకారము లత్యంతమనోహరములు. రీతివృత్తులు రసానుగుణంబులు. భావంబు లతిగంభీరంబులు. అనర్గళ మగుకవితాధార. దానికిం బదిరెట్లు వేదవేదాంతసంస్కృతప్రాకృతాంధ్రవ్యాకరణతర్కమీమాంసాలంకారాది సకలశాస్త్రసర్వతోముఖపాండిత్యమహిమ. దానికి నూఱురెట్లు శ్లేషచమత్కారము. విద్వత్కవి రచించిన యీమహాకావ్యమునందలి భావములు సుబోధము లగుటకు విపుల మగు వ్యాఖ్యాన మపేక్షణీయము. మనయాంధ్రసాహిత్యపరిషత్తువారు తగినయత్న మొనరించి వ్యాఖ్యానము చేయించి ప్రకటింపఁ గడంగుదురు గాక! మూలమూలల నున్నయిట్టి

మహాగ్రంథములను సంపాదించి ప్రకటించి కవులకీర్తులను చిరస్థాయులుగాఁ జేయుచున్న యీపరిషత్తువారికి జగత్కారణం బైన శివకేశవాది నామములచే భావింపఁబడు పరబ్రహ్మము దీర్ఘాయురారోగ్యైశ్వర్యజ్ఞానసంపదభివృద్ధులను జగదుపకారకకృత్యనిరంతరదీక్షాదక్షతల నిచ్చుఁగాక !

గీ. చిలుకపలుకులు చెవులకుఁ జెలువుఁగొలుపు
నట్లు దక్షిణవాక్యము లాత్మతృప్తి
సంధఁజేసెను నీకు నారాయణాఖ్య
ముదముగన లోకబుధులు ప్రమోదమూన !

ప్రమోదదక్షిణాయనము,
పిఠాపురము,

శ్రీపాద పాపయ్యశాస్త్రి,
శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థాన
పండితుఁడు.

కాళిందీకన్యాపరిణయము.

ద్వితీయభాగము.

— విషయసూచిక —

సంజ్వరమున కుదాహరణము—

చ. చెలులు ప్రయత్నపూర్వముగఁ జేయుచునున్న హిమోపచారముల్
తలఁపఁగ వమ్ము లాయెఁ బరితాపభరం బుపమింపఁగఁ జాలు నీ
యలఘుచికిత్స యొప్పెడుఁగ నచ్యుత నీకరుణామృతంబు పైఁ
జిలికి లతాంగికిం దనువు సేయఁగదే యిఁక నీవు ప్రోక్షణన్.

క. చేతనము నచేతనము, న్నాతతముగఁ జేరదేని యది యున్మాదం;
బే తెలివియు లేనిది మూ, ర్ఛాతిశయము; చరమయత్నమది చరమమగున్.

ఉన్మాదమున కుదాహరణము—

చ. చెలులకు నేటికిం బ్రియము చెప్పఁగ నే నుదకంబు వోసి కో
మలముగఁ బెంచినట్టి యొలమావికిఁ జెప్పవె పోయి రాదె పెం
దలకక నొంటిఁ బో వెలఁతిఁ దా నని పల్కఁ దొడంగు నంచు నే
లలితలతావితానము నిలాధరుపాలికి దూతవృత్తిగాన్.

మూర్ఛ కుదాహరణము—

చ అతులలతాప్రభావమహితాత్మల కైనను గానరాని య
చ్యుతుఁడు లతాంగి చిత్తమున నొచ్చి సుఖస్థితి నున్నవాఁడు నేఁ
డతని భజింత మంచు శ్రవణాదులు తద్గతవృత్తి నుంట నా
యలివదనీజనంబు భయమందఁగ నున్నది నిశ్చలాకృతిన్.

చరమ కుదాహరణము—

చ. మధుమథనా మదనసా యలరుం బ్రాయము నొంది యశోదనెయ్యపుం
గొమరుఁడు భజింపలేని బ్రదుకున్ బ్రదుకా యని చేల వాఁడు నా
మదిఁ జిగురొత్తి చేటపడ జెన్నుల దొంతి పప్పుగ
న్నెదపు మనోజుఁ జేపఁగ సహింతుని పోటె యనాథబాష్పమున్.

క. చరమదశకు లక్షణ మిట్టిదని తెలుపఁగవలయుఁ గాని మదిఁ దోఁచు సలిపిం
బురుషునితోఁ డిసమాగమ, మరితోషము చెప్పవలయు భవ్యార్థముగన్.

ధన్యత కుదాహరణము—

చ. కువలయముల గస్తూరి యొదస్ఫుటగంధములందు సంకుల
ప్రవిహితరేఖ లాదొగువ భావజనాత్మసితక్షతంబు లీ
యువతికి భూషణస్ఫురణ నొప్పుచునున్నవి చూచితమ్మ మా
ధవపురినాథునున్నన ప్రమోదతఁ బొందిన చిహ్నలన్నియున్.

వ. మఱి సంభోగవిశేషం బగు పంచవిధశృంగారం బెట్టిదనిన:—

కం. శృంగారభంగు లైదగు నె, యంగులు వాగ్విలసనంబు రహి నైపథ్యం
బంగక్రియ*సంకీర్ణము, సంగతముగ మిశ్రమనఁగఁ జనుఁ గంసారీ.

గీ. తలఁప వాగ్వృత్తి సంకీర్ణములును క్రియలుఁ
బరఁగు నొక్కొక్క విధము నైపథ్య మైదు
తెఱఁగు లై యుండు మిశ్రంబు త్రివిధ మి
ట్లుద్భూతశృంగార మేకాదశాంచితముగ.

కం. తనమదిఁ గలసంతోషము, వనజాసన తాన చెప్ప వాగ్వృత్తి యగుం
దనచెయ్వులు నెచ్చెలులకు, ననయము గానంగ నైన నది క్రియ యయ్యెన్.

వాగ్వృత్తి కుదాహరణము—

కం. కన్నులపండువగ సుమీ, కన్నఁడు; తద్గుణచయంబు వీనుల కమృతం;
బెన్నఁగఁ దత్పరిరంభణ, మన్నిసుఖంబులకు నెక్కు డతివా నాకున్.

అంగక్రియ కుదాహరణము—

కం. తొయ్యలిహారికోఁ గిలిఁగని, పయ్యెద చనుఁగవకు మాటుపఱచుట తగుఁ బో
యయ్యధరముపై నంగుళి, కొయ్యనఁ గదియించెఁ జూపకుండుట తగునే.

కం. ఎందును నైపథ్యమనఁగఁ, జందనధూపాంబర ప్రసవములు చేర్చ
నొందుఁ జతుర్విధ మొక్కటి, యందంబుగఁ బంచవిధము లై యటుజరుగున్.

అనులేపనశృంగారమున కుదాహరణము—

కం. వనితకు హారియువిదించిన, నునుబూఁతలు మకరికామనోహరలిపులం
బసగలియు బాహుయుగళము, దనరును పరిమళపుఁ బూవులఁ బొల్చెఁ దగన్.

ఆభరణశృంగారమున కుదాహరణము—

కం. యువతి కలాభరణము, లవయవములఁ గలుకొల్పి హారికరేరంధ్రా
త్మనవాంఛ నిడదు నీకు చను,గవ నిపుణ హారవల్లికలు కంఠమునన్.

వస్త్రశృంగారమున కుదాహరణము—

కం. అలఘుమృదుపకలశయుగళము, లలితోదువ్వయము నుజ్జ్వలప్రభఁ దనర
న్నలరించ నైనఁగవలయునని†, పాలఁతికిఁ గృష్ణుండు వలువఁ బట్టుమ గట్టెన్.

---

* వాగ్విలసనము నైపథ్యము నంగక్రియ. మా. ఖను.

† నలరింప సంగతమయ్యెనని వ్రాఁ. పా.

మాల్యశృంగారమున కుదాహరణము—

క. హరికృతకుసుమసుమందిర, కరపత్రకటకంబు లమరెఁ గాంతకు నిందిం
దిరబృందవినదరుణతెలుపు, కరణము లవి యప్రియత్వకలితము లయ్యెన్.

చతుర్విధశృంగారమున కుదాహరణము—

క. హరిచేతను దనయుంతేఁ, గరణంబున కొంత క్రియయు కాని సువర్ణాం
బరమును మకరికటకముఁ గస్తూరియును వనమాలికయును సుకటిధరించెన్.

క. నైపథ్యము వాక్స్థితియు, నాహారక్రియయుఁ గూడనే సంకీర్ణం
బై పరఁగు కొన్నికొన్ని, భూషణంబుల నిలిచినవి మిశ్రము కృతులన్.

సంకీర్ణశృంగారమున కుదాహరణము—

క. దర్పణముఁ జూచి తిలకము, దీర్చఁగ నగవులకు నెరకదెన నిల్చెఁ జా
నెవ్వఁడో గని నరపాస్తచె, లర్చ నతివ లేచి కుచములఁ బొదివె హరిన్.

నైపథ్య క్రియాస్థితిమిశ్రమమున కుదాహరణము—

క. అధికశృంగారముతోఁ, బ్రథగల జాబీకథలను బాలికి చేతన్
రథనమున నంది కొనియెడ, విధగతుచా మరుని గంగ్రి కొమరె సగదవే.

వాక్స్థితిక్రియాస్థితిమిశ్రమున కుదాహరణము—

క. హరిమునకైనాదమునకుఁ, గరతాళధ్వనులు చెలఁగఁగాఁ గలకంఠ
స్వరములఁ బాడుచు నాడిరి, గురుతరమోదమున దివ్యగోపిక లెల్లన్.

క. మఱి భావోదయాది చతుష్టయం బెట్టి దనిన—

క. తనరఁగ భావోదయమును, జను భావశమంబు భావసంధియు బుధరం
జన మగు భావశబలతయు, ననుకొని సంచారిభావములు దీపించున్.

ఉ. ఏ దెస నొక్కభావ ముదయించు మనంబున నివ్విధంబు భా
వోదయ, మున్నలించునది యొక్క శమించుట భావశాంతి, స
మ్మోద మెుగిఁ రసద్వయము ముట్టి జనించుట భావసంధి, ప్ర
హ్లాదవిధేయ భావశబలత్వమగు న్బహుభావసాంద్రతన్.

భావోదయమున కుదాహరణము—

క. తెలవాలికకన్నులక్రొ, న్నెలయుంగులుఁ గుదరకనతయును మెచ్చులె హరికి
న్నెలమీనై కాఁకైనై, వలతె నతం డునన నింతి వదనము ౯౧.

భావశాంతి కుదాహరణము—

క. ఫాలయములకఁ జేసి భామయుడి, నొలసినకోపంబు చరణయుగళముపైఁ జూ
  ష్టులు నిలుపు ప్రియునిమదనా, కులత్వమునశాంతిఁ బొందె గోపాంగనలన్.

భావసంధి కుదాహరణము—

క. అసురలపై దండెత్తిన, యసికోష్ఠాయుధుని నిశ్చలాంగములను జెం
  పెసఁగనుదయించెఁ బులకము, లసమభటహానినదములఁ బ్రియావచనములన్

భావశబలత కుదాహరణము—

క. నానోముఫలమునన్విభా, శ్రీనిధి నను జూచి సన్నసేసెఁ గులస్త్రీ
  లీసీతి మెచ్చనేస్తురె, మానితియో బ్రమసెఁ గలదె మదనునిచేతన్.

వ. మఱి రససంకరంబులు (ఎట్టివనిన)—

క. రసములు రెండు మొదటిచోట లె, రసి వచ్చిన నివ్విధంబు రససంకర మై
  యొసఁగును శృంగారముతోఁ, బొసఁగ రసములెల్లఁ *జెల్లఁగను రచియింతురా.

శృంగారహాస్యసంకరము—

క. కదలక తమాలపోతము, తుదఁ దాఁగి వసించియుండెఁ దొయ్యలి కృష్ణా
  దెవిరింపకు మెలుఁగుము మని, కదలక హరిసిగ్గునఁ దరుణి కలకల నవ్వెన్.

శృంగారకారుణ్యసంకరము—

క. విహగాధిపుఁడు భామా, సహితముగ గృహీతపారిజాతోజ్జ్వలుఁడై
  మహికి వరుదేర జెనుకొను, సహాస్రనయనుఁగని కవిసె నక్రోధుండై.

శృంగారకరుణాసంకరము—

క. ఇటువంటి వలభరంబుల, నటగొనులు వడఁకఁ గాలియుత్రాదముసతుల్
  మొఱలిడుచు వచ్చి కృష్ణుని, యడుగుల్గొం దలలు మోపి రస్త్రులుదొరఁగన్.

శృంగారవీరసంకరము—

క. నటికయు గనయముఁ బయ్యెద, జెఱఁగున బిగియించి విల్లు చేకొని సురలం
  దఱుఁ బొగడ నసురవీరునిఁ, బఱపుదు నని సత్యభామ బాణముఁ దొడిగెన్.

శృంగారభయానకసంకరము—

క. పడగలసర్పముపై నీ, కొడు కాడెడు నన్న నందగోపిక కడుఁద
  ల్లడమునఁ జెదవులు దడుపుచు, వడఁకె బవనచలితకల్పవల్లియ పోలెన్.

---

*రసము రెండు. మా.

శృంగారాద్భుతసంకరము—

క. సన్నని తమాలలతపై, నున్నది గిరియుగము మీఁద నుడుపతి యటమీఁ
దన్నిబిడతిమిర మనఁగాఁ, జెన్నగు వ్రజవనిత శౌరిఁ జేరి భజించెన్.

శృంగారశాంతసంకరము—

క. ధ్రువునకు దివిజయువతు లా, త్మవిలాసముఁ జూపవచ్చి తద్విమలతపః
శ్రవణంబున నందఱు పీ, తవికృతులై చనిరి పేదతరుణులపోలెన్.

రౌద్రబీభత్ససంకరము—

క. క్రూలత మునివఁ జక్రిజ్వాలలు నిగుడంగ వంపజధ్వజుఁ డార్చెన్
కీలాలమాంసఖండక, పాలమయము జేసి యసురభటసైన్యములన్.

క. అరయఁగ మఱియు రససం, కరము లిట్టులు విస్తరింపఁ గలుగును మహిన
ద్వరసాంతరములయందును, విరోధిరసములను దక్క విశ్రుతకృతులన్.

క. అప్రతిమం బగుశృంగా, రప్రకరణ మిట్లు భాసురం బయ్యె నితాం
తప్రౌఢి నొనర్చెద లో, కప్రీతిగ నింకనాయకప్రకరణమున్.

క. స్తవనీయుఁడు దివిజ, ప్రవరకిరీటతటరత్నరంజితనిజపా
దవిమలపీఠుఁడు భూగో, లవిభుఁడు రక్షించు మమ్ము లాలితకరుణన్.

గద్యము:- ఇది శ్రీ వాణీవరప్రసాదలబ్ధ వాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుక
విజనవిధేయ అనంతనామధేయప్రణీతంబైన రసాభరణంబునందు శృం
గారవిశేషంబులగు నవస్థాంతరముల విధంబులును ద్వాదశావస్థల విధం
బును బంచవిధశృంగారంబును భావోదయాదిచతుష్టయంబును రస
సంకరంబుల తెఱంగును శృంగారప్రకరణంబునన్నది తృతీయాశ్వాసము.

జనితము లీస్రగుణంబులు ప్రచండపుఁ గొండ చెమర్చుటల్ సతీ
ఘనముగ దెవాలి గందుట తగ నివ్వెడు శంఖరవం బాపర్వఁగా.

శఠనాయకుని యుదాహరణము—

చ. చెలియ యిదేలొకో చనఁయుఁ గెన్నెలుఁగకయుండ నిన్ను నోఁ
బలికెని కొంటి యుల్లలుగఁ జూచెదు నొచ్చిన నోరఁబల్లెఁ జ
ప్పలసితమూర్తి నిన్ను నొకవేళ హితంబుగ నొయ్యఁబల్కుటల్
గలిగెనయేని వెల్లివిరిగాఁ గలహించిన నాఁడ శేయుదుల్.

క. వరనాయకులకు నుచిత, స్వరలీల విటుండు పీఠమర్దనుఁడును నా
గరకుఁడు విదూషకుండును, వరయఁగ విశ్వాసు లగుసహాయులు ధరణిన్.

ఉ. మంచితనంబున న్విటుఁడు మానుగ నాయకునంతవాఁడె యొ
క్కించుక చెల్లి నాయకునకుం బగుణంబులఁ బీఠమర్ది దా
నించుకఁగూర్ప విప్పఁగలమిత్రుఁడు నాగరకుండు బీల వ
క్కించు విదూషకుండు గడువేసుక నాయకనాయికాదులన్.

క. నాయకులనలలి తాళ్లి, ప్రాయంబునఁ దత్సహాయభంగులు దెల్లం
బైయలరు నాయికలను స,హాయుల నటఁ దెలియవలయు నది యొట్టనినన్.

—। నాయికాలక్షణము ।—

క. ధరణి స్వకీయ యనంగాఁ, బరకీయ యనంగ వెండి పణ్య యనంగాఁ
బరఁగుదురు మూఁడు తెఱఁగుల, పరసతియుఁ బరాంగనయును వారస్త్రీయున్.

చ. పెనిమిటి కిష్టమైనపని బీతినొనర్చు నొకప్పుడేని తాఁ
బెనిమిటిమీఁదిమాటలను బెట్టిదయుక్తముగాని యూర్పులో
నునుపదు సాధ్వి, వెండి పియమొందును జారిణి జారుఁడిచ్చినన్,
ఘనుఁడు ధనమ్ము లిచ్చి కలసెనాఁ డలరున్ బణ్య కీటుఁడు వచ్చినన్.

స్వకీయ యుదాహరణము—

ఉ. ఏ పనిపూనుచుండఁగ నపేక్షఁ దీరుదలన్ సమా నినుం
గాని వరింప నొల్ల దని గారవమొప్ప మనంబ పట్టి తే
లా నిజమాని యంచు నను లాలనచేసిన భావమార్తిలో
నే నతఁ డున్నపానుపున నిగ్రమువేళఁ దలంతు నే సఖి.

పరకీయ కుదాహరణము—

ఉ. అత్తయు నూర లేదు మగఁడా మఱిమందకుఁబోయి రాఁడు నే
నిత్తఱి నొంటి నుండుదని యేఁ జనుదెంచితిఁ గృష్ణరాయ నీ
చిత్తమెఱింగి మూలదెసఁ జీఁకటి దాఁచినదాన వెన్న గో
డొత్తున నుండి యేల నను నూరకె యేఁచెదు తొంగిచూపులన్.

పణ్య కుదాహరణము—

ఉ. వేసరఁ డింక రాఁడొడఁగ వెన్నుఁడు నీవును నమ్మరాదికేఁ
జేసితి కూర్మి మాను మని చెప్పితిఁ జిక్కకుఁబోలె నిప్పుడున్
గాసి యొనర్చితే కుడువఁ గావిగొనం బడపిల్ల మాని నీ
వాసరసీరుహాప్తునకు నాలవుగా దొరకొంటె కూఁతురా.

క. మున్నొకని యధీనముగా,నున్న రమణి నొరు లెఱుంగకుండ రమించున్
మిన్నక యెవ్వఁ డతని కా,కన్నియ పరకీయయట్లకా నెన్నఁబడున్.

ఉదాహరణము—

ఉ. కన్నియ నేను నన్నుఁ దమకంబున నేటికిఁ గొంగువట్టె దా
సన్నఘనస్తమాజముల చక్కిఁ జరించెద రల్లవారె మా
యన్నలు మానుమాను మని యుల్లసఁ బల్కఁగ బుజ్జగించుచు
న్విన్నుఁడు గోపకామిని నపీనసుఖాంబుధిఁ దేల్చె నేర్పునన్.

క. తొలితొలి ముగ్ధయనంగా, నలరిన మధ్యమయనంగ నటఁ బ్రౌఢయనం
జెలువగు యౌవనవయసునఁ, గలిగిన సంకేతనాయికలు మువ్వురొగిన్.

ముగ్ధ కుదాహరణము—

మ. హరిఁ జూచెం దరుణీలలామ నరవక్త్రాంభోజ మొప్ప న్నఖా
కరరేఖం బురణించుఫాలమున రంగద్భృంగసంఘాకృతిం
గురులాడం గ్రముకంబుల న్నిగుల వక్షోజాతముల్ ప్రోదయం
జెరలో నిల్చి సువర్ణపుం బ్రతిమ భాతి న్ముగ్ధభావంబునన్.

మధ్య కుదాహరణము—

మ. నవహాస్య స్మితికంబుతో నయనకోణంబు ల్మెఱుంగెక్కఁగా
నొదవు ల్దేజల శీనఁగా నులియఁ గానుండఁగ చన్దోయి మా
రెకుకుంత్తం దిగఁడంగ వంగ్గ మురారిం జూచెఁ బ్రేమంబు గ
ప్పెడు సిగ్గు న్మఱి సిగ్గుఁ గప్పెడు మనఃప్రేమంబు సందిల్లఁగాన్.

ప్రగల్భ కుదాహరణము —

చ. పాదముపై వృత్తనితంబ మొప్పఁగఁ గుచంబుల్ ప్రోదివ యొండొంటితోఁ
కదియం గుంకుమపంక రేఖ నొసలం గప్పట్టఁ బ్రద్యుమ్ను ను
న్మదభద్రేభముభంగి వింకమునఁ దన్మందస్మితాలోకనం
బొదవం గృష్ణునిఁజూచె నిందుముఖి ప్రేమోత్సాహ మొప్పంగఁగన్.

ప్రౌఢ కుదాహరణము—

మ. ధరపన్న స్తనభారము న్విపులసుశ్రోణీస్థియున్ రంజిలా
ధరబింబంబును భ్రూలతావటన సౌందర్యంబు నుత్సంగగా
థరతాసక్తియు నార్ఘ్యవసంగమనిరూపణత్వంబునుం గల్గు నం
బురుహామోదిని చూచెఁ గృష్ణు నసితాంభోధృత్సమశ్యాముని.

లోల కుదాహరణము—

మ. అలఘుశ్రోణియు లంబమానవృథు ఘోరాకారము న్మాళిదే
శలుత ద్విర్ఘ కుచంబులున్ ఘటసదృక్షస్థాలతుందంబు నై
పలుమారు న్నిమఁడీఁగెనప్పు నగుచుం భాహాగ్రముల్బాంచి చి
ట్టలు పెట్టు న్వటుమోముపై జరఠ కష్టం బిట్టిది స్వైర్యమే.

గీ. బాల్యముననుయౌవనంబునుబ్రౌఢతయును, లోలభావంబుగలకన్నెలోచనలకు
నెందముననుయందు నింపు పుట్టింపఁజాలు, నట్టి వైల్యశిభావంబు లెట్టివనిన.

క. బాలకి మరగించుట తాం, బూల బుల సురభిగంధపుష్పంబులఁ జి
త్రాలోకన భాషణముల, శాలీమృదులాన్నపాన సన్మానములన్.

ఉదాహరణము—

చ. కలపము గూర్చి మైనలఁదుఁ గమ్మనిపూవుల దోఁపుఁ గోర్కెనన్
ఫలరసభక్ష్యభోజ్యములఁ బానములం బరితృప్తిఁ జేయుఁ ద
త్సులలిత సచ్చిత్రముల మోపు ముఖార్జము కామతంత్రముల్
దెలుపుఁగఁజూపుఁ బాయవకటా హరి నాయబలాలలామకున్.

క. హారంబుల నానాలం, కారంబుల వివిధసురతకౌశలముల ర
మ్యారామ క్రీడల నిం, పారిన జవ్వనపుటింతి యలరుం బతికిన్.

ఉదాహరణము—

ఉ. హారము లున్నతస్తనములం దొడఁగూర్చు రచించుఁ జెక్కులం
గారము లంగకంబులఁ దగ న్వకలీలల నిం పొనర్చు వి

గాఱుచిఁ జూపు నూత్నరతితంత్రపుభేదములం బెసంగు నీ
కౌరి లతాంగి యావనము సర్వము నీవిధుచేతఁ జిక్కదే.

క. మన్మథ లీల వశీకృతుఁడగుఁ, దక్షిణుఁడుయుక్తులను బహువిధంబులఁ జెం
పొక్కిననురతప్రచురతఁ, జిక్కుడు మీ ప్రౌఢయైన చెలువయుఁ బతికిన్.

ఉదాహరణము—

ఉ. మన్మథలీలఁ దేనెలగు మాటలు పల్కి సహాస్యకేళి నో
ప్రౌక్ష్ణనఖంబులుం దగిలి యుగ్గడిలిం దమకంబు తెక్కయు
న్నిక్కిలిసేయు నొంటాయుల మెచ్చని గాఢరతప్రవీణతో
మిక్కిలి చూపు గౌరి మగులంగలదే మహిసాటి ప్రౌఢయున్.

క. ప్రియములు పలికినఁ జాలును, నయమున బ్రోత్సాహించు మాధినంజాలును న
న్నయమాలుఁ గౌఁగిలుభయముల, నయమున మిన్నంద లోలరతిసౌఖ్యమునన్.

ఉదాహరణము—

చ. కనుఁగొనినవ్వు నాదరము గ్రక్కున ముట్టుల యం తిరస్థలం
బున నపయింపు వామకరపుష్కరసౌఖ్యమొనర్చు చిన్నగై
దను దలపెట్టు హాస్యవచనంబులు మాధవరాజుపాలి కే
మని చను లోల ప్రీతియగు నాకడ హోయినపుష్ప మెయ్యెదన్.

సీ. ఇవిక శృంగారనాయికలు నా నవమంత్ర జెలువలుగలదు స్వాధీనపతిక
వాసకసజ్జికాహ్వయ విరహోత్కంఠితాఖ్యాన విప్రలబ్ధాభిధాన
ఖండితోచితనామ కలహాంతరిత ప్రోషితప్రియ యభిసారికాప్రసిద్ధ
పేరు మర్త్యునిత్తిగ్గిజాతులన్నుల విరళతు నాయకానుకూలంబునందు
దాసి మాతి బోటి దాతికాఁచుప పొరు,గింటివనిత మెత్తిమేని రముక్త
ముద దాప్పియున్న ముత్తిము శిల్పిని, స్వదశ తత్సహాయ లవనియందు.

క. పతిచేనెక్కుడు మచ్చలొ, లితయగు స్వాధీనపతిక; లెస్సగ సదన
స్వతనువు లలంకరించును, క్షితి వాసకసజ్జికాఖ్య చెలువుని రాకన్.

స్వాధీనపతిక—

క. మురహరుని యురఃస్థలి సు,స్థిర మై యుర్వీభవము ల్లసితవరభాసిత
స్మితవచనామృతాదులఁ, బొరయుము సుభద్రమునుక్షీ బొట్టు దేవనిశల్.

వాసకసజ్జిక—

క. హరిరాకకు నిచ్చలు మం,దిర మొప్ప నలంకరించు దేహమునం గ
స్తురి సురతరుకుసుమంబులు, సిరసునఁ దగ సత్యభామ చెలువగుచుండున్.

క. విరహోత్కంఠిత యనునది, వరునిరవప్పు సైఁపలేక వగనొందు; సఖీ
శ్వరుఁ డిక్కకు రాకుండిన, భరవసునది విప్రలబ్ధ భావజుచేతన్.

విరహోత్కంఠిత—

క. మూఁడ కడుదూర మాగో,విందుఁడు రాఁడేల యనుచు విరహాతురతం
బొంది యొకగోపకామిని, చందమునఁ బ్రార్థించుఁ బ్రాణసఖులం దలఁచున్.

విప్రలబ్ధ—

క. సంకేతస్థలమునకుం, బంకజముఖుఁ డేలరాఁడు భయభీతుల నే
వంకఁ గరుణింపఁ బోయెనొ, యింకేమన నమ్మఁజాలఁబడె మదనార్తన్.

క. ఇతర వెస రాత్రి రతిచి,హ్నితుఁడగుపతి జేపుగని సహింపనియది ఖం
డితయగుఁ; గలహాంతరి తన,పతి నవమానించి పిదపఁ బరితప్త యగున్.

ఖండిత—

క. మనసిజశరహతమగు నా,మనసది నీకెఱుఁగరాదు మాధవ యీరే
యను పోఁకిన మనవాయుఁడ,తనుప్రణయముల నిపుడె చూపెఁ దాపము చాలన్.

కలహాంతరిత—

క. కోపించి జనార్దను నే,లాపక్షితి నపుడు పీనులకు సహితముగా
నోపఁదఁతి యిపుడు మదనుని, కోపము సైరింప నాకు గోచర మగునే.

క. ఒకదేశమునకుఁ దననా,యకుఁ డేగినఁ జిన్నవోవునది ప్రోషితభ
ర్తృక; నిలుపోపక ప్రియునొ,ద్దకుఁ జను నభిసారికాభిధాన తలంపన్.

ప్రోషితభర్తృక—

క. మధురకు నేగెం దెలియదు, మధుమథనుఁ డింక నేఁడు మగుడుట యెప్పుడో
మధుమాసకీరకోకిల, మధుకరతతు లేపు రేఁగి మదనుని గూడెన్.

అభిసారిక—

క. అందెలు దోఁడిగితి నీవ్రు ము,కుందుని యున్నెడకు నరుగఁ గోరి లతాంగీ
పొం దెఱుఁగ వేకదా సీ,కుం దెరువున నిలియ తోడికొండీలుసుమీ.

స్వాధీనపతిక కుదాహరణము—

చ. అలయక తీర్చుఁ గుంతలము లందముగాఁ దిలకంబు దీర్చుఁ బు
వ్వులు తుఱుముప్పఁ జెట్టుఁ దొడవుల్ దొడుగు న్సకలాంగకంబుల
న్వలువ లమరంగఁ గట్టు శుకవాణికి వేణుధరుండు కూర్మి ని
చ్చలుఁ జెలితూ యిటుల దొలిజన్మమునం దిది యేమి నోఁచెనో.

వాసకసజ్జిక కుదాహరణము—

చ. సుదతి నిజాన్యదీధితులు సోఁకి కరంగువిహారగేహముల్
పొదలుకశీరవాసనలఁ బొంపిరివోవఁగఁ జేసి పానుపు
న్మృదువుగఁ జేసి క్రొవ్విరుల మేను నవీనవికాసలక్ష్మికా
స్పదముగఁ జేసి నీదగుప్రసన్నసమాగతిఁ గోరి యున్న్యాలా.

విరహోత్కంఠిత కుదాహరణము—

ఉ. కోమలి కృష్ణుఁ డేమిటికి రాఁడో తడవుండె నతండు సత్యభా
మామణి కావ్యగీతరసతత్పరుఁడై యట నిల్వఁబోలు నేఁ
డే మియు లేదు నిన్నటికి నే మనిపంపున వేఁడికొందు నా
కాముని గన్నవాఁ డతఁడు గాన రయంబున వచ్చు నానిచేఁ.

విప్రలబ్ధ కుదాహరణము—

ఉ. వ్రేతలఁ జెక్కులంబడుపు వెన్దరికాఁ డితఁడె ప్రొద్దుపోయె సం
కేతనివాస మర్మిల నొగిం దరుకుంబడియుండ్ర దురాశలే
లే తనలాగు గంటిమిగదే బద క్రమ్మఱఁ బోద మంచు న
బ్జాతదళాక్షి యారెలుఁగుపాటునఁ దూలుమఁ జెప్పెఁ బోటితోఁ.

ఖండిత కుదాహరణము—

చ. కొమరుఁడ రాత్రి యొక్కదనకో విహరించితి నీకు నాకుఁ బ్రా
ణము లరయంగ నేకమని నమ్మఁ బ్రియంబున నీవు పల్కువా
క్యము నిజమయ్యె నీయొసలి యంగభవక్షతము స్త్రీయద
త్తము నొగిలించె నంచు వనితామణి పల్కె నిశాటభంజనుఁ.

కలహాంతరిత కుదాహరణము—

ఉ. ఇచ్చు సురద్రుమంబు క్రియ నేమని చెప్పినఁ ద్రోపుసేయఁ దే
నొవ్వము లేదు శౌరిదెస నూరక నీవిట నగ్గలాడి యా

యున్నవఁ గాముబారిఁ బడి తాపహృదయంబు సహింప నేమిట
స్వాస్థ్యపరించు వానికని మిన్నక ధీటిలు నింతి నవ్వఁగన్.

ప్రోషితభర్తృక కుదాహరణము—

ఉ. వన్నెసహస్రఁ జైన యభిమన్యుఁడి పింఛ్ఛీ నేఁగి యేలొకో
వెన్నెఁడు తప్పయుం దపసె వేమఱు సర్వభుదాళ గోరి నా
కన్నులు నిద్దురంబుఁ దమకంబున నాదెసయుంద యుండు నిం
కెన్నఁడు వచ్చునో యని మృగేక్షణ బెగ్గిలుఁ గాముచేఁతలన్.

అభిసారిక కుదాహరణము—

ఉ. ఈలలి తేఁమకోచులకు నీరుగఁ బూనిరి మల్లెదండలు
స్నేలుగ వెల్లపుట్టమును నిర్మలహారిక భూషణంబులుం
జాలవె నీరజోదరుని సన్నిధికిం జన సందె లేల కొం
డీలు ఘటస్థలైనఁ దరుణీమణికి కార్యము దప్పకుండునే.

వ. తత్సభేదనంబులగుణావి శేషంబు లెట్టి వనిన—

క. సారోక్తులు పలుకును సంహారిక హితవృత్తిఁ బలుకుఁ బతుల మధుర
స్మేరోక్తులు దగఁ బలుకును, పారిక మఱి దూతి పల్కు సంధానోక్తుల్.

వ. మఱి ధీరాధీరనాయికల తెఱం గెట్టి దనిన—

క. తలరన్ ధైర్యము మనమునఁ, గలిగినయది ధీరనాయికానామయగున్
తెలియను ధైర్యముచాలని, పలివనిలోఁ దన యధీరనామక యయ్యెన్.

ధీరకుదాహరణము—

క. అలిగినఁ దీర్పక నే మా, టలిగి మనం బరయ ముకుళితాక్షుం డైన
న్నెలఁతుక తమకము వారిచు, నెలయఁగ నిగ్రించు భావమే మది చెప్పన్.

అధీర కుదాహరణము—

క. అలిగిన కోపరిఁ దీర్పక, తలఁపరయుం గపటనిద్ర దాల్చిన మదిలో
నిలుపోపక చో టెక్కఁగ, పలికెఁనుకాంత నెత్తి చనుఁగవం బ్రియుపతి వెన్.

గీ. ప్రియుని నోటకేక పెద్ద ధగ్గించును, పంత్వఁ జోక కలఁచు నాగ్రహమునఁ
బరువ యునఁగఁ బరఁగు పంకజదళనేత్రి, యవ్విధంబు దగ నుదాహరింతు

పరుష కుదాహరణము—

ఉ. మాపటివేళ జోటులసమక్షమునం బ్రియు బాహువల్లికల్
కోపములర్పఁ బట్టి ప్రియ కూపగృహంబున కీక్షి బాహుముల్

హైపయిఁ గ్రమ్మఁ దొట్రుపడుపట్టులఁ దప్పులు చెప్పి చప్పి తి
న్నైపనికైన నోరి నిను నింక సహింపను నొవ్వ జ్రేయుకుర్.

వ. మఱి యుత్తమమధ్యమాధమనాయికల తెఱం గెట్టి దనిన—

—। ఉత్తమనాయిక ।—

క. సముచితభాషణములఁ గోపమునకీతులఁ దత్ప్రసన్నభావంబుల ను
త్తమమధ్యమాధమాఖ్యము,లమరఁగఁ దెలియునది నాయికాంతర ములన్.

క. తిట్టినఁగఁ బ్రియము లాడును,గోపము వెలి దోఁపనీదు గొనకొని దయితుం
డేపాటి ప్రియముఁ జెప్పు ను,గోపప్రశమనముఁ జేయు నుత్తమసతి దాన్.

ఉత్తమనాయిక వచనము—

ఉ. వేయును నేల నాథ యరవిందవిలోచన నీదరస్మిత
శ్రీయును నీకు భాషితవిశేషము నీవిలసద్గతాక్షముల్
నీయసమానరూపమును నీదు దానీయగుణంబు నన్యనో
నాయకి యస్మదీయజనసంబు ఫలంబులు గావె యిన్నియున్.

అనాయిక కోపము—

చ. పలుకులఁ జెయ్వులం గమనభంగులఁ జూపుల సేవికారముం
దలఁకొననీక పూర్వగతి దప్పక యున్న వధూటి నిష్ఠులం
బిలిచి నిజాంకపీఠమునఁ బెట్టి ముఖాబ్జముచూడ బాష్పధా
రలు వెలివె న్మనోగతనిరంతరకోపము పెక్కి కౌశికా.

అనాయిక ప్రసన్నత—

శా. ఏతప్పున్మను నీయ నింమువదనా యిందేల కోపంబు న
న్నేతన్మాత్రునిగాఁ దలంచితేఁటవే యేముట్టిద న్నీపదా
బ్జాతం బంచు నొకింత నమ్రుఁ డయిన బ్రాణేశ్వరు న్నేత్రసం
జాతాంభఃకుచకుంభసంఘటితభాస్వద్వక్షుఁ జేసె న్వశన్.

—। మధ్యమనాయిక ।—

క. మునుకొని ప్రియమును నప్రియ
మును బెరయఁగఁ బల్కుఁ దెల్లముగఁ గోపము చూ
పును విభుని ప్రియుక్తు నైకొని
యునుఁగ్ర మఱి తెఱం మధ్యమాంగన ప్రీతిన్.

మధ్యమనాయిక వచనము—

ఉ. అక్కట నీకుఁ గూర్తు నని యుండెడుఁ బల్లెఁగ నంతవట్టు నే
నిక్కము చేయఁబూని యొకనిం గనుబిచ్చియుఁ జూపె నిట్లు నా
మక్కువ నీ వెఱింగియును మానవు నీ వెపత్రోవ లింక నే
త్కృష్టమైన నోరి నిను నైఁచుఁబడీ కను నొవ్వఁ జేయుదున్.

ఆనాయిక కోపము—

గీ. మోవి యదర గోమలు ముడివడ నెఱ్ఱని
కన్ను లెసఁగ నొడలు గంపమొదవ
నంగములు చెమర్ప ననుచితోక్తులు వల్కుఁ
జెలువఁ దేర్చ నిట్లు సేయుఁ బ్రియుఁడు.

ఆనాయిక ప్రసన్నత—

క. ప్రొద్దొగఁగవచ్చినఁ గాళ్ళఁ, బట్టఁగ జూఁచికొని ప్రియుని నొసలుఁ బూఁగాల్లం
దన్ని కదిసిన మతిలో, మిక్కుట నుగుకోపశిఖ శమించెం బ్రియకున్.

—। అధమనాయిక ।—

క. పతిఁ గడవఁబలుకు నతఁ డవ, మతి చేసిన నలుక దక్కు మతి నూరక యూ
నతుఁ డైనఁ దేఱ దతఁడు, న్నతుఁ డగుటయుఁ గ్రిందుపడు నధమకాంతధరన్.

అధమనాయిక వచనము—

క. ఏను బ్రియుఁ జెప్పినఁ దై, కొసేరవు కూళవిద్య కుదురై ప్రేవల్
ప్రాణముగఁ బట్టి నచ్చెను, నూనాస్త్రిని చేత ననుచు నుదతి యదల్చెన్.

ఆనాయిక కోపము—

క. పోనని పోమం గనుఁగొన, నే నని కనుఁగొందుఁ గోప మెత్తఁ దగునిం
కేనలని నొల్లఁబొమ్మని, ప్రాణియ నైఁబడుదుఁ గూర్మి బుగ్గఁ జెలియా.

ఆనాయిక ప్రసన్నత—

గీ. కాంతుఁ డలుక దీర్పఁ గాళ్ళపై వ్రాలిన
గానివాని యనుచుఁ గాంలే ద్రోబ్బుఁ
బాఁడు గిసిసి బోవ వడిఁ బాత్రి పట్టు కొ
కున్నఁ గాళ్ళమీఁద నొరగు వనిత.

గురుతల్పగులును గోఘ్నులు విప్రఘాతుకు లద్యపాయులును దత్తనుజహితులు
దుష్ప్రతిగ్రహరతుల్ దుష్కర్మకులు ధర్మవర్జితు ల్దుర్జ్ఞానవంతు లైన
స్వర్ణపద్మినిస్నానముల్ సలిపినంత, దురితములు పాఱఁదోలంగ బిరుదుగట్టి, వేం.
కనకకుంభముల వేగవతిగంగయును బూరించి యేనుఁగలపైని నుంచుకొనియు
సంగీతవాద్యఘోషములతో నర్చకుల్ తెచ్చి గోక్షీరంబు తేనె పండ్లు
పంచామృతంబు సంపంగితైలము పచ్చకర్పూరంబు కస్తూరి గంధజలము
నీలకంఠునకును నీకు రుద్రాభిషేకమున నోంకారార్చనములు చేసి
దధ్యన్నగలాన్నమర్పించి వస్త్రధూప, దీపనీరాజనము లెత్తరే పురారి, వేం.
వరుసగా నరకట్లవారు నైవేద్యమంగళహారతుల్ శ్రీతికరముసేయ
రమణీయసితచామరములు వీవఁగ వేదములు చెప్పి కటికంబు నెఱ్ఱాలఁబొగడ
శంఖనాదము నాగసరము పూరింప మర్దలవాద్యములు ధిణంధిణ యనంగ
దాసీలు నటియింప దంతపుశిబికలో వేంచేసి శృంగారవిభవముగను
శయనమందిరమున నర్ధయామువేళ
వచ్చియుండెదు సుందరేశ్వరుని జేరి, వేంక. ౨౧
పుష్పాభరణశాలి భువనేశ్వరీ నీవు సుందరేశ్వరునితో నందముగను
హంసతూలికపైని రతివినోదంబుగాఁ గలిసియుండియు నుషఃకాలమునను
నిదుర మేల్కొనఁగానె మధురామృతంబైన ధారోష్ణయును బంచదారయపుడు
ఆరగించినయంత హాలాస్యపతితోడఁ బడకిల్లు వెడలి వైభవముఁ జెంద
నందలములోన వేంచేసి యనుదినంబు
దేవళముఁ జేరి కొలుఁగవె దీనజనని, వేంక. ౨౨
పదివన్నెకును మించు బంగారుకవచంబు నొనయఁగ ధరియించి యొప్పునైన
శతపత్రములవంటి చాయకోకయుఁ గట్టి రంగుమీఱిన యొడ్డాణిక దొడిగి
తీరైన కస్తూరితిలకంబు నుదురాటుపైని నందముగాను బరఁగ దిద్ది
శ్రీముఖకంఠమున శృంగారవైభవకాంతిపొందియుండఁగఁ గంఠెబొట్టుదాల్చి
సర్వజగములు రక్షింప శక్తి గలిగి
శుక్రవారపుఁగొలువుండి శుభములొసఁగ, వేంక. ౨౩
ముత్తియమ్ములకొప్పు ముక్కుతళ్కు ధరించి ముద్దులొల్కుచు నవ్వు మోముతోను
మణులచే నలరు కమ్మలు వెలుంగ ధరించి కీర్తిగల్గిన శాంతగుణముతోను
కంకణంబులు హస్తకడియముల్ధరియించి రాజసంబున నొయారంబుతోను

అందపు టొడ్డాణ మందియుల ధరియించి సంతతంబును భక్తజనులతోను
దివ్యమంగళరూపవై దిశలు వెలుఁగ
శుక్రవారపుఁగొలువుండి శుభములొసఁగు, వేంక. ౨౪

చంద్రసూర్యులను వజ్రములపాపటబొట్టు పలకముల్బహుకాంతిపరఁగఁదాల్చి
యష్టగ ల్హుతిగంటు నపరంజి చిల్వహారములు సాకొట్టుంగరములుదాల్చి
కనకమోహనమాలికలు చాలపూలు హంసలబావిలీల్లంబు సరులుదాల్చి
వైసరంబులు గొప్ప చౌకట్లు తాయితుల్ మొలనూళ్లుపాదగమ్ములనుదాల్చి
గిలుకుమెట్టెలు పిల్లాండ్లు చెలఁగఁదాల్చి
శుక్రవారపుఁగొలువుండి శుభము లొసఁగు, వేంక. ౨౫

చంద్రోదయంబైన చందంబు శిరసుపైఁ గొమరొప్ప ముత్యాలకొప్పు మెఱయ
తళతళంబని చాలఁ దాటంకయుగళంబు చెక్కుటద్దములందుఁ జేరి మెఱయ
ముక్కులో ల్లైడునవ్యముఖపద్మమందుఁగుందనపు బేసరిముత్తెబుకు మెఱయఁ
బరిపవిల్లుచు దివ్యపంచవర్ణపుఁజిల్లముంకేల శృంగారముగను మెఱయ
మేనఁ గనకాంబరద్యుతుల్ మించి మెఱయ
శుక్రవారపుఁ గొలువుండి శుభములొసఁగు, వేంక. ౨౬

సొగసుగాఁ గస్తూరిచుక్క ఫాలమున నాసాగ్రమ్మునను బ్రకాశమ్ము మిగుల
శ్రవణాగ్రములయందు రత్నాలబాగడలు చంద్రవంకలు ప్రకాశమ్ము మిగుల
ముంజేత మాణిక్యములకంకణంబుల జంట చేదియుఁ బ్రకాశమ్ము మిగుల
మధ్యమంబునవజ్రమణులయొడ్డాణంబు చంద మందుచుఁ బ్రకాశమ్ము మిగులఁ
జరణకటకంబులును బ్రకాశంబు మిగుల
శుక్రవారపుఁగొలువుండి శుభము లొసఁగు, వేంక. ౨౭

అరుదైనముత్యాలహారము ల్పగడాలదండ లన్నియు దివ్యతరము మిగులఁ
జిలుకలతాళి హంసలతాళి పతకముల్ తాళిబొట్టును దివ్యతరము మిగులఁ
బుష్యరాగముల కెంపులతాళి పతకముల్ ధగధగ యని దివ్యతరము మిగుల
వెలలేని మాణిక్యములతాళి పదకముల్ తళతళం బని దివ్యతరము మిగులఁ
దాయితులుఁ గంటసరి దివ్యతరము మిగుల
శుక్రవారపుఁగొలువుండి శుభములొసఁగ, వేంక. ౨౮

జగతిలోఁ బదివేల జస్తంబు లాహారనిద్రలు వర్జించి నియమముగను
బుణ్యాత్ములై తపంబులు చేసి ఫలమందుకొనియుండవవరాత్రి కొలువులోను
శ్రీకాళి మహనీయ సేవింపు సిద్ధించు మిగతవారికి నేల మేలుగాను
అనువై వసిసేవయుబ్బు నాయనిసురగ్గొనియాడహోయలుగాఁ గోమరుమిగుల
దివ్యతర హేమక త్రిసిరిరమందుఁ
శోక్షనాథునితోఁ గూడి యొప్పుచగను, వేంక. ౨౯

నీలంబులను గెల్చి నెఱికుంతలంబులుఁ జందమామను గెల్చి శాంతముఖముఁ
గలువరేకుల గెల్చి కనులవిస్తారంబు మరునివిల్లను గెల్చి మెఱుఁగుబోమలు
నువ్వుఁబువ్వను గెల్చి నునునాసికంబు చిగిసలయుంబును గెల్చి కెంపుమోవి
కుందంబులను గెల్చి కొమరుదంతములు శ్రీకారంబులను గెల్చి కర్ణములును
ముకురతలమును గెల్చి కపోలములును
గ్రముకమును గెల్చి రుచిరకంఠమును గలిగి, వేంక. ౩౦

పంకజంబును గెల్చి పాణిద్వయంబును గుబ్బలమ్మల గెల్చి కుచయుగంబు
చీమబారును గెల్చి రోమరాజియు మృగనాథుని గెల్చి సన్నమముసౌరు
సైకతంబుల గెల్చి జఘనస్థలంబును సురరంభలను గెల్చి నూరువులును
మనసిజతూణంబులను గెల్చి జంఘలు పల్లవంబుల గెల్చి పాదములును
గలిగి సౌందర్యశోభిత గాత్రియగుచుఁ
ద్వయానంద రూపిణై చెన్నుమిగులు, వేంక. ౩౧

చుక్కలు పదివేలు శోభితంబుగ నున్న నెలవెలుంగునకు సాటి చెలఁగదెందు
బకములు పదివేలు బంక్తిగాఁ గూర్చున్న రాజహంసకు సాటి రావునెందుఁ
గుసుమము ల్పదివేలు ఘుమఘుమ మనియున్న జాజిపువ్వుకు సాటి చాలవెందు
పవనము ల్పదివేలు నయముఁ జెందుచున్న నురగరత్నముసాటి నొప్పవెందు
ఇలను బదివేలదేవతల్ వెలుఁగుచున్నఁ
బాండ్యవరపుత్రి నీసాటిఁ బ్రబలరెందు, వేంక. ౩౨

అవనిలో నదులెన్ని ప్రవహించుచున్నను భాగీరథికి సాటి పరఁగ వెందు
నితరవిద్య లవెన్ని హితవుగా నేర్చిన వేదంబులకు సాటి గావవెందు
ధనకోటులను భూరి ధర్మముల్ చేసిన నన్నదానముసాటి నందవెందుఁ
బర్వతంబు లవెన్ని ప్రభవించుచున్నను గాంచనాద్రికిసాటి గావవెందు
నగరుఁ బదివేలు శక్తిదైవంబులున్న, శ్యామలాసీమనరిసాటి చాలవెందు, వేంక.

పసిబాలయగు ముద్దుబంగారుబొమ్మకైవడిఁ గోటిసూర్యలావణ్యముగను
నానందమందంగ నగ్నికుండమునందు నాదికాలమునందు నవతరించి
పాండ్యకన్యకగాను ప్రబలిరాజ్యాధిపత్యముఁ జేయుటకు సంప్రదాయమయ్యె
గద్దెపైనుండి సంగతిగఁ బట్టాభిషేకముఁబొంద *సెంగోలు కరతలమునఁ
బూని శాశ్వతప్రభుతనంబును వహించి
మధురలోపల నెలకొన్న మరకతాంగి, వేంక. ౩౪

ప్రణవస్వరూపిణి పాండ్యరాజకుమారి హెచ్చైన మీనాంబ హెచ్చరీక
హాలాస్యపురవాసి నమరేంద్రవందిత హెచ్చైన మీనాంబ హెచ్చరీక
యార్యామహాదేవి యరవిందదళనేత్ర హెచ్చైన మీనాంబ హెచ్చరీక
యవతారశక్తి యీ యవనిలోఁ ఖ్యాతిగా హెచ్చైన మీనాంబ హెచ్చరీక
యనుచుఁ గటికంబు గోర సింహాసనమున
రాజసమునొప్పి శ్రీమహారాజ్ఞవగుచు, వేంక. ౩౫

దయఁ గటాక్షించి పేదలకెల్ల సౌభాగ్య ఫలమిచ్చు శివశక్తి బహుపరాకు
నుతియించుజనులఁ గన్నులఁజూచి సామ్రాజ్య ఫలమిచ్చుశివశక్తిబహుపరాకు
భక్తరాజికి మోక్షపద హేతు సుజ్ఞాన ఫలమిచ్చు శివశక్తి బహుపరాకు
ప్రజలపాపముఁ ద్రోలి పరిపూర్ణతరపుణ్య ఫలమిచ్చు శివశక్తి బహుపరాకు
బట్టలీరీతిఁగటికంబుపాడిపొగడ, నన్నటికిఁబాండ్యదేశంబునేలుకొనుచు, వేం.

ధనువు బాణములు చేతను బూని రథమెక్కి చతురంగబలముతో జగమెల్లఁగ
ధిక్కరించియు నష్టదిక్పాలకులగెల్చి కైలాసమున నందిగర్వ మణఁచి
పాండ్యనందిని నీవు బలవంతముగను యుద్ధముసేయ నెప్పాలఁ బ్రత్యక్షమైన
సాంబమూర్తిని జూచి స్వామి నన్నిపుడు పెండ్లాడు రమ్మని పల్కి వేఁడుకొనుచు
నిశ్చయపు వీడెములు పంచి నిబ్బరముగ
మధురకును రావె నీతల్లి మదిని మెచ్చ, వేంక. ౩౭

పురము శృంగారించి పొడవుగాఁ గల్యాణమండపంబును స్వర్ణమయము చెందఁ
గనకవేదికలు ముంగల గొప్ప కొట్టంబు దేదీప్యమానమై తేజరిల్లఁగ
నవరసాలంకారనయమొప్పుచును దర్పణములపందిళ్ల నున్నతముగాను
గల్పించి మూఁడులోకము లెఱింగించి వ్రాయించి పత్రికలు పంపించి వేగ

* సెంగోలు=రాజదండము.

హరియు బ్రహ్మ పురందరాద్యమరమునులఁ
బెండ్లివైభవమునకు రప్పించుకొనియు, వేంక. ౩౮

నారికేళరసాలనారంగజంబీరరంభా క్రముకముఖ్యరసఫలములు
మకరతోరణమ్ములు మాణిక్యకంబులమేలుకట్లు పుష్పము లనేకముల చెండ్లు
చెంగావి సురటీలు రంగైనగొడుగులు బెండపువ్వులు కాకిబెగడలివియు
శృంగారములు మించఁ జేసి కల్యాణమండపము శోభించి యుండఁగను బిలిపి
మెచ్చి కైలాసమునకుండి వచ్చినట్టి
హరుని జూడగాంచి యానందమొందుకొనుచు, వేంక. ౩౯

పెండ్లియందము చేసి భేరీమృదంగమర్దళసుసంగీతవాద్యములు మ్రోయఁ
గలకంఠులును గౌరికళ్యాణములుపాడ మునిజనంబులు వేదములు పఠింపఁ
గుండోదరుని బిల్చుకొని వచ్చియున్న శ్రీకైలాసపతితోడఁ గడుముదమున
సమముగా నెదురుసేసలు చల్లి సరియుల్లభంబునీకల మంటపంబునందు
భవునితోఁ గూడ క్షేమంచేసి పరఁగియుండ
మగువలును హారతులనెత్త మహిమ మీఱఁ, వేంక. ౪౦

ప్రజలెల్ల వినఁగ శోభనము శోభనమని సువ్విపాటలు పాడి సురరమణులు
ముత్యాలసుంకులు మార్గ మునించి నూతనమైన సంపంగి తైలమంటి
కస్తూరి తెప్పించి బాగుగా జలకంబు లాడింపఁగా నె హాలాస్యపురికిఁ
బతియైన శివునితోఁ బసిఁడిపీతాంబరంబులు ధరించినయంత మ్రోలఁ జెలులు
నిలువుటద్దముఁ జూపఁగ నిటలమందు
దివ్యకస్తూరితిలకంబు దిద్దుకొనియు, వేంక. ౪౧

బంగారువన్నెను పరిమళించుచున్న కర్పూరగంధపరాగంబు దాల్చి
విదియచంద్రునివన్నెఁ బోదలుఫాలమునందుఁ జికిలికస్తూరిమిక్కి చెలువుగాంచి
కమ్మవిల్తునిమామ కాంతిచందమునొప్పు బటువైన ముత్యాలపాగఁ దాల్చి
దిశలందు రంజిల్లు దివ్యరత్నములచేఁ గల్పితమగు బాసికములు దాల్చి
నవమణిమయరాజితాభరణములు దాల్చి, కరము శోభిల్లు సుందరేశ్వరుని గూడి, వేం.

చెవులనల్లాడఁగఁ జవుకట్లవజ్రాల వెలలేనికుండలంబులను దాల్చి
భుజయుగంబున హేమభుజకీర్తులమరంగ సతులమానందితాయతులు దాల్చి
పాణియుగ్మమునందు బంగారుకటకముల్ వ్రేలివ్రేలికి నుంగరాలు దాల్చి

మొలయందునకరగజమొలహారములునక్షమునఁదా ళ్ళశతకముల్ దనరఁదాలి
పెండ్లికోటను వేంచేసి ప్రియమొలర్పఁ, గరముశోభిల్లు సుందరేశ్వరునితోడ, వేం.
నిగనిగలాన్వరంగ సిరిపెంక్రకలు మివ్వ జడబిళ్ళలను గొండజడలు ముడిచి
కస్తూరిబొట్టు చక్కగా నుదుటఁబెట్టి కలువకన్నులఁ గాటుకయును దీర్చి
కేలచిల్కఁ జిన్నిదృష్టిచుక్కయునుంచి మృగమదగంధంబు మేననుబూసి
స్వర్ణకంచుకిఁదాల్చి చరణాంబుజముల నున్ననిహారనలుగు తిన్నఁగ నలంది
మేలిమిగకీని మొలయంగ మేన వెలుఁగ, భ్రసమునున్న భూషణంబులుధరించి.
జాగసుపాపటబొట్టు సూర్యచంద్రులనాసికముపొంతఫాలభాగమునఁదాల్చి
ముక్కుగాన బ్రంపుముక్కుత్రిప్పు కర్ణములరత్నతాటంకములను దాల్చి
బటువైన బాగడలు బావిలీల్ చెవ్రలపువ్వులు కాంతిరావి రేకలును దాల్చి
కంఠస్థలమునందుఁ గంటెబొట్టునుగొళ్ళ సరిపెణంబులు గంటసరులు దాల్చి
యొకటి ముత్యాలహారంబు లమరఁదాల్చి
తాళిపతకంబు మొదలుగాఁదాల్చి వెలుఁగ, వేంక. ౪౫
కరయుగంబున హస్తభీరాలు తేకట్లు కంకణాంబులు జంటగాను మెఱయ
సన్నంపునడుమున స్వర్ణమయంబైన మొలనూలు నొడ్డాణమును వెలుంగఁ
జరణంబులను బాదసరము లందియలు గజ్జలపాదగములుముచ్చటగఁదాల్చి
గలుగల్లుమని శబ్దములు మ్రోయ దేవలోకముహంసనడలతోఁ గదలి వచ్చి
కసిఁడిమయమైన పెండ్లిగ్గైనినుండి, కాంచనపుబొమ్మవైనడిఁగళలుపొంది, వేం.
కుంకుమగాఁ జతురశ్రమండలాకారమైన నిగ్గుగా ముత్యాలముగ్గు లిడిన
తెనరు పెండ్లరుగుమధ్యమున నుస్వర్ణకుంభములుంచి యందుపైఁ బటిఫపిలఁగ
నవమాలకుత్రముల్ నారికేళంబుగంధముసేసలిడి యేకదంతుఁ దెచ్చి
బాలుపొందఁబర మేష్ఠిపుణ్యాహవాచనంబును జేయనగ్నైఁ బునుకదారి
పూర్ణకళతోడ......చుండ, ముజ్జగంబులుఁబాగడంగముక్కలోలుక, వేంక.
తల్లి కాంచనమాల తనలోన మెచ్చ సంగతిగ నాందియు జాతకర్మములను
కర్ణవేధయు నామకరణ మన్నప్రాశనము పండిటను విధిక్రమముగాను
గొమరొప్పఁ జేయించుకొనఁగా నవధాన్యములతోను బాలికల్ మొలవఁబెట్టి
త్స్రా నాథుని పెండ్లిక్కన్నాటకునై త్మ్యుకైనమునఁబు స్పీఠిలఁగ
మరువములు మొల్లలును జాజిమాలికలును
గంఠమునఁదాల్చి కళ్యాణమంటపమున, వేంక. ౪౬

దశవేషములసాధితనయుండు పౌరోహితమునొప్పుకొని శాస్త్రఘాటిగాను
శ్రీకరంబుగఁ బెండ్లిఁ జేయింపస్నాతకవ్రతము*సల్పియుగట్టువిలుతుఁ డపుడు
కాశియాత్రకు వెడలఁగదల శ్రీవిష్ణుసుందరరాజమూర్తి ముందటను వచ్చి
కనిపించుకొనికన్యకనువిభ్రమునినాకిఁ గేరంబుఁ బ్రియముగాఁ గేలనొసఁగ
మగిడివేంచేసి కళ్యాణమండపమున, శంభుదేవుండుకొలువుముచ్చటగనుండ,
భక్తితోవచ్చి ముప్పదియుముక్కోటిదేవతలు కన్నులపండువగను జూడఁ
జంత్రజాలుండు రక్షాబంధనంబును యజ్ఞోపవీతద్వయంబు దాల్చి
తేజరిల్లఁగ బ్రహ్మదేవుండు సురమునివరులెల్లఁ గన్యకావరణములను
వరుసగామిన్నాళు పఠియించినంతఁ బంకజహస్తమున హేమకంకణంబు
దిట్టముగఁగట్టిపట్టుపాల్పుపైలోను, జగురుపాదంబులునిచివేంచేసియుండి, వేం.
దివ్యాభరణమాల్యాదిప్రశస్తము లైదువలు రూపలావణ్యములు వెలుంగ
నియమంబుగాఁ జెంత నిలిచి కన్యాప్రత్యంబుగ మున్నపాట నింపుగఁ బఠింప
ముమ్మారు మధుపర్కములు శక్తినాథుండు ప్రాశనం బొనరించి పరఁగినంత
కొలుకినవ్వులచిన్నిముద్దులపెండ్లికూఁతురిదక్షిణ దిశను పొంచుచునువచ్చి
వసిఁడియరుగందువేంచేసి ప్రబలుచుండి, మోదమునందుచుగారాబముగను వేక్ష్ణ
వేంకటేశుని చల్లలైనః యుగారి, కరుణగలయమ్మ మీనమ్మవరములిమ్మ, వేం.
వేగఁటశంఖముల్ చెలఁగి వాదిత్రసంఘోషము లిన్నందుకొనుచుమిగుల
నిరుపార్శ్వములయందు నితరజనంబులు పొరిమంగళాష్టకంబులు పఠింప
విష్ణుసుందరరాజు పెల్లుసంగీతంబు ... ... గింజిగంగోదకంబులు ...
... శాంభవికవ్యాదశాంతమూర్తికి నిన్ను ... ... ధారవోయ ... యూది
యూదిగముసేయులోకంబులన్నతింప, వసుధయుప్పొంగ నేత్రోత్సవంబుగాఁగ.
దేవేంద్రముఖ్యులా దిక్పాలకులుగొల్వ సుకవిపుంగవులుసంస్తుతులుసేయఁ
దుంబురునారదాదులు వీణెమీటఁ గిన్నరయక్షముఖులుగానములుసేయ
రంభోర్వశీముఖుల్ రమణులునటియింప భక్తజనంబులు భజనసేయ
రాజాధిరాజులు రహిమీఱ సేవింప సద్విజుల్ వేదఘోషంబుసేయఁ
గుసుమవర్షంబు ఖేచరు లురియఁగాను
శంకరుని బెండ్లియాడెదు సమయమునను, వేంక. ౫౩

* స్నాతకవ్రతమనఁ బ్రహ్మచారి వ్రతసమాప్త్యుచ్చారణము.

రవతులా(?) సుమంగళీరత్నముల్ మహితలావణ్య సంపదలు గలి
పూర్ణేందుబింబంబుఁబోలియున్నటువంటి మొలకనవ్వులుగల్గుమోముల మర
...ముంగురుల్ చిందులాడంగ గుబ్బలనిఁగి హారముల్ ...మెరయ
...మెఱుఁగు బంగారు జీ పాలపళ్లెంబులు కరఁగ నునిచి
...యెదుటఁదొండవచ్చి నిలిచి, శోభనంబులు పాడంగ సొబగుమించి, వేంక.
పూర్వమందనదినంబున దివ్యహంసేరుహములు గోవిందుని హస్తములను
అర్చనల్గొని మెచ్చి యతఁడు గోరిన చక్ర మిచ్చిన శ్రీసుందరేశ్వరుండు
కోమరొప్పుగాఁ బెండ్లికొడుకుచందముఁ జెందితనరంగ శుభముహూర్తంబునందు
మధురేశ్వరీనిన్ను మాంగల్య మొనరంగ ధరియించె శృంగార తరుణులపుడు
తోడిరాగాది మంగళాదులు పఠింప
నమృత గళభూషణంబుల నమరనొప్పి, వేంకటేశు- ౫౫
కలుమాటుఁ దాటంకములు ధగద్ధగ యని చెక్కులందునఁ జేరి జీరకాడ
ముఖపంకజమునందు ముంగురుల్ మధుపసంతానంబు క్రైవడిఁ దాండవింప
నంసంబుకడఁ హారహారము లుసరంగఁ గంకణంబులు గల్లుగల్లుమనఁగఁ
జైఁడి పళ్లెరమున బాగైన ముత్తియంబులు నించికొని కరంబుల గ్రహించి
శంభుశిరమునఁ దలఁబ్రాలు సరసముగను
మూఁడుదోయిళ్లు నించిన మోదముగను, వేంక. ౫౬.
కుండల మణికుచుల్గండస్థలములందు విలసిల్ల నేప్రొద్దు తళుకుమంచు
నిగనిగ మన నింద్రనీలాంబరాగాది యుతముల్ పతకంబు లురమునందు
మెఱయంగ వ్రేళ్ల నుంగరములందముగాను వెలయంగ మొలకనవ్వులు చెలంగ
ముత్యాలుదోయిళ్లముమ్మాఱుగ్రహియించి హాలాస్యనాథుండుహర్షముగను
అంబికా నీదుశిరముపై నందుకొనియు
నిండరాణింపఁ దలఁబ్రాలు నింపెనపుడు, వేంక. ౫౭
ద్వాదశాంతేశాన్వితముగ శ్రీలోకపావని నీవు నత్యంతవైభవమున
నుత్సాహమొనరంగ నాకరికొంగొక్కరి కొంగుముళ్లను వైచికొనెడువేళ
నిబిడీకృతంబుగా నిండియున్నట్టి దేవతలెల్ల నేత్రోత్సవంబుగాఁగఁ
బరఁగెడునిన్నుఁజూడఁ బడిపేలకనులు గావలెనంచుఁ బొగడ రే రొలమితోడ
గండు మీనులవంటి వీక్షణములందు
ఘనకృపారస మొప్పంగి తనరుచుండ, వేంక. ౫౮

శివశక్తి నీమహోత్సవమైన కళ్యాణ వైభవంబులు చూడవచ్చియున్న
హరి బ్రహ్మ యింద్రుండు నవని యాకాశంబు నాదిత్య చంద్రాదు లమరమునులు
భూసురుల్ క్షత్రియుల్ భువనత్రయము లగ్ని దేవుండు సాక్షిగా దేవి నిన్నుఁ
గాలకంఠుండు కరగ్రహణంబు చేసిన యవసరంబునఁ బెండ్లియరుఁగునందు
ముదముఁ జెందవె పూర్వాభిముఖము నలిపి
ధరణికెలమందు సప్తపదంబులుంచి, వేంక. ౮౯

స్వాతంత్ర్యముగ నుమీశ్వరి నిన్నుఁ బెండ్లాడి వారిఁ జొచ్చియుఁ బాండ్యవంశమునకు
నెల్లఁడై వర్ధిల్లి యుగయుగ కేసుని భావముఁ డిదియై సుందరేశ్వరుఁడు వేడ్కఁ
బసిఁడి గుండమునందుఁ బ్రాచీముఖంబుగా నుండిముంగల నగ్ని నుంచుకొనియు
నరవిందములవంటి హస్తంబులందును నాజ్యహోమంబును బూజ్యముగను
జేయుసమయంబునను సదాశివునియొద్ద
దక్షిణపుఁ బార్శ్వమున నీవు దనరనుండి, వేంక. ౯౦

గరిమతో నీమపంకజపాణియుగములో లాజహోమము చేసి లలిత నిన్నుఁ
జెట్టవట్టుక చంద్రశేఖరుండును బ్రదక్షిణముగా వేంచేయఁ జెలఁగిమిగుల
వెలహెచ్చువండియల్ మొలగజ్జెలునుగల్లు మెట్టియల్ పిల్లాండ్లు మిసుకువగల
ఘల్లుఘల్లున మ్రోయ మెల్లమెల్లన హంసనడచినయట్టుల నడచివచ్చి
వేడుకలరంగ ముమ్మారు విహితముగను
అశ్మమందలి నిలువవే యందముగను, వేంక. ౯౧

నిలువుటద్దముల నీడలు వార దివ్యమౌ మించు కాంతులను రాజించియున్న
పెండ్లిపందిటిలోనఁ బెండ్లిపెద్దను సభామధ్యంబునను...సుతుఁడు
అన్నిటి వర్ణించి యాశిషంబులు నీవ నపుడేకవాక్యమై యఖిలజనులు
కరఁగవిశ్వాంభరాసురులెల్లను దధాస్తటంచు ఘోషించఁగ నతిముదమున
సకల జీవులమొడ దయాసహితుఁడైన
గరళకంఠుని సవ్యభాగమున యొప్ప, వేంక. ౯౨

నాసికాగ్రమునందు నవమౌక్తికంబు ముక్కెర మీనులపరంజి కమ్మలమరఁ
గరకంకణమ్ములు గంఠహారములు మధ్యమున నొడ్డాణంబు నమరఁగాను
నందియల్ మొరయుంగ నతిపార తంత్రిలౌ శ్రీభారతులు జంటచేర వచ్చి
శోభనంబులు పాడుచును గన్యకోమమై ముంగురుల్గునిసి యొప్పంగ నిలిచి
యుంచి పళ్లెల హారతు లెత్తినపుడు, శంకరుండైన సుందరేశ్వరునియొద్ద, వేం.

అరవిందముఖి చిన్మయానందరూపిణీ యంబికా నీవివాహమున కిందు
వచ్చియున్నట్టి దేవతల కాభరణముల్ బహుమానములు చేసి బ్రాహ్మణులకుఁ
బునుఁగుగంధము మేనఁబూయించిసిగనిండఁబూలుఁజుట్టించిసంపూర్ణముగను
ధేను లక్షములును దేజోత్సవంగా భూమి ధనధాన్య కన్యాన్నదానములును
భూరి దక్షిణతాంబూలములు నొసంగి
రాజరాజేశ్వరీ నీవు తేజరిల్ల, వేంక. ౬౪

వ్యంజనంబులు వగవగల దివ్యాన్నపాయసభక్ష్యములు పప్పు నప్పడములు
శక్త్యనం బానరంగఁ బాకమై యున్నట్టి శాల్యన్నమును వన్నశాలలోన
బ్రాణనాయకుఁడ మీబంధువర్గమ్ము భోజనవేళఁగావచ్చె జాగ్రతగను
రావలె నని పల్కఁ బ్రమదంబుతోడను విని మందహాసంబు దనర భవుఁడు
నెమ్మిఁ గుండోదరుని పొట్ట నిండియుండ
వంటకం బిడుమన్న నావార్త వినియుఁ, వేంక. ౬౫

విదుమోములసామి యాడినవాక్యంబు లంగీకరించి యుత్సాంగి యపుడు
పరిచారకులఁ బిల్వఁబనుప సందఱువచ్చి వరుసగా నిలుచున్న వారితోడఁ
గుండోదరునిఁదోడుకొనిపోయియచటభోజనశాల నునిచి యాత్రగామునందు
బహుపక్వశాకముల్ పప్పు దివ్యాన్న
మాజ్యము భక్ష్యములు చాలుచాలనకుఁడఁ
బలుకవడ్డించి బలుపొట్టపట్టునంత
తృప్తిచేయించు మనియానతీయఁగాను, వేంక. ౬౬

ఆదిశక్తివి నీవు నానతిచ్చిన రీతిఁ బరిచారకులు గొప్పపళ్లె మునిచి
శాకగారెలు నేయి కందికప్పన్నంబుఁ బాయసంబును జాలభక్ష్యములును
వడ్డింపవడ్డింప నద్దిచెప్పక తిన్న కుండోదరుని బాహాగుణ మెఱుఁగ
గ్రక్కున నావేళ వేగవతి యుత్పత్తిగాఁ దెచ్చివానికిఁ దప్పిదీర్చె మధుర
కీర్తి వహియించినటువంటిమూర్తి నీవు, ప్రాణవదనమైనపట్టంపురాణివిగద, వేంక.

అష్టమూర్తియుఁ బ్రవేశాజ్యహుతిక్రియల్ పాటించి కేయి వైధవముగాను
పార్వతి నిను జెట్టపట్టి పెండ్లరుఁగుని శాస్త్రదిక్సూచన నిల్పి శాస్త్రవిధిని
సంతసంబొనరంగ సంతరిల్లెను జూచి పతిభక్తియుగు నరుంధతిని నిదిగో
గంటివా యనఁగాను కనుగొంటి నని పల్కవే దేవి సురలు సేవించిపొగడఁ
బంటిటను స్థాలిపాక హోమాసనంబు, చంద్రశేఖరదేవుతోఁ జలిపితివుగ, వేంక.

తనరంగ బహువినోదము నలంకృతమైన పందిళ్ళదీపము ల్వగలువలెను
వెలుఁగఁ జెంప్లరుఁగు పైవిలసిల్లుచును సోయగుంద రేశ్వయువతితో సొబగుచుండి
కదివన్న యుపరాజ పక్వాంబులను బప్పు మ స్త్రసంబుల పక్వశాకములును
గలవంటకములుఁ బొంగలిపాయసము నెయ్యి యులిరసంబులుఁ బిస్తనాన వాలు
పం..ధారామృతములు పంధవముఁ బొంద
సమరసహితంబుగా బువ్వమారగించి, వేంక. ౬౯

యుగదినంబాదు సూర్యోదయంబగు వేళ నన్ని చిన్నెల రంగవల్లులను
దిద్దియున్నట్టి వేదికమధ్యభాగమం దగ్నిదేవుని దెచ్చి యుంచి వలుంచ
హాలాస్యపురనాథుఁ డౌపాసనము సల్పి పరదేవి నినుఁ జెట్టవట్టిగొనియు
నంతఃపురంబేగి యందున్న కులదేవతకుఁ బాలికల కర్పితంబు గాను
బూజగావించి త్రైలోక్యపూజితుండు
తిరుగ నేం చేయఁజే పెండ్లియును గునకుని, వేంక. ౭౦

వస్త్రనాగములచేఁ బరఁగుపాపటబొట్టు ఫాలభాగమునందు భాసురముగఁ
దాంటివింపఁగఁ దమ స్త్రీలవంటిముంగురు లుభయపార్శ్వముల నందముకసియాడఁ
దళతళయనుచుఁ బుస్తెకన్నెలను దేటన్నానారయంగ నిష్టస్త్రైన
ముత్తైదువారముల్ ముచ్చటలరఁ గాఁగ బచ్చులకడియాలు వరిఁబ విల్లఁ
గంకణంబులు శైత్రాయంగ శంకరునకు
సెలమితోఁ బాటపాడుచు నలుఁగులిడియు, వేంక. ౭౧

స్త్రీమురంబులనుబోలి బొస్తినకుసుమలు నున్నగమువ్వ కొప్పులతిన్నగను ముడిచి
పట్టుకోకలుగట్టి బంగరుపాలిండ్లపై రాసిందుచాగావి రవికలమరఁ
బొందించి దిండుకుచుబొట్టుఫాలమునందుఁ బొలుపుమీఱఁగ నుంచి పువ్వులును జేమ
కనులకాటుకదిద్ది కమనీయభూషణంబుల నుంచుకొని రయొప్ప ముదితలెల్లఁ
గలిసిపాటలు చదువ శంకరునిచేత
నలుఁగుపెట్టించుకొనుచు నానందమందె, వేంక. ౭౨

జాలువుచ్చెల్లించి (జంగలా) పూఁగఁగట్టి రంగుమీఱిన పట్టురవికలమరఁ
దాడిగి కస్తూరిబొట్టు నిడువాలుఁగనుల కాటుకదిద్ది కొప్పునిండుగ నుపిరులు
ముడిచి బంగారుసొమ్ములు పెట్టి నాగరకము చెలంగఁగ వేశ్యకత్తె..మట
సరససంగీతముల్ జరుపుచు ముసిముసి నగవునవ్వుచునిల్చి నాట్యమాడ

నందముగ డోలికాతల్పమునకేయి
గుజ్జువేలుపు తండ్రితోఁ గొలువునుండి, వేంక. ౭౩

మూఁడవదినమందు మొదటిజామున వేడ్క నగ్ని దేవుని పెండ్లి యరఁగునందు
మధ్యంబుగానుంచి మంత్రయుక్తంబుగాఁ దంత్రాగమములెల్లఁ దప్పకేక
యాజ్యంబుసమిధ లన్నాహుతుల్సాఖ్యనిచ్చించి గ్రహాలు ప్రేక్ష నెంచియెంచి
జ్ఞాపకంబుగ గ్రహజ్ఞము సేయఁగా నె యుల్లాసంబుమీఱఁ గైలాసపతియుఁ
బరమపావని నినుఁ జెట్టవట్టి యపుడు
శ్రేయముగ వేదికను బ్రదక్షిణము రాఁడె, వేంక. ౭౪

పందిళ్ల సేతిదీపములుంచి వెలుఁగంగఁ గోటిభూసురమునుల్ గుమిసియుండి
యొక్కరొక్కరుగాను బక్కఁగాఁ బ్రణవంబు నున్నతధ్వనితోడ నుచ్చరించి
గణుతికెక్కినపదక్రమజటామలునెల్ల సామగానంబులు చదివిచదివి
యక్షతలర్పించ పద్మాకు పెండ్లిపెద్దైనట్టి వాణిజాతాసనుండు
రేయి పాళెన్నసేయింప హోయిమీఱ
నందమొనరంగ వంతివాహనునియొద్ద, వేంక. ౭౫

కమనీయమగు లనేకములు శృంగారించి మహిమతోఁ గళ్యాణమండపంబు
జ్యోతిర్మయముపొంది శోభిల్లఁ బెండ్లివేదికపైని నాల్గవదినము రేయి
నిత్యకల్యాణదేవి నిన్ను నొద్దనునుంచుకొని నాక్షనాథుండు కొమరుమిగుల
నాహానసముష్పల్పి యపుడెవ్వరెఱుఁగక దొంగవేలిమిచేసి దొంగిలించి
తెచ్చి తనయున్నచోటికి వచ్చి హరుఁడు
దక్కెనని సంతసిల్లఁడే తగవుమీఱ, వేంక. ౭౬

కౌతూహలముగ శృంగారించుకొని వేడ్క గోమరుఁ గాయపుత్త్రీలు కొందఱపుడు
నరికట్టిగాఁ జేరి శరీరమొనరంగ నేర్పుచే వారొవ్వరు నెనరుగలిగి
మోహనపాటలు పాడంగఁ జవచిన్న ప్రతిమలదీపముల్ ప్రబలివెలుఁగ
నిరుపక్కబంతులై సురలనుంచుకొని యే భవునితోడఁ బసిండి పళ్లెములను
వసనతో నాగవల్లి బువ్వములుఁ జాల
గారెబూరెలు హితవుగా నారగించి, వేంక. ౭౭

సుదతులెల్లఁ దలంటుశోభనపాటలు పాడంగనపుడు ప్రభాతమందు
మనసు రంజిల్లంగ మంగళస్నానముల్ చల్లఁగాఁ బన్నీటఁ జలిపి వేడ్క

రంగైనపీతాంబరములు రత్నకిరీటవలయాదిభూషణంబులు ధరించి
శంకరుండును బరాశక్తి నీవును గోటిబాలసూర్యులవంటిప్రభలతోడఁ
గనకపీఠంబుపైనుండఁ గమలభవుఁడు
శేషహోమంబు సేయించె శ్రీయనుండ, వేంక. ౬౮

పంచరత్నములచేఁ బంచవర్ణముల ముగ్గులుంచి వేదికపైని మించి మెఱయు
నవమణులొప్పెడిగి స్వర్ణపునాగవల్లికుండలు ప్రతిష్ఠించి యుండఁగను జెలులు
కదిసి పాడఁగ నాగవృపాదులు ముందు నడిపించుకొని వెంటననువహరుఁడు
శ్రీమహేశ్వరి నిన్నుఁ జెట్టవట్టుక నీకు సుందరాకారంబుఁ జూచి చూచి
యాత్మనుప్పొంగుచును బెండ్లియాడఁగనుగోర
సురలు చూడఁగ ముత్యాలు చుట్టిరాఁడె, వేంక. ౬౯

అవని రథంబు చంద్రాదిత్యులును గండ్లు చతురాగమంబు లశ్వములు గాను
బ్రహ్మసారథి మేరుపర్వతంబు శరాసనంబు నాగేంద్రుండు నారిగాను
నక్షత్రతూణీరంబు హరియు బాణముగాను గల్పించుకొని భయంకరములైన
త్రిపురంబులను గాల్చి త్రిజగంబు లేలు ధూర్జటి నాగవల్లి ముప్పటి ధరించి
గట్టురాయనిపుత్రిక గళమునందు, నీలమణిధారణము చేసినంత సభను, వేం.

అరవిందపాదంబు లందియల్ గలుగల్లు మనుచు మ్రోయఁగ రాజహంసనడల
లలితనో నీవు కళ్యాణవేదికఁ జుట్టి యపుడు దక్షిణభాగమందు వచ్చి
నిలిచియుప్పటమీఁద నసరుగాఁ బువ్వుగొనుచు ముత్తుల పెండ్లికొమరునాడు
నుప్పు లిరుఁగుని త్తుఁబప్పు లిరుఁగవాకు నీమఁ డీమనఁగా నమహేశ్వరుండు
సురలుపుష్పుబుదినఁగమూసూపగజము, కోటివరహాలబనికట్టెమెట్టెగాను, వేం.

ప్రతిదినంబును బిల్వపత్రంబు లర్పించి భక్తి చేసినముఖ్యభక్తులకును
నభయంబులొసఁగెడు హరుఁడు వేదికఁజుట్టివచ్చి యుత్తరదిక్కు నంకనిలిచి
గుణభూషణీ పెండ్లికూఁతురా విను నాదు పల్కు వినుచుఁ దీసి యుప్పొంకె నని
నిత్తువా యనఁగా నచిత్తాబ్జ మలరి యానందవర్ధమున సభాసమ్మతిగను
నవనిమెఱుఁగంగ నిపుడు నాలవదగజము
అయిదుకోటులవరహాల టనుచుఁ బలికె, వేంక. ౭౨

గుఱుతైనముత్యాల గొప్పలందపుఁగిరీటములు మెండుగ భూషణములొసంగి
బంగరు కుసుమము ల్పారిజాతములు పాదముల నర్పించి వందనము చేసి
దేవాది దేవతల్ దేశాధినాథు లందఱు లెక్కలేని పీతాంబరములు

కట్టువస్త్రంబులు పట్టుకోకలు గట్టి వరహాలు అవిశె లీవంతు పవుసు
తెచ్చి చదివింపరా పెండ్లి తిన్నెమీఁద
శ్రీమహేశునియొద్ద వేంచేసి యుండు, వేంక. ౮౩
విప్రవర్యులను రావించి పీఁటల నుంచి గంధంబు మైనిండఁగా నలంది
జట్టు నిండుగఁ బూలు చుట్టించి మెడను హారములు వేయించి వారలకు నెల్ల
ద్రవ్యంబు తెప్పించి దక్షిణ లిప్పించి ధారాళముగ శూలధారి యపుడు
పద్మహస్తములచే ఫలదానములు సేయఁగాను జాంబూనదకంకణములు
రవలి తెలఁగంగ మృదుల కరంబు నొంది
చామకలశోదకముతోను ధారవోసి, వేంక. ౮౪
సర్వభద్రమునైన శంభుతోఁ గూడఁ బచ్చలప్రకోష్ఠమంచమున నుండి
నేర్పుగాఁ గూరాను సీరాను నిలిపి కుప్పాంగి తాంబూలము లున్నగతిగను
అరగించెనీవేళ నీరజనాభుండు బ్రహ్మాదిసురలు దంపతులుగాను
వచ్చి ముంగల నిల్చి మెచ్చి దీవించి సేసలు శిరంబున నుంచి సరసముగను
వరుసగా నుండఁగను వారివారి కపుడు
పాద్యార్ఘ్యంబు లిప్పించి ప్రమదమార, వేంక. ౮౫
మోద మొందుచు నేఁటి మొదలుగా మున్నూట యఱువది వ్రతములు నాచరింప
నాకాపతీయమీ నాప్రాణనాయకా యనుచు సుందరమూర్తి నడుగఁగోనఁగ
నోముకు కేనడు విని నోముకొప్పని వచ్చి దాతల్లి శారదాంబ కపుడు
బ్రాహ్మణస్త్రీలకుఁ బసుపువగ్గీడి భూషణము లలంకరించి పయము పొందు
నొసటఁ గుంకుమతిలకంబు పొసఁగదిద్ది
యుంబ కరముల మూసివాయనము లొసఁగి, వేంక. ౮౬
కోటిధేనువులును గోటి కుంజరహయంబులుఁ గోకలును దివ్యభూషణములు
ధనరాశి పసిఁడిబిందెలు వస్త్రములు దీపకంబము లున్నరుకలశములును
వకరంజ వర్లెన్ను లాందోళికలు శయ్య మేల్పట్టు తలగడల్ పెత్తడింపు
అద్దాల ప్రచ్ఛాయలు దానుదివ్య చిత్తలను వ్రాసయుఁ గుంకుమభరణి
నలపినంతను నుసుగరల్ అగరుకేశ
దొసఁగి తవుచేత దేవి నిన్నొప్పగించె, వేంక. ౮౭
జలకము లప్పిటఁ జలిపి హేమ్మైనకోకలుగట్టి భూషణంబులు ధరించి
పుణ్యాహవాచనంబును వసంతము పంచపాలికల్ యుఱఁగుకంబులపూజ

పాటించి హాలాస్యపతియు నీశ్వరి నీవుఁ గంకణంబులు వీడ్చి పొంకముగను
నుభయపార్శ్వములబంధులనుంచుకొనిజగల్వాగపాయసాన్నంబువ్యంజనములు
సహితముగ నారగింపైన సమయ మెంతేఁగి
కాంత లడపంబు పట్టరే ఘనలతాంగులు, వేంక. ౮౮

భవసమేతముగ శాంభవి నీవు వేడ్కగా నుత్సాహములు మించి యొకరికొకరు
సరససల్లాపము ల్బలుకుకొంచును వసంతము లాడఁగాని సుందరులు వచ్చి
యిసుకంకఁజెయిలాగు లీయ దంతాందోళికములవేంచి శ్రీకరము చాలఁగ
వెనలి సాయంత్రంబు నవనాటకములతో వాద్యఘోషము లొప్పనైను కరిగి
పాలికల నోలలాడింపవే లతాంగి
మణులతోడను గంకణాస్వనము మెసఁగ, వేంక. ౮౯

శంఖకాహళవేణు ఝుర్ఝురపటహ మర్దళభేరికాదివాద్యములు మ్రోయ
దిశలందు వెయివేలదీవట్లు పగలువత్తులు పట్టపగలుగ వెలుఁగ నెదుట
వింతవింతలు బాణవిద్యలుసేయఁగ వెంట విప్రోత్తముల్ వేదములను
బఠియింప హాలాస్యపతి యుతంబుగ వరమదగజంబును నెక్కి మధుర యేగ
మాడవీథుల నూరేగ మగువ లపుడు
నింటింటికి హారతు లెత్తఁగాను, వేంక. ౯౦

పసిఁడిగిన్నెలఁ బోలు పాలిండ్లు కాంతులు రవికమాటలు దూసి రాణమెఱయ
మోముఁదమ్ములనవ్వ మొలవంగ నెరసిటు చెందఁబొమ్మొటకొంగు చెక్కుకొనుచు
విటకాంత్రఁ గడకంట వీక్షించి సన్నసంజ్ఞల నేలుకొనుదాసిజనము మ్రోలఁ
గాంభోజి సావేరి కల్యాణి సురటి భైరవి తోడి నవరోజు రాగములును
బాడుచును నాటకములాడ భవునితోను
దివ్యకరి డిగ్గి నగరి కేతెంచపుడు, వేంక. ౯౧

జలజాక్షులిద్దఱు జంటపట్టుక వచ్చి పల్లవంబులవంటి పాదములను
బన్నీటఁ గడిగి పుష్పంబు లర్చనచేసి ముత్తెలహారతు లెత్తఁగాని
చెలికత్తె లిరువంకఁ జెయిలాగులీయఁ జామరము వేయంగఁ దెమ్మెరలు వీవ
వచ్చి పీఁటలనుండి వరఫలదానంబు లతులభూదేవదేవతల కిచ్చి
పడుకటింటను వేంచేసి పర్యంకమునను
హరునితోఁ గూడఁ బాలన్నమారగింప, వేంక. ౯౨

దంతంపు ద్వారబంధము కెంపుగంధపట్యలు* కాంచనపుఁగవాటంబు లలర
మేలైనముత్యాల మేల్కట్టు కమనీయతరహంసతూలికాతల్పమునను
నలువంక దర్పణంబులు చిత్రరపుబంతిగలకుడ్యముల గవాక్షంబులలరఁ
గరదీపములతోడఁ గనక ప్రతిమలొప్ప విద్రుమ స్తంభము లింతలలరఁ
గల్పితము నైన కేళికాగ్రహమునందు
విరులు మెండుగఁ జోడించి వేడ్క సెలఁగ, వేంక. ౯౩

నిలువుటద్దంబులు నలువంక వెలుఁగంగఁ బొంపుగాఁ జెక్కడంపులనుబోలి
మెఱసెడుముత్యాలమేల్కట్టు పఱుపుపాల్కడలి వంకకును సాటి
కంపింప రజతపంకజము రాజిల్లఁగఁ బసిఁడికుడ్యముల వలెను
బంకజరాగము ల్భాసిల్లఁగను గవాక్షుల మందమారుతఁబులు జనింప
నగరుధూపంబువాసితం బగుచుమెలఁగు
మహితశృంగారకేళికామందిరమున, వేంక, ౯౪

మెఱుఁగు పూరెపుటంపు మెత్తలో విలసిల్లు మల్లెపువ్వులు వింత లెల్లఁగలిగి
కలమఱఁపని పట్టుతలగడల్ శోభిల్లఁ జారుతరం బైన శయ్య మీఁద
సకలలోకములందు సరిలేని సౌందర్యశాలివై తగు పరాశక్తి నీవు
శితికంఠు నెడనుండ శిరమునందలిసేస లిడి దేవ దంపతు లెల్ల నిలిచి
యతిశయంబుగ నినుఁ జూచి యధికభక్తి
నెదుటపానుపువీడెంబు లెత్తుకొనరె, వేంక. ౯౫

భక్ష్యంబులను బాలుఁ బ న్నారగించి కప్పురపు వీడ్యంబు లింపుగను జేసి
వలపు మీఱఁ గదంబవననాయకునిసమేతముగఁ దానటకిసోదములఁజెంది
నిదిరించి మేల్కొని యుదయకాలమునందుఁ బడుకయింటను లేచిబయలుమెఱసి
జలకంబులాడి చందనవస్త్రభూషణంబులు దాల్చి గద్దెపైఁ గొలువునుండి
సురలుగొల్వంగ మధురలో సుస్థిరముగ
సకలసామ్రాజ్యములు గల్గి హరునితోడ, వేంక. ౯౬

పట్టణంబును మంటపములెల్ల దేవాలయంబు శృంగారించి యువని చెలఁగ
చాటించి చైత్రమాసమ్మునందలి శుక్లపక్షకృత్తికనాఁడు ప్రజలు చూడ
నుత్సాహముగనంబు లుత్సవంబుఁ దొడంగి ధవళపర్వుని గల్పతరువు క్రింద

*పట్టెలవు పట్యలు, చేలోకచో, కింజెలవు బిందెలు, గృహమునకు గ్రహము కవి వాడెను.

ఇన్ని, ఎన్ని, కొన్ని, పెక్కు, పలు, ఆ, ఈ, ఏ, నీ, నా, మన, తా, ఒక్క, రెండు, మూఁడు, నాలుగు, ఐదు, ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది.)

తదన్తాః-(పదునొక, ఇరువది, ముప్పది, నలువది, ఏఁబది-ఇరువదిద్వింశతిః-పందొమ్మిది రేకోనవింశతిః- పంద్రెం డుద్వాదశ-అమహాతిపన్నిదః, "పంద్రెండేఁడులుసిగతింజనఁగ"-ఉ.హరి వంశ.)

పూరణో: పొన్నః

పిచుకిప్రథమాః క్త్వాపిధాతునా బహుళం సమస్యన్తే-(మిట్టిపాటు, అదిరిపాటు, అదరఁబ్రేల, తిరుగఁబోఁత, సిగ్గుపాటు, నగుఁబాటు.)

నాఽపి విక్రృతా వవ్యయీభావః

బహుప్రీహా నన్నః టుష్టిర్

చూలోరిః

విలోప్తుక్

తికస్తచ్ఛబ్దోఽను త్తరపదే క్త్వస్థవా

త్రికాద్బహుళమ్

త్రినమేభ్యో బహుళమ్

సమానాధికరణే పంటిర్నిత్యమ్

మోర్నిక్

పూర్వప క్షే క్షధారయే

టిర్వా నసంయోగలోప్యనామ్- "కలికి జక్కవచంటి యూ కలువకంటి"- ఘటికాచల. అత్రపన్నుశబ్దవ్యాపి సమాసత్వి ర్లక్ష్యతే-

కులుచ, చిఱుత, నడుమ, టి నిడువానాం టేర్వాలోపః- కులుహూవు, కుఱునహూవు, చిట్టుములు, కుట్టారికలు.

త్రికా దసంయుక్తస్య బహుళ మరోష్మణః

అచ్ఛోటల నిత్యత్ర నలోపః

ఓత ఇతి తపరకరణాత్

హ్రాస్వతః స్థానాథ్థా చ్ఛోటః హ్రాస్వస్యాత్ వా త్రిసంఖ్యార్థతః

కేవగల్వాది రేకవచనమ్

సేపు వతిభ్యాం నిత్యం సమాసః

సమిశ్రస్య

తోఁబుటాద్వయః

నిశ్శాదయో యథోపదిష్టమ్

*	*	*

—। అతిరిక్తికా: ।—

త్వార్థేతపట్

తికం చిన్నాదిభ్యో బహుళమ్

జేర్వాదే రిమిః

పల్లాదయో గుణవచనాని

అతో గుణా న్నః

మోర్ఖః

మగాదిభ్యష్టిమగాదయః

అగ్గలాదిభ్య ఇకః

అఃమరాంభ్యః స్వార్థే

చిఱుతాదిభ్య ఉకః

ముండోరటః

ఉత్తోర్ణికే- (సూత్రమిదం స్థానాంతరే యోజ్యమ్)

అర్థకృత్యర్థే జాలాదిభ్యః- (జాలరి. చోరవ, చదువు, చొప్ప, జూదము, టక్కు, టెక్కు, తగవు, తఱుగు, తీర్పు, తెంపు, తెరువు, తెగువ, దోఁపు, నేరుపు, పాటము, మలకము, ప్రూజ, లావు, సిగ్గు, సూస, సుంకము, వేఁట

ఓయారాదిభ్యః ఇః

వేసకాదిభ్యః కామ్పంసి

స్త్రియాం కత్తియః

బహువచనా దాఁడిః

అప్పంసి

ఈష్వమ్మికాదిభ్యః

చెంచెత మాలెత ఇత్యనయోః కేవలత్వమ్

సర్వత్ర తాచ్ఛీల్యే మంటాదిభ్యో మారిః

పార్వాదిభ్యః పోతుః

పగాత్తు ప్పంసి

స్త్రియాం కులాత్తిః

బిండత గుబ్బెత ముట్టెత బిటే యువతి రజస్వలాః

ఏతత్త్వం తవర్ణకే క్వాపి దృశ్యతే

మతుపో వ్యతిరేకే కుత్రచి దిఁడిః

కాప్తుత్రాపి తద్యకసంజ్ఞాయాం దృశ్యతే

అందాదిభ్యః కాన్తత్తి రొార్థః

తాపాస్థేపి దృశ్యతే

అన్యే మతుబర్థాదయః ప్రయోగతో వేద్యాః

త్రేః ప్రకారే టుచ్

తద్వతి టిచ్

పుదు చ్చాల్

తకోః పడిః- (కొంతపడి, ఒకపడి, కొంతసే పని యర్థము)

తత్రాదిభ్యో వడిః-

కోత్రికాభ్యాం సంఖ్యాపరిమాణయో ర్లిచ్యతా

ఏఁడు పరిమితా వేక శ్వే

ఏఁడ్లా శేర్లోపః

ఇయస్య (గిన్నెఁడు, దోన్నెఁడు)

ఒప్పిదము, క్రొవ్విదము, బెట్టిదము, పెల్లిదము, ఎల్లిదము, మగంటిమి. ఒజ్జస్యనక్, ఒజ్జనము. కోటరము, కోదణికము, కోదండ్రము, కోమలికము, చెలికారము, పేదటిమి, మగతనము, వెలుక, వెలరు, వేంత్రము, వెల్లిదము. వల్లంగేరమ్, వల్లంగము. పేర్వాదేటిమిః, పేటిమి, చెలిమి, కడిమి, పోఁడిమి, వాఁడిమి, వేఁడిమి, మేలిమి, పటిమి, ప్రౌఢిమి, మినిమి. వ్యతిరేకే కుతశ్చిదిఁడిః, ముక్కిఁడి, వాలిఁడి, వెరవిఁడి, సిగ్గిఁడి. చప్పిఁడిసాధ్వకే. సందోరడిః. వ్యతిరేకే ఇతివర్తతే- సఁదడి. మందాస్త్రందురాయాం, మంధపి, వెల్లడి ప్రభృతయః. పోతుః, ఓండిపోతు, వదరుఁబోతు, ఓడుఁబోతు, పాటుఁబోతు, దొరపోతు, జేరపోతు,

మూలుఁగుఁబోతు, కల్లుఁబోతు, కువ్వాదపోతు, తూఁగుఁబోతు, త్రుళ్లుఁబోతు, త్రాగుఁబోతు, కడిపోతు. చిఱుతాదిభ్యఉకః స్యాత్స్త్రీ, చిఱుతుక. నాతి, నెలఁతి, పడఁతి, మకఁతి, పొలఁతి, కొలఁత, నిష్ఠ, కెలఁది.

పెంఢేరము పెండెరము

ఉబ్బాదే రరక్-ఉబ్బరము, ఇంటరము, చాపురము, దాపరము, ఉల్లరము, పోతరము, ముక్కరము, ఒంటరము, పులసరము, టెక్కరము, మల్లరము, పోమరము, కట్టరము, పులకరము, పోసరము.

మూఁపోరంపకూటే ఒరక్ వా

కాఁపోగ్రామ్యస్త్రీ

ఇయస్యాపి తద్ధితే లోపః, కొండీఁడు, మల్లీఁడు, పాలీఁడు.

అచోరః- ఓర్పరి, ఓర్పు

సంస్కృతప దపదంతస్య స్త్రీప్రత్యయః

అదంతస్య సంస్కృతసమస్య భేదకస్యాలుర్వా ను ప్రయుజ్యతే మహాత్మ్యమ్

నిత్య మగ న్తస్య

ద్విగా రూమూప్రాప్తః- ఇత్తము, ముత్తము.

ఎనమతొమ్మ దోమపర్యూమా- ఎనుమందుము, తొమ్మందుము

నా ౮ ఖండః

పదే కైర్గోపశ్చ-పందుము

తృతీయా పంచమీ సప్తమీనా మక్తరి ద్వితీయా

ఉత ఏకార్థాత్స్యాత్స్యా సేవః- సమానాధికరణే ఉత్తరపదే

ఉతః స్త్రీపమస్య పుంపుంసో ప్లక్ కశ్చేష్వద్వంద్వే నిత్యమ్

ఘః పతా

ప్రాఁతాదేస్తుప్తాంగస్య పరుషేషు

ఉత స్పృ ప్తమ్యా అలిక్

అత స్చేత తోడ వలనానా మిః (అకారాన్తానాం చేతతోడ వలనానామిత్వం స్యాత్పనూసే)

తః కిమ్, చేతో ఇత్యనయో ర్వాభూత్.

పదే రనుత్తరపదస్య సంఖ్యాయామురుక్

హాల్యః

గత్యర్థాకర్మక శ్లిషశీఙ్ స్థాసవసజనరుహ జీర్యతిభ్యశ్చ- ఏభ్యః కర్తరి క్తః స్యాత్

భావకర్మణోశ్చ

క్తోధికరణేచ ధ్రౌవ్యగతిప్రత్యవసానార్థేభ్యః- ఏభ్యో అధికరణే క్తః స్యాత్ - చాద్యథాప్రాప్తమ్

"ముకున్దస్యాసిత మిద మిదం యాత్యం రమాపతేః। భుక్త మేత దనన్తస్య పూ్యాదు గోభ్యా ద్విదృశవః"

ధ్రౌవ్యే స్థైర్య మిత్యర్థః (స్థితిః)

శీతః క్తః (శీతో ధాతో ర్వర్తమానే క్తః స్యాత్)

మతిబుద్ధిపూజార్థేభ్యశ్చ- (మతిరిహేచ్ఛా) ఏభ్యో వర్తమానే క్తః స్యాత్ - రాజ్ఞాంమతః ఇష్టస్సైరిమ్యమాణ ఇత్యర్థః చకారో౽నుక్త సముచ్చయార్థః)

నపుంసకే భావేక్తః-(క్లీబత్వ విశిష్టే భావేకాలసామాన్యే క్తః స్యాత్ - జల్పితం- శయితం, హసితమ్)

క్తస్య చ వర్తమానే- వర్తమానార్థ
కస్య క్తస్య యోగే షష్ఠీస్యాత్
పలోకేతి నిషేధ స్యాపవాదః- రా
జ్ఞాం మతో బుద్ధః పూజితో వా)
అకర్తరి తృతీయాపంచమ్యార్షః
నావర్త్యాన్నక్తరూప్యాద్వితీయా
అలఘు స్వరూపపదే ద్విరుక్తిః
అనన్యాభిధానే పూర్వాకృత్యభిహితవ
త్రా
తృష్ణార్థే చీను
తయోర్లుక్
వ్యతిరేకే నిః
క్తవదర్థేవః
కర్త్రర్థే ధాతుసంబంధే చును
ఉనోష్ణస్యత్ర
భావిని కలతిః
చేరట్టిర్వాను ప్రయుజ్యతే
నిత్యం తచ్ఛబ్దస్యపి
ఉత్తరపదే తస్యలోపః
తృకర్తృత్వచ్ఛిలాదిషు
జిః కర్తృవదస్యస్య ప్రాధాన్యే విశేష
ణమ్
లఘ్వక్షర పూర్వాదీనామారత్
బహుళమ్
సమానః-(అచ్చసంస్కృతసమాలువా(త్రి
యాంసమానాధికరణే)ఇలుటాలు=
గృహిణి; వరాలు=యూత.
అన్యత్ర చపి దృశ్యతే
జీతో విశేష్యేణ
త్రికముకౌ విభాషా
త్రిసమః

మాఁగజాది షష్ఠీబిందులోపః- మాఁగ
ద, మాఁదిరొము క్క గద; తేఁగద
మాన్నపతి- (నాఁడేని, నాస్లి, లేచి,
లేస్లి)
వేసవి, వేసంగి, పొదుగు, పొదువు
పతతే పదః ప్రాకృతికః
తకారాహ్యక్షేన్నితి ప్రయోగతో వేద్య
ఇతి సూత్రమపనీయ తస్యస్థానే-
సంజేఁబు గావ్విదయ ఇతి వక్తవ్యమ్.
(సంజెఁగు, సంగోరు, పందొమ్మిది,
తొంబది, పెందొవ, వేఁబోక)
సర్వత్ర సిద్ధస్య సంయోగే నిత్యమ్-
(సార్వత్రికస్య సిద్ధస్య ఖండస్య సం
యోగే పరే నిత్యం పూర్ణబిందు
స్స్యాత్ - (లాఁడి,లాంఘ్లు; పనఁటి ప
పంట్లు; పేఁడు పండ్లు; తేఁటి తేంట్లు.
సర్వత్రేతికిమ్. పదేష్వాతాన్యత్ర ఇత్య
నేన బాధో మాభూదితి. సిద్ధస్యకిమ్.
పచ్చఁ గ్రక్కాలు, రాఁగాఁ గ్రమ్మఱ
ఇత్యత్రాపి స్యాదితి. చెనఁటి, పనఁటి
అరఁటి, అనఁటి, పరఁటి, లాఁడి,
కొనఁటి, పేఁడు, తోఁడి, తేఁటి,
జోఁటి, జోఁడి, వాఁడి, వేఁడి,
పోఁడి, కాఁడి, దోఁటి, గోఁటి,
దాఁటు-)
ఋగత త్రిస్థానేయే
ఉరఃసంస్కృతసమస్య
నెలస్య వగాది ష్వంగలోపః
పరస్యద్వేచ హాలః
నింషోర్వాకాదిషు-(నివ్వాలు, నివ్వాలుఁ
గు, నిప్పుస్తు, నిప్పచ్చరము)

కృతోల్లోప స్తనాదిభ్యః కపానాంతు గణామతాః- చన్లవ, కన్లవ, చన్గ్లొండలు. అస్య ద్రుతత్వాభావా న్నానుస్వారః

కువర్ణ గోయుతో యినా కయిత్యుదీరితో బుధైః- అఖ్ణావత్సస్మకః, తథాన హీయ్యతే వకా.

కర్తృ-

చేయుచున్నవాఁడు- కుర్వన్
చేయఁగలవాఁడు- కరిష్యన్
చేసినవాఁడు- కృతవాన్
చేసెడువాఁడు, చేసెడివాఁడు, చేయువాఁడు } కర్తా

కర్మ-

చేయఁబడుచున్నవాఁడు- క్రియమాణః.
చేయఁబడఁగలవాఁడు- కరిష్యమాణః
చేయఁబడినవాఁడు- కృతః
చేయఁబడెడువాఁడు, చేయఁబడెడివాఁడు, చేయఁబడువాఁడు } అక్రియః

కాలుజాఱి పడినాఁడు- (తద్భావే తత్సమవేతస్య భావః)

తత్క్రియాయాం తత్సమవేతస్య- క్రియావిశేషణం భవతి. కాలుజాఱి పడినవాఁడు- అత్ర తత్క్రియా పతనం, తత్సమవేతః పాదః, తత్క్రియా తు స్ఖలనం- స్ఖలనస్య పతనం ప్రతి విశేషణత్వ మనేనాతిదిశ్యతే- ఏతేన ద్వయోః క్రియయోః సమానకర్తృకత్వ మాయాతమ్. పతనం ప్రతి స్ఖలనస్య హేతుత్వేన పూర్వకాలికత్వం సమానకర్తృకతా చేతి. తస్మాత్కాలానా మక్రమోగ ఇతి బోధ్యమ్.

తదీయస్య క్రియాయాం తస్య తథావృత్తి ర్యస్య క్రియాయాం వర్తమానోఽపి తస్యప్రాధాన్యే కర్తురివ విశేషణం భవతి.

అసౌ కర్తృథా- తత్సంబంధినః క్రియాయా మసౌ కర్తృర్భవతి- హరి కరుణానిలయుఁడు. వాఁడు ధనము లేఁడు.

అత్ర కర్తృగతో భావో ధాతునా సముదీర్యతే। యోఽసౌ కర్మగతో భావః కర్మ స్తే నాభిధీయతే.

ధాతుత్వ వివక్షాయాం క్త్వాపి సుప ఇంచుక్

భయాదేః పతిః

పతౌ పూర్ణబిందులోపో బహుళమ్

సుఖాదేర్వా

చిగుర్వాదేర్బుక్

నిద్రాదేః పోవ్రః- నిద్రపోవు, నిద్రించు, మోసపోవు.

సర్వం లక్షణం చిన్నయసూరీయాణి సూత్రాణి సుముఖాద్యష్టమ్.

ఆంధ్రశబ్దానుశాసనము.

సంజ్ఞాపరిచ్ఛేదము.

సిద్ధి ర్లోకంబువలన గ్రాహ్యంబు
శాసనం బీయది విక్రియదర్శనంబు
సంస్కృతప్రాకృతంబులు ప్రకృతులు
ఈయది వికృతి
ఆద్య ప్రకృతికి వర్ణంబు లేంబది
ద్వితీయంబునకు ఋగ్వ ప్లుతమబఙాశవ లు త్రిక్షనగు
ఇట ముప్పది యాఱు
ఋగ్విసర్గసర్గయు ఙఞ శషలు సమయోగంబునం గలియు
హ్రస్వవక్ర ఖండబిందు దంత్యచజ లనాద్యంబులు
అచ్చులు ప్రాణంబులు
ఎఏఒఓలు వక్రంబులు
ఐఔలు వక్రతమంబులు
హల్లులు ప్రాణులు
కచటతపలు పరుషములు
గజడదబలు సరళంబులు
లాంతిహల్లులు స్థిరంబులు
నకారంబు ద్రుతంబు
ఋౠవర్ణంబులు రలతుల్యంబులు
ప్రాసంబున బహుళంబు
వళిం బడాదితుల్యంబులు
పాదంబునం దాద్యక్షరంబు వళి
రెండవయది ప్రాసంబు
లగగలంబులు వహంబులు
పవాదిహల్లునకుం ద్విరుక్త హల్యోగంబులేదు
సహలు సూర్యులు
సలసగసలధరత లింద్రులు
వాదులు గణంబులు
ప్రత్యయంబు వర్ణకంబు
అగ్వాదులును ధాతువులు
ఇఈఎఏలం గూడిన చవలు తాలవ్యంబులు
పెఱలు దంత్యంబులు
పదాదిస్వరయోగంబునం దొంటియ ట్లొండె నగు
ఇవి యొండొంటికి సవర్ణంబు లగు
వికృతిని హల్లుక్రింద లాంతిహల్లు గలుగదు
ఢాకు లకారం బగు
కగచతపమవలు
నకారంబునకు
రలలకు జకారంబును
సరలకుం దుదివానికి సర్వంబునగు
హల్లులకెల్లం ద్విరయగు
చణరలలకు లేదు
టాకు సల లగు
తకారంబు సాకగు
హాకు సర్వంబులేదు
ఉగ్మలి ముత్య మక్షి క్షై ఫు కాయ్వ చెయ్వ చెర్లు చెత్తులు చెత్తము

ఓష్ఠ్యస్వరాంతవకారంబును ణయుళలు
ను బడాదిని లేవు
క్రియలంద్రి క్ర యా కేత్వంబు లేదు
శామెత్త పమ్మెద పయ్యెద
ఊయేల యేత్వంబునకు హ్రస్వం బత్వం
బాత్వం బొండె నగు
ఉయేల యుయాల
అంతస్థములు లఘువు లలఘువు లని
ద్వివిధంబు
యవలలు ప్రకృతులయందు స్థితము.
(వ్యాకర మిత్యస్య దేశ్యత్వా న్న హరి
గణనా)
రెండు రేఫంబును
అచ్చుమీఁదియచ్చు యశ్రుతియగు,నది
యాద్యలు లఘువండ్రు
లఘ్వలఘువులకు విరోధంబు లేదు
రేఫంబులకు నిత్యంబు
బిందువు సిద్ధంబు సాధ్యంబును బూర్ణ
ఖండ భేదంబువలన ద్వివిధంబు
హ్రస్వంబునకు మీఁద ఖండంబునకుఁ
బూర్ణం బొండె నగు
ఇఁకాదులందు
ప్రథమంబునందు నిత్యంబు
ద్రుతంబునకు లోపఖండంబులుగలుగవు
చాఁపునకు సాధ్యంబు ఖండంబగు
శత్రు బిందుపూర్వం బగు
స్థిరంబు గాదు
దుట్టు పూర్ణపూర్వంబగు
కర్ణశబ్దంబు చేసస్వరంబునకు గ్రహణంబు
పరంబగుచో నా రా నాఁబడు
పదంబు నాంతంబు ద్రుతప్రకృతికము
అన్యంబు కళ
అవ్యయ సుప్తిఙ్లిం దనుకరణంబు ద్రి
క్షం ప్రయోగింపఁ జనదు
తే నమః పదంబులు దండకావసానం
బునం జూపట్టెడు
భవదాదులకును బుద్రేఫాంతపదంబుల
కిందుఁ జోరంగలుగదు
ఈయవి తత్సమంబు తద్భవంబు దేశ్యం
బు గ్రామ్యంబు నని చతుర్విధంబు
విభ క్తివికృతంబు ప్రకృతిద్వయంబు
తత్సమంబు వికృతంబు తద్భవంబు
ప్రవాహసిద్ధంబు దేశ్యంబు
విరుద్ధంబు గ్రామ్యంబు
పదంబు వ్యవహార ప్రసిద్ధంబ యుండుఁ
బ్రవ్యాహార్యంబు
దోషరహితంబున క ప్రయు క్తత్వదోషం
బు లేదని యధర్వణాచార్యులండ్రు.

ఇది పరవస్తు చిన్నయసూరివిరచితంబైన యాంధ్రశబ్దానుశాసనంబునందు

సంజ్ఞా పరిచ్ఛేదము.

సంధిపరిచ్ఛేదము.

ఉత్వంబున కచ్చురా సంధియగు
అనాదివిధ క్త్వర్థమానచువర్ణంబుల బహుళంబు
కిమాదులయం దిత్వంబునకు
క్రియాపదతద్దాదికి షష్ఠులందు
మధ్యమపురుషంబునందు నిత్యంబు
అత్వంబునకు బహుళంబు
ఇతోర్థంబులందు
తదర్థవలోపంబున నిత్యంబు
అచ్చునకా మ్రేడితంబునం బ్రాయికంబు
అకు రా
మానార్థకంబునం దెకురా నిత్యంబు
లిలోపంబగు
అనుకరణంబున హల్లునకు ద్విత్వంబగు
చాఁపునీఁద బహుళంబు
అహమాదులయు
విసర్గంబునకు లోపంబగు
నమోత్వంబున కోత్వంబొండెనగు
కుఱు చిఱు కఱు నిడుదలయుపథకు ద్విటకారాదినిత్యంబు
నిడునకు రాడులు రానగు
హల్లద్విగఁబున కన్యతరసవర్ణంబునకు హల్లునకు లుక్కగు
ద్విసులయుపథకు బహుళంబు
అలఘులకారంబుమీఁదిలువర్ణంబునకు
సీలుఁగు ప్రభృతులం బోలిహల్లునకు
పుక్కిలింపు ప్రభృతుల సంయుక్తంబునం దన్యతరంబునకు
అక్కటాదులకు
పతత్స్వర్థపకారంబునకు ముమ్ములు రా
పదమధ్యంబునలదరలయుత్వంబునకు
అబ్బురాదులందు
చిదుపపాదులదకారంబు పైదానికగు, యుక్తపూర్వంబు గురువుగాదు
టవర్ణంబునకు కొలుకొంటులురా
లాఁతులు లాఁతికి నొకానొకచోఁ జాడనయ్యెడు
అదంతధాతుజభేదక లాగమంబులపయి వుట్టునకు
అదియపులయుత్వంబునకు వృత్తియందు
అంతాదుల తవర్ణంబున కవథివాచిరా నొండె
ఏనియుత్వంబునకు
మధ్యమంబుమువర్ణంబునకు
అచ్చురాఁగలుగదు
అంతట నామ్రేడితంబురా నొండె ముమ్మునకు
ఇంచుకాదుల తుదియక్షరంబునకు
ఔపవిభక్తికంబులనుప్వనకు
లాఁతులకుఁ గొండొకచోఁ గానంబడియెడు (వగలాఁడు)
రావు ప్రభృతులం బోలియక్షరంబు పైయంశంబునకు నిత్యంబు
కడాదుల ద్విటకారాదియం దంతంబు ధ్వన్యర్థంబునందగు
అందదుకు ప్రభృతులు యథోక్తంబుగ గ్రాహ్యంబులు
తద్ధర్మభేదకంబునకు మీఁదం గలుగదు

—(7) మదనమంజరికథ—

క. మను జేశ్వర శుద్ధపటుం, డనురజకుం డొకఁడు మోహనాకార మహీ
జనవినుతను మదనమంజరి, యనియెడివరపుత్త్రిఁ గనియె నంబవరమునన్. ౪౭

వ. అన్నారీమణిమోహనాకారంబు గనుంగొని ధవళుం డనురజకుండు మనో
భవాధీనమానసుం డైన వానిజనకుం జెలంగి దాని జననీజనకుల నొడం
బఱిచి యుక్తస్వం దనతనూజునకు వివాహంబు గావించుకొని పురంబునకుం
దోకొని పోయిన. ౪౮

క. ధవళుండును వేడుక నా, ధవళాంశుముఖిన్ స్వనాత్మ ధవళాంబుజచా
రువిలోచనఁ బొంది మనో, భవసౌఖ్యము నొందుచుండెఁ బాయని పేర్మిన్.

ఉ. అంతట నొక్కనాఁడు దనయల్లుని గూఁతును దోడి తేర న
త్యంతముదం బెలర్పఁగ నిజాత్మజు శుద్ధపటుండు పంపఁగా
నెంతయుఁ బ్రీతి వాఁ డరిగి యిద్దఱుఁ దోడ్కొని యేగుదెంచుచో
సంతతశోభితం బయిన చండికగేహము పొంత నప్పుడున్. ౪౯

క. ధవళుండు దనమఱందిని, ధవళేక్షణ నచట డించి తానొకఁడుఁ బ్రభా
ధవళ మగు భద్రకాళీ, భవనంబున కరిగి యధికభక్తియుతుండై. ౫౦

క. తను విధి కనుఁ బ్రేరేపఁగ, మును మ్రొక్కితి నని కఠారమునఁ దనగళమున్
దునుముకొని తల యుమాపద, వనజంబులమీఁద నిలిపి వ్రాలె ధరిత్రిన్.

వ. అత్తెఱం గెఱుంగక యెంతయుం బడ నెదురుచూచి వానిమఱంది దేవిమంది
రంబున కరిగి యాచందం బైనయతనిం గనుంగొని దుఃఖంబునం దల్లడిల్లి
నాకు వీనితోడిద లోకంబుగాక యని శిరంబు ద్రెంచుకొని తానును
గూలిన. ౫౨

క. కడుఁ దడవుక యున్నత్తఱిఁ, దన మగఁడును మఱిదియును దనుకఁగ వెసన
గ్గుడిలోని కరిగి యువతియుఁ, బడినవిధముఁ జూచి శోకభయవిహ్వలయై.

క. ఆవరుఁడు సహోదరుఁడును, జీవంబులఁ బాసి యుండ జీవములో నే
నీవార్త తల్లిదండ్రుల, కేవిధమునఁ జెప్పఁబోదు నింకట ననుచున్. ౫౪

క. జీవంబు విడుచుతలఁపున, దేవిభవనంబుపొంత దీర్ఘతరువునం
దీవ యురి వెట్టి తత్సతి, యావిశ్వపవిత్రి నిట్టు లని నుతియించెన్. ౫౫

శా. శ్రీరామాధిపవాగ్వధూవరులు నీశ్రీపాదసేవారతుల్
శ్రీరమ్యంబులు నీమహత్త్వములు నీశృంగారసాహిత్యకే

ఘోరాహవంబు మహాకుదేహము జగద్ధాత్రీశ నీసత్త్వమె
వ్వారుం బ్రస్తుతిసేయనేర్తురె కృపావారాశి కాత్యాయనీ. ౫౬

వ. అని వినుతించినం బ్రసన్నయై యాజగన్మాత పోదరునిం బతిని బ్రతికించెద నయ్యిరువురశిరంబులు దేహంబులం గడియింపు మనిన సంతసిల్లి యంధ కారంబున నెఱుంగక. ౫౭

గీ. మగనిబొందికి నన్నమస్తకం బానగూర్చి, యన్నశిరము మగని నంటఁగూర్చెఁ దలలు వీడుపడినతనువులతో వారు, జీవకలితులైరి దేవికరుణ. ౫౮

వ. అని కథఁ జెప్పి వేతాళుండు నరేంద్రా వీరిలోన నింతికిం బతి యెవ్వఁ డగు నని యడిగిన నవ్విభుం డఖిలేంద్రియంబులందును శిరంబు ప్రధానం బగుటం బతిశిరంబు గలవాఁడు పతి యగు ననిన వేతాళుం డప్పటియట్ల తరువున కేగిన మగుడం బట్టి తెచ్చునప్పుడు బేతాళుం డతని యాతాయాతంబుల కచ్చెరువందె యీ నడుగు ప్రశ్నంబుల కుత్తరంబులు సెప్ప నీవకాని యెవ్వరు నేర రింకొకకథ విను మని యి ట్లనియె. ౫౯

—(8) దేవసేనచరిత్రము—

క. మును వీరబాహుఁ డనియెడు, మనుజేశ్వరువీట రూపమహిమోన్నతుఁడై
పెనుపొందెను ధనదత్తుం*, డనుసైశ్యకుమారుఁ డుజ్జ్వలాకారమునన్.

గీ. అతఁడు దేవసేన యనియెడుకన్యక, యౌవనాభిరామ ననుపమామఁ
జూచి మన్మథాస్త్రశోషితహృదయుండై, యాత్మలోనఁ దాప మగ్గలింప.

క. పరమేశునౌలశిఖ యు,న్నరతం దనుఁ గాల్ప మంటతోడను మదనుం
డురవడి దొడము సాచ్చిన, కరణిం గామాగ్ని లోనఁ గాల్పఁదొడఁగినన్.

వ. ఆవాలుఁగంటి యొంటి విహరించు నెడకుం జని తలం పెఱింగించిన నది లజ్జా వనతవదన యగుచు ని ట్లనియె. ౬౩

గీ. నను సముద్రదత్తుఁ డనుగుణాధికునకు, నిచ్చినాఁడు తండ్రి యెల్లి పెండ్లి
యనఘ నేఁడు బరునియంగనవైయుండఁ, దగునె యిట్టిఁతలఁపుఁ దలఁప నీకు.

క. అనుటయు నాధనదత్తుఁడు, మనసిజదండహన్యమానమానసుఁ డై ప్రా
ర్థన మొనరింపంగా ని, ట్లనియెం గమలాయతాక్షి యతిమధురముగన్.

గీ. పెండ్లి యాడి యేను బ్రియుని బొందకమున్న, నిన్నుఁ జెందుదాన నిక్కువంబు
నమ్ము రాకయున్న నాసుకృతము నీద, యనినఁ బ్రియముతోడ నరిగె నతఁడు.

---

*ధనదత్తుండు, ధర్మదత్తుఁడు. అని యీతఁకపలోఁ జెరలను.

సీ. అపరదినంబునయందు శోభనలగ్న మాసన్న మగుటయు నసమమహిమఁ
దల్లియుఁ దండ్రియుఁ దగుకులోచితమంగళోపచారములు పెంపొందఁ జేసి
చెలువారఁ గన్యకు శృంగార మొనరించి భద్రంబు మీఱ సముద్రదత్తు
నకుఁ బెండ్లి యొనరించి నాఁటి నిశావేళ నాతనికయ్యకు ననుచుటయును
దనమానంబున నెంతయుఁ దమక మొదవఁ
గవియ వేఁడుకపడిన నాకాంతుతోడ
భయము లజ్జయు మదిలోనఁ బాయఁబెట్టి
యెంతయును ధైర్యమున నింతి యిట్టు లనియె. ౬౭

గీ. అధిప యేను సత్యవాదినై నోర్వక, యొకటి నీకుఁ జెప్ప నుత్సహించి
వెఱచి యున్నదాన విపులధైర్యముతోడ, నవధరింపవలయు నర్థిఁ దాఁగు.

వ. నిన్న ధనదత్తుఁ డనువాఁడు నన్నుఁ గామించి యేకతంబునం బట్ట నమకట్టిన
వానిఁ గారించుటకు నోర్వక యేను వివాహానంతరంబున వచ్చెదనని వానికి
సత్యంబు చేసితి నాసత్యంబుఁ బాలింపు మనిన నాడంబడి సముద్రదత్తుండు
తన్నుం బంచిన. ౬౯

క. అరమణి రత్నభూషణ, హారావళి వెలుఁగ నొంటి యరుగఁ బోడంగాం
చారావళివృతసూర్తి, స్ఫారాకృతి యొప్ప రాత్రిసతియుం బోలెన్. ౭౦

వ. ఇట్లు విజనం బగుపోవుమార్గంబున నిరర్గళగతి నరుగుసమయంబున. ౭౧

సీ. మిడిగ్రుడ్లును గోరమీసంబులు మహాభుజములు విస్తీర్ణవక్షఃస్థలంబు
నతికఠినంబుఁ గాలాంజనాభము నైన విగ్రహంబును గుజ్జుపెండ్రుకలును
నీలాంబరంబును నిర్దయభావంబు నత్యంతభయదంబు నగుమొఁ గనరు
భుసటితరనిబిడాంధకారభయంకరశబరసేనాపురస్సరుఁడు వోలె
నసమనక్షత్రరత్నచౌర్యమున కంబరంబుఁ బ్రాఁకి నమర్చిన రజ్జు వడఁగ
మెఱసి యసికీస్తిపుంజంబు మిన్ను ముట్టఁ
జోరుఁ డొక్కండు వచ్చి యాసుదతిఁ జేరి. ౭౩

క. ఎక్కడిదానవు వనుతే, యెక్కడికిం బోయె దొంటి యిప్పుడు నాచేఁ
జిక్కితి రత్నవి యుక్కరి, యుక్కటికము దొలఁగి తమకె మడఁ రెకుమదిలోన్.

గీ. రాజవదన యేఁ జోరులరాజ నాకు, నీవుఁ దొడవులుఁ జిక్కితి నిలువుమనుచు
మగువకరపంకజమువట్టి తిగిచె రాజ,గదళిఁ గబళించు నున్మదగజమనంగ.

వ. ఇట్లు కరంబు పట్టి తిగిచినం గరంబు భయంబునొంది యట్లైన నీతొడవులు గైకొని నన్నరుగంగనిమ్ము క్రమ్మఱ మగిడి వచ్చెద ననిన నవ్వుచు నవ్వనితం గనుంగొని- ౭౫

చ. మనసిజరాజ్యలక్ష్మి యగునూతనవతీమణి నీకతంబునం
గనుఁగొని యిచ్చ నిప్పిరసుఖంబులఁ బొందక నీవు వోయిర
మ్మని మొకమోసెదుం గలఁడె యంగన యిట్టులు వత్తె నేటికి
వ్వనితలు నేఁటులు మ్మగుడి వచ్చుట గల్గునె పోయిపోయిరా. ౭౬

క. అనవుడు నావనజానన, తనవృత్తాంతంబుఁ జెప్పి తడయక వస్త్రం
జననిమ్ము బొంక నాపుడు, విని చోరుం డాశ్చర్యాన విస్మితుఁడగుచున్. ౭౭

సీ. వామాక్షి క్రమ్మఱ వచ్చుట నిజమేని మును నీవు ధర్మదత్తునకుఁ జేసి
నట్టి సత్యము నీయు ననుటయుఁ బ్రియమంది యాపద్మలోచన యట్లచేసెఁ
దస్కరుకడఁ బాసి ధర్మదత్తునిపాలి కరుగుటయును బోద్యమంది యతఁడు
సత్యంబు దప్పక చనుదెంచినప్పుడ పరదేవతవునీవు పద్మగంధి
కన్యనైననాఁడు కడువేడ్కఁ గోరితి, గాని యిప్పు డన్యకాంత నైతి
కాన నిన్నుఁ జేరఁ గాంతునిపాలికిఁ, జనుము నెమ్మి ననుచుఁ బనుచుటయును.

క. ఇంతి యసత్యభయంబున, నెంతయు వెసఁ జోరుకడకు నేగి తనదువృ
త్తాంతముఁ జెప్పిన మది న,త్యంతాశ్చర్యంబు నొంది యాతఁడు కరుణన్.

క. నీసత్యమునకు మెచ్చితి, నీసత్యముఁ దగవుఁ గలదె యింతులకెందున్
నీసొమ్ము నిన్నుఁ గైకొను, నాన యుడిగి నాథుకడకు నరుగు మనుటయున్.

క. తనపతికడకుం దాఁ జని, వనితామణి తాను బోయి వచ్చిన విధ మె
ల్లను జెప్పిన విని పతి మెచ్చి, పరఁగఁ గైకొని సుఖాబ్ధి నోలలనార్చెన్.

వ. అని కథచెప్పి వేతాళుండు- ౮౨

క. అమువ్వురలో పాత్రివ్రత, తామహితుం డారయ ధనదత్తుఁడొ చోరుం
డో మగువమగఁడో యనుటయు, నామనుజాధీశుఁ డిట్లను నాతనితోన్.

సీ. పరపురుషునికడ కరిగెద నన్నప్డు విడువంగఁదగు నింతి విడువఁడయ్యెఁ
దలపోయఁగ సముద్రదత్తుచిత్తంబున సత్త్వగుణంబు లేశంబు లేదు
పరకాంత నృపదండభయమునఁ గవియని ధనదత్తునందు సత్త్వంబు లేదు
ముచ్చు ప్రాణములపైనచ్చినం జేరిన యర్థంబు విడువని యట్టివాఁడు

దలఁపనిట్లమ్మెల్లో ధమింతయును లేక, మణివిభూషలుమానినీమణియుఁదవకు
జబ్బియుండంగఁ బొమ్మనియత్లవనిచె, జగములోఁ గలఁజోరుండె సాత్త్వికుండు.
వ. అనిన భేతాళుండు జనపతికి సదృశ్యుండగుచు వృక్షంబునకరిగిన వెనువెం
టనజని తన్నుఁ మనుజవిభుండు పట్టితెచ్చునప్పుడు మఱియు నిట్లనియె. ౮౪
క. అడిగిన నవ్వారికి నేర్పునఁ జెప్పఁగ రానియట్టి ప్రశ్నంబులు దా
ర్పునఁ జెప్పితి నీమదికిం, గత గలదే యింక నొక్కకథ విను మనినన్. ౮౫

— (9) వైశ్యకన్యకథ —

గీ. (పూర్వకాలంబునను) ధానుపురమునందు
భూమిఁదు సూర్యప్రభుండను మనుజనాథుఁ
డలఘుకీర్తిచందనమలయాద్రియనఁగ
నొప్పి రాజ్యంబుసేయు కాలమ్మునందు. ౮౬
క. ధరలోనఁ దామ్రలిప్త, పురి ధనదత్తుఁడను వైశ్యపుంగవుఁడు మనో
హరకాంతిరూపగుణములఁ, గరమరునుగఁ దనరునట్టి కన్నియఁగనెన్.
క. కప్పారు తుఱుముమున్నతి, యొప్పారెడు చన్నుఁగవయు నునుతరగలిమ
నిప్పారునితంబంబును, నప్పొలఁతికి జవ్వనము నందము చేసెన్. ౮౭
క. అంతట విధికృతి జనకుం, డంతము నొందుటయుఁ దాను నప్పియు దుఃఖా
క్రాంతయయి రాజవరులకు, నెంతయు భయమంది యర్థమెల్లను గొనుచున్.
వ. పుత్త్రియుం దానును నర్ధరాత్రిసమయంబునఁ బురంబు నిర్గమించి. ౯౦
క. తమభీతిశోకతనువుల, దనుమధికంబైనఁ దెసవుదప్పి యఱిగి శూ
లమున నిడినచోరుని వ, గ్రమునం గని యులికిపడుచుఁ గంపించుతలెన్. ౯౧
క. వడిఁ గొబ్బున కంఠమున వెలు, వడి యునికిం జేసి నొప్పివలనఁగ వాఁడుం
గనుపుబ్బములుగఁ దొడఁగినన్*, నడగలుగుచు వైశ్యకాంత యెవ్వఁడవనినన్.
మ. తెలవా చోరుఁడ శూలసంగతుఁడ నైతిం గ్రూరకర్మంబుచేఁ
గొలఁదిం బొందితిఁ జావురా దకట నాకుం దొల్లి పాపంబులే
గుఱిలేకుండఁగఁ జేయఁబోలుదుఁ గదన్ గుప్పించె బల్వేదన
ల్గలవై యొందను బాపకర్ములకు నీలా మంచివా వచ్చెదన్. ౯౩
వ. అని పలికి దీని కెవ్వ రెవ్వలనికిం బోయెద రనిన నవ్వనిత యిట్లనియె.

* ఇది ముద్రణములో గ్రంథోదంగికం గానోలయును దాం

క. పతిచద్ధ్విసఁ దల్లడిలుచు, సుతఁ గోల్పోని దిక్కుమాలి చుట్టలకడకుఁ
గతి చెడి పోవుద నని తా, పతిదుఃఖిత యగుచునుండె నాసమయమునన్.
క. ఆరాజు పోడిమి యెక్కినఁ, జోరుం డావైశ్యకాంతసుత నతిసుభగా
కారం గనుఁగొని కడుఁబ్రియ, మారంగ నిట్టని యె దాని యుంబికతోడన్.
సీ. అమితధనంబు శుల్కముగ నిచ్చెద నీకుఁ దనయ నాకొసఁగి చేదారవోయఁ
బుత్రార్థముగ నన్యపురుషుని బొందంగ ననుమతి యిచ్చెద నవ్విధమునఁ
బుత్రునిఁ గనిన నాపుత్రుఁడై వాఁడు దుష్కర్ముని నను నూర్ధ్వగతికిఁ బుచ్చు
నాత్మసంభోగసౌఖ్యానందకందళితాఖిలాంగుండనై యుడుగ నిపుడు
వీఁడు గాఁబు లాడెడు జని విడిచిపోక యింతినిచ్చెదననుమన్ననియ్యకొనుడు
దనసమీపంబునందున్న ధనముసూడఁ, బుచ్చుకొనితనసుతదారవోసె నతఁడు.
వ. ఇట్లు భారవోయించుకొని భ్రమరితాంతరంగుండై సంతానార్థంబుగా
నక్కన్య యన్యపురుషుం బొంద ననుమతి యిచ్చి యాత్మగంబ ప్రాణంబులం
బాసిన నచ్చోటు వాసి ఘనం బగుధనం బాటించుకొని పుత్త్రికాసమన్వి
త యై సూర్యప్రభని పురంబునకుం జని ధనంబిచ్చి తగువారిచేత నచ్చోరు
నికి నగ్నిసంస్కారాదులు చేయించి తనపినతండ్రి యగు ధనపాలుని మందిరంబునకుం జని సుస్థితినుండె నొకనాఁడు. ౯౯
క. సౌధముననుండి వేడుక, నాధనవతి యొకమహీసురాత్మజు రూప
శ్రీధాముని వరకాంతి సుధాధాముని జూచి రాగతరళిత యగుచున్.
క. మానసభవబాణాహతి, మానము గోల్పోయి తనదుమాతకు మదిలో
నూనినవిప్రకుమారుని, పైనెయ్యముఁదనదుతాపభరముం దెలిపెన్. ౧౦౦
వ. ఇట్లు దెలిపినం జోరవాక్యంబు మనంబునం దలంచి యఘంబు లేమికి నిశ్చ
యించి యెవ్వరు నెఱుంగకుండ వానిం దోతేర నొక్కదూతికం బుచ్చిన
నాబాబగుం డిట్లనియె. ౧౦౧
గీ. పంచశతరూప్యకంబులు వాయకేను, నిచ్చలువ్యయంబుసేయుదునేఁడుమాత్ర
మిప్పుడేనూఱుహొకల నిచ్చితేని, నరుగుదెంతు లేకున్నరా ననుచుఁ బలికె.
ఉ. అప్పుడ యేగి దూతి యతఁ డాడినమాటలు వైశ్యకాంతకుం
జెప్పిన దానిచేతికిని శీఘ్రమ యర్థము నిచ్చి యేఁడికిం
జెప్పక రాత్రి రమ్మనినఁ జేకొని తానదు రేయి వచ్చి య
య్యొప్పులకన్య నింపుమెయి నోలలనార్చె సుఖాంబురాశిలోన్. ౧౦౩

వ. ఇత్తెఱంగున నత్తెఱవతోడి యభీష్టలీలలం దగిలి యారాత్రి గడపి ప్రభా
తంబున నిజనివాసంబున కరిగి హారలతానామవారవనితాలోలుం డై యుం
డెం, దత్సమాగమంబున నైశ్యపుత్త్రి దౌహృదలక్షణంబున నుల్లసిల్లి.

క. గొంతివిధంబున గర్భం, బెంతయు గూఢముగఁ దాల్చి యినసమతేజుం
గాంతినిధి రాజలక్షణ, వంతు శుభాకారు నొక్క వరసుతుఁ గాంచెన్.

వ. ఆపుత్త్రుఁ గాంచిననాఁటిరాత్రి గౌరీరమణుండు రమణికిఁ గల సన్నిధిసేసి
యి ట్లని యానతిచ్చె. ౧౦౭

మ. తరుణీ నీసుతుఁ జెట్టలోనిడి నృపద్వారంబునం బెట్టు మె
ప్పరుదుం గాపకయుండ నిపు డని లేవం గాంచి సూర్యప్రభుం
డురుతేజంబున వానిఁ జూచి మదిలో నుప్పొంగుచుం బుత్త్రుఁగా
నిరవద్యోత్సవలీలనైఁ బెనుచు నీని న్నాదుదివ్యాజ్ఞ మై. ౧౦౮

వ. అనుటయు. ౧౦౯

క. పతిలేనిసుతుఁడు గలుగుట, యతినింద్యం బగుట మున్న యాత్మ నగచున
య్యతివ పరమేశునానతి, నతిసంతోషంబు నొందె నాక్షణమాత్రన్.

చ. తనకవు డీశ్వరుండు విదితంబుగ నత్తెఱఁ గెల్లఁ జెప్పిన
న్నివిని శ్రీయమనుండి సజ్జనిడి నిర్మలచేలము గప్పి తత్సుతుం
బెనుచు ఋణంబు లేదికయి పెంపున మాడలు వేయి కొంగునం
దొనరఁగఁ గట్టి కొంచుఁ జని యుంచెను రాజగృహంబు వాకిటన్. ౧౧౦

వ. అ క్కువ్వరు నెఱుంగకుండ నప్పట్టిం బెట్టి వచ్చి యక్కోమటిలేమ తనతల్లి
గృహంబున నిశ్చింతంబున నుండె నంతకమున్న మేదినీకాంతుండు సంతా
నార్థియై పరమేశ్వరప్రార్థనంబు చేయుట నద్దేవుండు కరుణించి నాఁటిరాత్రి
కలలోనం బొడసూపి యఖర్వసార్వభౌమపాత్రంబగు పుత్త్రుండు ప్రభాతం
బున నగరివాకిట నుండెడుఁ గైకొని పెనుపు మని యానతిచ్చిన నానతుఁడై
యానందంబునుం బొంది వేకువ నగరివాకిట జని యబ్బాలునిం
గాంచి మహోత్సవంబు లొనరించి చంద్రప్రభుం డను పేరిడి పెనుప నక్కు
మారుండు క్రమవర్ధితుండును, సకలవిద్యావిశారదుండును నై సంపూర్ణ
యౌవనంబు నొందినసమయంబున. ౧౧౧

క. త్రిభువనరుఁ జంద్రప్రభు నిల, కభిషిక్తుం జేసి (యడవి) కరిగి నగసుతా
విభుఁ గొలుచుచు సూర్యప్రభుఁ, డభినుతయోగాభినిష్ఠ నసువులుడొఱఁగెన్.

క. జనకుండు మేను దొఱఁగుట, విని చంద్రప్రభుఁడు నాత్మ వివశుండై యా
లిన పారలౌకిక క్రియ, లనూనముగఁ జేసి తా గయకుఁ జని యచటన్.

వ. వేదచోదితానుష్ఠానంబు నాచరించి పిండప్రదానంబు సేయం గరం బెత్త
టయు సత్క్షణంబుగా నాసమయంబున. ౧౧౪

గీ. అంచిత పవిత్రభూషణాం చితకరము, కంకణసముజ్జ్వలం బైన కరముగాఁగ
వలఘుశంఖకస్త్రాంకిత మైనకరము, మూఁడుకరములాభూపాలు మ్రోలనిలిచె.

క. ఆకరములఁ గని (ఘన)చిం,తాకులమతి యగుచుఁ బిండ మాకరములలో
నేకరమున నిడఁ జేరక, నేకరముం దిగిచికొనుచు విన్నఁదనముతోన్. ౧౧౬

వ. వేదశాస్త్రపారగు లగు నచ్చటిపెద్దలకు నాహస్తములు సూపి యిట్లగుట
కుం గారణం బేమి యన వారు విచారించి యిట్లనిరి. ౧౧౭

చ. పరమపవిత్రహస్తమిది బ్రాహ్మణహస్తము శంఖశస్త్రభా
సుర మహియున్నహస్త మిది చోరునిహస్తము రత్నకంకణ
స్ఫురణ దలిర్చు హస్త మిది భూపతిహస్తము వీనిలోన నే
కరమును బాత్రమో నిజముగాఁ గనరాదని పల్కి రందఱున్. ౧౧౯

వ. అని కథ చెప్పి భేతాళుండు భూపాలా యాకరంబులు మూఁటియందు నే
రంబు పిండప్రదానంబున కర్హం బని యడిగినం బుడమితేఁ డిట్లనియె.

ఉ. కొంగున మాడ లూడ్చికొని కొల్లని పెంచినరాజు తండ్రిగాఁ
డంగజకేళికార్యము తదంబిక జేసిన విప్రుఁడుం దలం
పంగ గురుండు గాఁడు కులభామిని గాఁగ వరించె వాని మా
తం గమియుంగ నర్థ మిడి తండ్రిగుఁ జోరుఁడు వాని కారయన్. ౧౨౦

వ. పిండప్రదానంబునకుం జోరుకరం బరయ నర్హం బనుటయు నదృశ్యం బై
యెప్పటిభూజాతంబున కరుగ వెనుకన చని తన్నుం బట్టి తెచ్చునెడ భేతా
ళుండు నమ్మహీపాలున కిట్లనియె. ౧౨౧

క. ఎన్నియినయుఁ బ్రశ్నములకు, నెన్నఁగఁ దగునుత్తరంబు లిచ్చితి నాకున్
నన్నిట్లలజడి పెట్టుచు, నున్నాఁ డని తలఁప కింక నొకకథ వినుమా. ౧౨౨

— (10) ధర్మరాజుకథ —

క. మనుజేశ ధర్ముఁ డనియెడు, మనుజాధీశ్వరుఁడు, తొల్లి మాన్యుర చేతన్
ధనమును రాజ్యముఁ గోల్పడి, తననగరము విడిచితిరశిలసాద్వంతుండై ౧౨౩